ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు, : fb.com/vaartha
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-2-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 11 పేజీలు: 12 వెల: 6.50

హైడ్రోజన్ రైలు ట్రయల్ రన్‌కు సిద్ధం
మహారాష్ట్రలో పెరిగిన జిబిఎస్ వైరస్ కేసులు
9లో

# వాట్సప్ సేవలు సక్సెస్

## ● త్వరలో 500 చేసే అవకాశం ● అన్ని ప్రభుత్వ సేవలు ఇక వాట్సప్‌లోనే ● కేవలం వారం రోజుల్లో 2,64,555 లావాదేవీలు
## ● అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు: సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు తమ వద్దకు వచ్చినప్పుడు వారి బాధలు, సమస్యల గురించి అధికారులు, సిబ్బంది ఓపిగ్గా వినాలని అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. సచివాలయంలో ప్రభుత్వ కార్యదర్శులు, మంత్రులతో సిఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో తొలి,మలి దశలుగా సమీక్షలు జరిగాయి,పబ్లిక్ పెర్‌సెప్షన్‌పై సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాంశు శుక్లా ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపైన సిఎం స్పందిస్తూ ప్రభుత్వంలో కొంతమంది అధికారులు, సిబ్బంది ప్రజలతో ప్రవర్తించే తీరు వల్ల చెడ్డ పేరు వస్తోందన్నారు. పింఛన్ల పంపిణీకి మనం రెండు రోజులు సమయం పెట్టుకున్నామని, అయితే పింఛన్ల పంపిణీలో కొంతమంది లబ్దిదారులతో దురుసుగా ప్రవర్తించడం, దబాయించడం లాంటి ఫిర్యాదులు తమ దృష్టికి వస్తున్నాయని, దీనివల్ల మనం మంచి చేస్తున్నా ప్రజల్లో చెడ్డపేరు వచ్చే అవకాశముందన్నారు. ముందు మన ప్రవర్తనలో మార్పు రావాలన్నారు. మనందరం ప్రజలకు జావాబుదారీ అనేది గుర్తుంచుకోవాలని తెలిపారు.
మనం ప్రజలకు సేవ చేయడానికున్నామనే భావన మనలో ఉన్నప్పుడు ప్రజలతో మనం ప్రవర్తించే తీరు ఒకలా ఉంటుందని, అలా కాకుండా ఇక్కడ నాదే పెత్తనం అనే ధోరణితో ఉంటే మన ప్రవర్తన, సమస్యల పరిష్కరించే తీరే భిన్నంగా ఉంటుందన్నారు. మన వద్దకు వచ్చిన వారు తెచ్చిన సమస్యల్లో కొన్ని మనం పరిష్కరించేవి ఉంటాయి, కొన్ని మనం పరిష్కరించలేనివి కూడా ఉంటాయి, అయితే వాటిన్నిటికంటే ముందు ముందు ప్రజలు మన వద్దకు వచ్చినప్పుడు వారి బాధలు, వారి సమస్యలను ఓపిగ్గా వినడం ప్రధానమన్నారు. అధికారుల పనితీరు అంచనా వేయడంలో వారి ప్రవర్తన కూడా చాలా కీలకంగా ఉంటుందని, దీన్ని గుర్తుంచుకుని అందరూ పనిచేయాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న పనుల పట్ల ప్రజల్లో ఉన్న సంతృప్తిని మదింపు వేయడానికి ఒక వినూత్న పద్ధతిని అమలు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో బిగ్ డేటా వచ్చాక ఏ ఫంక్షనరీ ఏ విధంగా పని చేస్తున్నారని, లోపాలు ఎక్కడున్నాయనేది మనకు ఒక అంచనా వస్తుందన్నారు. మనందరం ప్రజలకు జవాబుదారి అనేది గుర్తుంచుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలెవ్వరూ కూడా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా, ప్రభుత్వ సేవలన్నీ కూడా వాట్సాప్‌లోనే అందుబాటులో ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ దిశగా అన్ని శాఖలు తమ బ్యాక్ ఎండ్ మెకానిజం సమర్థవంతంగా ఉండేలా చూసుకోవాలన్నారు.
మంత్రులు, కార్యదర్శుల సదస్సులో వాట్సాప్ గవర్నెన్స్ పై ఇచ్చిన ప్రజెంటేషన్‌పైన సీఎం మాట్లాడుతూ అధికారులకు పలు మార్గదర్శకాలు చేశారు. వాట్సాప్ గవర్నెన్స్‌లో ప్రస్తుతం ఇస్తున్న సేవల సంఖ్య పెంచాలన్నారు. ప్రస్తుతం 161 సేవలిస్తున్నామని, రాబోయే 45 రోజుల్లో 500 సేవలు కల్పించే అవకాశాన్ని పరిశీలించాలని, అలాగే రాబోయే మూడు లేదా ఆరు నెలల్లో ప్రభుత్వానికి సంబంధించిన అన్ని >>2

# భారత్‌లో ఇక ఎఐ విప్లవం

## డిజిటల్ రంగంలో మరింత ముందడుగు



### ఎఐతో కొలువుల నష్టం అపోహ మాత్రమే
### నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ
### ప్యారిస్ ఎఐ సదస్సులో ప్రధాని మోడీ

**ప్యారిస్, ఫిబ్రవరి 11:** మానవాళి నిత్యజీవితంలో ఇపుడు కృత్రిమమేధ (ఎఐ) కీలకభూమిక పోషిస్తోందని ఎఐతో ఉన్న ప్రయోజనాలు అనేకమని, గ్లోబల్‌సౌత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను మరింతగాప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రధానిమోడీ అన్నారు. ప్యారిస్‌లో జరిగిన కృత్రిమమేధ అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. అయితే ఎఐ ద్వారా కొలువుల నష్టం ఎక్కువ ఉన్నదన్న ఆరోపణలపైనా ఆయన స్పందిస్తూ ఈ సమస్యకు కూడా సత్వర పరిష్కారాలుచూపించాలని అన్నారు. మన వనరులను ఏకీకృతంచేసి ప్రతిభ, అభివృద్ధి, ఓపెన్‌సోర్స్ వ్యవస్థలను మరింత ప్రోత్సహించి నమ్మకం, పారదర్శకతను పెంపొందించాలని, నాణ్యతా ప్రమాణాలతో డేటా బేస్‌లను ఏర్పాటుచేయాలని ఆయన అన్నారు. అలాగేభద్రత, తప్పుడు సమాచారం, డీప్‌ఫేక్‌లను సమూలంగా కట్టడిచేయాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రపంచదేశాలు ఈదిశగా ముమ్మర కృషిచేయాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన అన్నారు. కృత్రిమమేధతో మిలియన్లకొద్దీ జనాభా జీవనశైలిని ఎలా మార్చగలమో అన్న విధానాలతో ముందుకుపోవాలని, ప్రత్యేకించి హెల్త్‌కేర్, విద్య, వ్యవసాయం, సైన్స్ రంగాల్లో కృత్రిమ మేధ వినియోగం మరింతపెరగాలన్నారు. దీనివల్ల సుస్థిర లక్ష్యాల సాధనకు మరింత సులువవుతుందని మోడీ అన్నారు.
మానవాళికి సాంకేతికత మరింత ప్రభావవంతంగాను, వినియోగించేదిగా ఉండాలని స్థానిక వాతావరణానికి అనుగుణంగా సాంకేతికత అభివృద్ధిచెందాల్సిన అవసరం ఉందన్నారు. ఇపుడు ఎఐద్వారా కొలువలకు గండం అన్న భయాలను పారద్రోలాల్సిన అవసరం ఎంతో ఉందని, అయితే టెక్నాలజీ వచ్చిందని మాన్యువల్ పని విదానం ఎప్పుడూ అదృశ్యంఅవుతుందని ఎప్పుడూ చరిత్రలో చెప్పలేదన్నారు. సమయానుకూలంగా ఉపాధి దోరణులు మారతాయని కొత్త వైవిధ్యభరితమైన ఉపాధి కనిపిస్తుందని అన్నారు.
ఉద్యోగాలకు గండిపడుతుందన్నఅపోహలపై మనం ఇపుడు దృష్టిసారించాలని, ఇందుకోసం నైపుణ్యాల పెంపుపై భారీగా పెట్టుబడులు పెట్టాలని ఉద్యోగుల్లో నైపుణ్యసామర్థ్యాలను పెంచేవిధంగా కృత్రిమ మేధ ఆధారిత సాంకేతికతను వారిలో అభివృద్ధి చేయాలన్నారు. మానవ మేధస్సు కవిత్వంనుంచి సంక్లిష్టమైన గణితాన్ని కూడా నైపుణ్యం సాయంతో వెంటనే పరిష్కరించగలుగుతుందని అన్నారు. ఇపుడు భారత్‌లో ఎఐ >>2

# 'ఏరోస్పేస్'లో భారీ పెట్టుబడులు

## నాలుగు ప్రముఖ కంపెనీలతో కుదిరిన ఎంఒయు
## 8వేలకు పైగా ఉపాధి అవకాశాలు
## మంత్రి టిజి భరత్ సమక్షంలో ఒప్పందాలు



నాలుగు ప్రముఖ ఏరోస్పేస్, డిఫెన్స్ కంపెనీలతో ఏపి ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంటున్న దృశ్యం

**విజయవాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తప్రతినిధి:** 2025 ఏరోఇండియా 2025లో నాలుగు ప్రముఖ ఏరోస్పేస్, డిఫెన్స్ కంపెనీలతో ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఇది రాష్ట్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన ముందడుగు వేసినట్లే అనిచెప్పారు. ఈ ఒప్పందాలు సమిష్టిగా రూ.2,458.84 కోట్ల పెట్టుబడిని సూచిస్తాయన్నారు. అంతేకాకుండా 8వేలకు పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశం ఉందన్నారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యాల్లోకి ప్రవేశించే కంపెనీలలో సముద్ర రక్షణ మరియు మానవరహిత ఉపరితల వాహన సాంకేతికతలలో అగ్రగామి అయిన సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, రక్షణ తయారీలో కీలకమైన హెచ్‌ఎఫ్‌సిఎల్, స్పేస్ టెక్నాలజీ కాంపోనెంట్స్‌లో ప్రత్యేకత కలిగిన మీడియా మ్యాట్రిక్స్ వరల్డ్‌వైడ్ లిమిటెడ్ కంపెనీ ఉందన్నారు. సోమవారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత బెంగుళూరులో పరిశ్రమలు వాణిజ్యం >>2

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దారుణ హత్య

## పెళ్లిచూపులకు వచ్చి బలై పోయిన యువకుడు
## తెర్లాం మండలంలో విషాదం



కొనారి ప్రసాద్ (ఫైల్)

**తెర్లాం (ఉమ్మడి విజయనగరం జిల్లా) ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ఉమ్మడి విజయనగరం జిల్లా తెర్లాం మండలంలోని నెమలాం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కొనారి ప్రసాద్ (28) సోమవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన కేవలం మండలంలోనే కాకుండా జిల్లా అంతా సంచలనం సృష్టించింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ప్రసాద్ బెంగుళూరులో బి.బి.ఎం కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. పెళ్లి చూపులు నిమిత్తం ప్రసాద్ ఈనెల 7వ తేదీన స్వగ్రామం వచ్చాడు. సోమవారం తన మామయ్య ఊరైన బూరిపేట వెళ్లి వస్తుండగా దుండగులు కర్రలతో కొట్టి, రోడ్డు పక్కన ఉన్న పిల్ల కాలువలో రాయికి తలను బలంగా మోది చంపేశారు. శవాన్ని ఎస్.బూర్జవలస నెమలాం రోడ్డులో పడేశారు. సమాచారం తెలుసుకున్న డిఎస్పీ భవ్య రెడ్డి, సీఐ నారాయణ >>2

# పసిడి మరింత పైపైకి



## 10 గ్రా. రూ. 80,600; కిలో వెండి లక్షపైనే

**ముంబయి, ఫిబ్రవరి 11:** ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ 25 శాతం సుంకాన్ని ప్రకటించిన తర్వాత ప్రపంచ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగాపెరిగాయి. ముఖ్యంగా భారత్‌లో గోల్డ్‌రేట్ రికార్డుస్థాయికి చేరింది. బంగారం ధరల్లో పెరుగుదల ఇప్పటికీ ఆగడంలేదు. ముందురోజు 22 క్యారెట్ల బంగారం పదిగ్రాములుపై రూ.350 పెరిగితే మంగళవారం రూ.800లు పెరిగింది. అదే సమయంలో 24 క్యారెట్ల పదిగ్రాముల బంగారంపై వరుసగా ముందురోజు రూ.390, మంగళవారం రూ.870 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో మంగళవారం 22 క్యారెట్ల పదిగ్రాముల బంగారం ధరలు రూ.80,600గా నిలిచింది. 24 క్యారెట్ల పదిగ్రాముల >>2



సాయి మనోజ్ఞ గుత్తికొండ (ఆంధ్రప్రదేశ్)



బని బ్రతా మజీ (తెలంగాణ)



ఆయుస్ సింఘాల్ (రాజస్థాన్)



ఓం ప్రకాశ్ బెహెరా (రాజస్థాన్)

# జెఇఇ మెయిన్ టాప్-14లో ఇద్దరు తెలుగు విద్యార్థులు

## మొదటి విడత ఫలితాలు ప్రకటించిన ఎన్‌టిఎ
## 14 మందికి 100 పర్సంటైల్
## ఏప్రిల్ 1 నుంచి రెండోవిడత ఫలితాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** దేశంలోని ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) మెయిన్-2025 మొదటి విడత ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తాచాటారు. మంగళవారం ప్రకటించిన మొదటి విడత జెఇఇ మెయిన్ ఫలితాల్లో తెలంగాణ నుంచి ఒక విద్యార్థి, ఆంధ్రప్రదేశ్ నుంచి విద్యార్థిని 100 పర్సంటైల్‌ను సాధించారు. మొత్తం 14 మంది 100 పర్సంటైల్ సాధించగా.. వారిలో ఇద్దరు తెలుగు రాష్ట్రాల నుంచి ఉన్నారు. తెలంగాణ నుంచి బనీ బ్రత మజీ 100 పర్సంటైల్ సాధించగా ఏపీ నుంచి గుత్తికొండ సాయి మనోజ్ఞ 100 పర్సంటైల్ సాధించారు. 100 పర్సంటైల్ సాధించిన వారిలో 5 మంది రాజస్థాన్ విద్యార్థులు ఉండగా.. ఇద్దరు ఉత్తర్ ప్రదేశ్, మరో ఇద్దరు ఢిల్లీకి చెందిన వారు ఉన్నారు. దేశవ్యాప్తంగా జనవరి 22, 23, 24, 28, 29 తేదీల్లో పేపర్ 1 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. పరీక్షలకి 13,11,544 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 12,58,136 మంది (95.93శాతం) పరీక్షలకు హాజరైనట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రకటించింది. జేఈఈ మెయిన్ మొదటి విడత ఫలితాలను ఎన్‌టీఏ మంగళవారం విడుదల చేసింది.
దేశంలోని ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ (మెయిన్) -2025) తొలి సెషన్ ఫలితాల్లో 14 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోర్‌తో సత్తా చాటారు. దేశవ్యాప్తంగా 13,11,544 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో 4,43,622 బాలికలు కాగా.. 8,67,920 మంది బాలురు, ఇద్దరు థర్డ్ జెండర్ విద్యార్థులున్నారు. మొత్తం 12,58,136 మంది పరీక్షలకు హాజరుకాగా.. వారిలో బాలికలు 4,24,810 మంది, బాలురు >>2

# అన్ని ధ్రువపత్రాలు వాట్సప్‌లోనే..

## ఇక క్యూఆర్ కోడ్ సహిత రేషన్ కార్డులు: మంత్రి లోకేష్

**సచివాలయం,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు కావాల్సిన అన్నిరకాల ధృవపత్రాలు పొందేలా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటి, ఆర్టీజీ శాఖమంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రజలకు సీమ్‌లెస్ సర్వీసులు అందజేయాలన్నదే తమ ఆశయమన్నారు.మంత్రులు,కార్యదర్శుల సదస్సులో భాగంగా ఆయన వాట్సాప్ గవర్నెన్స్ గురించి మాట్లాడారు.వాట్సాప్ గవర్నెన్స్ అనేది ప్రజలకు మనం కల్పిస్తున్న ఒక మంచి వేదికఅని దాన్ని మరింత ప్రజోపయోగంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామన్నారు.వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయాలంటే ఆయా శాఖల సహకారం చాలా అవసరమన్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చాలా కీలక ప్రక్రియ అన్నారు.అధికారులు తమ శాఖల్లో ఈ దిశగా సాంకేతికపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.రాబోయే రోజుల్లో ప్రభుత్వంలో అన్ని సేవలు ఆన్‌లైన్ చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. రేషన్‌కార్డులు మొదలు అన్నీకూడా ప్రజలకు చాలా సులభంగా ఆన్‌లైన్‌లోనే అందించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పౌరులకు డిజిటల్ రేషన్ కార్డులు అందజేస్తామని తద్వారా పౌరులు క్యూఆర్ కోడ్‌తోనే రేషన్ పొందే సదుపాయం కల్పించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ప్రజాభిప్రాయాన్ని,ప్రజల సంతృప్తి శాతాలను కూడా వాట్సాప్ ద్వారానే మదింపు వేసే అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు.ఒక పౌరుడు ఒక ఆలయానికి వెళ్లాలనుకుంటే వాట్సాప్‌లోనే ఆలయంలో దర్శనం,ఆర్జితసేవలు పొందడం, వసతి పొందడం, ట్రాన్స్‌పోర్టేషన్ అన్నీ కూడా వాట్సాప్‌లో అనుసంధానమవ్వాలన్నారు.ఇవన్నీ చేయాలంటే ఆయాశాఖలు తమ ఐటివిభాగాలను సాంకేతికంగా మెరుగుపరచుకొని తమకు తగిన సహకారం అందివ్వాలని సూచించారు.

# 1/70 చట్టాన్ని తొలగించే ప్రసక్తి లేదు

## గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని మేము బలంగా నమ్ముతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. గిరిజనులందరికి ప్రభుత్వం అన్ని విషయాల్లో అండగా ఉంటుందన్నారు,.ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్‌లో ఆయన గిరిజనుల >>2

# 'అన్నమయ్య'కు ఏదీ మోక్షం!

## గత ప్రభుత్వ హయాంలో రూ. 787 కోట్లతో ప్రాజెక్టు టెండర్లు.. పెండింగ్
## ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయి మూడేళ్లు దాటింది..
## సిఎం, డిప్యూటీ సిఎం హామీలిచ్చినా లేని చలనం
## కొత్త బడ్జెట్‌లోనైనా నిధుల కేటాయింపు జరిగేనా?



వరదల్లో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్ ఎర్త్ డ్యాం

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** పాలకుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారుతోంది. తమ పాలనలో పాలకులు ప్రాధాన్యత పనులపైనే దృష్టి పెడుతున్నారు. పాలకుల ప్రాధాన్యాలను ప్రత్యక్షంగా చూస్తున్న అధికారులు ప్రజల గొంతుకను వారు పడుతున్న కష్టాలను చెప్పేందుకు జంకుతున్నారు. అలాంటి కోవకు చెందినదేనేమో అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం అని అనిపిస్తోంది.
ఉమ్మడి కడప జిల్లా రాజంపేట మండలంలో బాదనగడ్డ వద్ద నిర్మించిన అన్నమయ్య ప్రాజెక్ట్ ఎర్త్ డ్యాం(మట్టి కట్ట) 19.11.2021న చెయ్యేరు నది(బాహుదా)కి భారీ వరదలు రావడంతో కొట్టుకుపోయింది. ఎర్త్ డ్యాం కొట్టుకు పోయిన ఘటనలో 40మంది జలసమాధికూడ అయ్యారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వరద బాధిత గ్రామాలను పరిశీలించేందుకు >>2

12-02pg2exHMNWJQEP.qxd:12-02pg2exHMNWJQEP.qxd 01/01/01 10:24 AM Page 1





మంగళవారం ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం ప్రాంతానికి కోట్ల సంఖ్యలో పోటెత్తిన భక్తులు

# వాట్సాప్ సేవలు సక్సెస్

>> సేవలు కూడా వాట్సాప్‌లోనే ప్రజలు పొందేలా యంత్రాంగం సన్నదం కావాలన్నారు. దీన్ని ఏ స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకెళ్లాలంటే ప్రభుత్వం నుంచి ఏదైనా ఒక బిల్లు రాలేదంటే ప్రజలు దాన్ని స్కాన్ చేసి లేదా దాని వివరాలను వాట్సాప్‌లో పొందుపరిస్తే దాన్ని పరిశీలించి మనం క్లియర్ చేసేంత స్థాయికి తీసుకెళ్లాలన్నారు. ప్రజలు తమకు ప్రభుత్వం నుంచి ఏ పని కావాలన్నా కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగే పద్ధతికి స్వస్తి పలికి, అసలు వాళ్లు ఏ కార్యాలయానికి రావాల్సిన అవసరమే లేకుండా కేవలం వాళ్ల చేతిలోని సెల్‌ఫోన్ ద్వారానే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కావాల్సిన సేవలు పొందేలా చేయడమే తమ ఆశయమన్నారు. దీనికి అనుగుణంగా యంత్రాంగం సన్నద్ధమవ్వాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులు ఆర్టీసీ బస్సు జీపీఎస్ ట్రాకింగ్ కూడా తమ వాట్సాప్‌లోనే చూసుకునే సదుపాయం కల్పించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌లోకి టీటీడీ సేవలను కూడా తీసుకువస్తామని చెప్పారు. ఇవే కాకుండా అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రైల్వే టికెట్లు కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులు పొందే సదుపాయం కల్పిస్తామన్నారు. సినిమా టికెట్లు కూడా వాట్సాప్ ద్వారా పొందే సదుపాయం కల్పించే అంశం కూడా పరిశీలించాలన్నారు. కేవలం ఇవే కాకుండా ప్రభుత్వం పనితీరుపై ప్రజాభిప్రాయాన్ని కూడా ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే సేకరించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌ను మనం విస్తృతంగా అమలు చేస్తున్న ఈ తరుణంలో కొంతమంది కావాలని విమర్శలు చేసేవారుంటారని, ఎక్కడా ఎలాంటి లోపాలకు తావివ్వకుండా ప్రతి శాఖ కూడా సైబర్ సెక్యూరిటీ పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ఐటీ శాఖ దీనిపైన ప్రత్యేకంగా పనిచేయాలన్నారు. వాట్సాప్‌లో క్యూ ఆర్ కోడ్, లేదా పౌరుల ఆధార్ అథంటికేషన్ కోరే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్‌కు ప్రజల నుంచి మంచి స్పందన కనిపిస్తోంది. ఫిబ్రవరి 4వ తేదీ నుంచి కేవలం వారం రోజుల్లోపే 2,64,555 లావాదేవీలు జరిగాయి. ఇందులో 41 శాతం (1,10,761) ఆర్థిక లావాదేవీలు, 43.1 శాతం (1,14,119) సమాచారం కొరకు ఉపయోగించారు. ఈ వారం రోజుల్లోనే వాట్సాప్ ద్వారా ప్రభుత్వ విభాగాలు, ఆయా సంస్థలు రూ.54.73 లక్షలు వసూలు అయ్యాయి. అత్యధికంగా విద్యాశాఖలో 82,938 ట్రాన్సాక్షన్స్ జరిగాయి. వాట్సాప్‌లో 85 శాతం ట్రాన్సాక్షన్స్ విజయవంతంగా పూర్తి అయ్యాయి. 35 శాతం సర్వర్ స్పీడు సమస్య కారణంగా విఫలమయ్యాయని ఆయా శాఖలు తమ సర్వర్ స్పీడు పెంచుకోవాలని ఆర్టీజీఎస్ సిఇఒ కె. దినేష్ కుమార్ కోరారు.

ప్రభుత్వ ఉద్యోగులకు నిరంతర శిక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, మిషన్ కర్మయోగి చొరవను ముఖ్యమంత్రి వివరించారు. ఎపి నాలెడ్జ్ సొసైటీతో కలిసి పనిచేయడానికి సిబిసితో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. కర్మ పాయింట్ సిస్టమ్ పనితీరు మూల్యాంకనానికి అనుసంధానించబడుతుంది మరియు గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ జ్ఞాన మార్పిడి కేంద్రంగా పనిచేస్తుంది. భవిష్యత్ రోడ్‌మ్యాప్‌లో శిక్షణా కార్యక్రమాల విస్తరణ మరియు డిజిటల్ లెర్నింగ్ చొరవలు ఉన్నాయి. భారత ప్రభుత్వం శిక్షణ కోసం బాహ్య వనరులను అందించడంతో పాటు, బాగా నిర్మాణాత్మకమైన దార్శనిక పత్రం మరియు కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. పరీక్ష ఆధారిత మూల్యాంకనాల కోసం ఆన్‌లైన్ వ్యవస్థను ప్రవేశపెట్టారు మరియు అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. తెలుగు ప్రజలను భారతదేశంలో అత్యంత ధనవంతులుగా చేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమం దినచర్యగా కాకుండా వినూత్నంగా ఉండాలి మరియు అన్ని విభాగాలు దాని అమలుకు అనుగుణంగా ఉండాలన్నారు. ఇక ఈ కార్యదర్శుల సమావేశంలో భూగర్భ గనుల శాఖపై శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానాన్ని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా జూన్ నెల నుంచి రాష్ట్రంలో అమలు చెస్తుండగా పూర్తి స్థాయిలో సెప్టెంబర్ నెల నుంచి అమలు చేస్తున్న తెలిపారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజలకు ఉచిత ఇసుకను అందుబాటులో ఉంచుతున్నట్టు చెప్పారు.

కొత్త రీచ్‌లను కూడా అందుబాటులోకి తెస్తున్నామని రీచ్ లలో కొత్తగా 15 శాతం రిజర్వేషన్లను వడ్డెర కులస్తులకు కేటాయించామని అన్నారు. రీచ్‌ల వద్ద సిసి కెమేరాలు ద్వారా పర్యవేక్షణతో పాటు గోదావరి, ఎన్టిఆర్ జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు రాత్రి పూటి తనిఖీలు కూడా చేస్తున్నారన్నారు.వాట్సప్ ద్వారా సమీక్ష తోపాటు కృత్రిమ మేధను కూడా ఉపయోగించు కుంటున్నామని అన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు డ్రోన్ల ద్వారా సర్వేలు చేస్తున్నట్టు వివరించారు. 4 పాలసీ ద్వారా ఐటీ రంగాన్ని తీర్చిదిద్దుతున్నాం. విద్యార్థులకు 10వేల మందికి సాంకేతికతంగా శిక్షణ ఇప్పించాలని గమ్యంగా పెట్టుకున్నామని ఐసి కార్యదర్శి డా ఎన్ యువరాజ్ అన్నారు. డిజిటల్ భారత్ నిధి పథకం కింద 4జీ టవర్లను ఏర్పాటు చర్యలు తీసుకున్నామని, హెడిఎఫ్‌సీతో అంకుర పరిశ్రమలకు ఎంవోయు చేసుకున్నామని, 4 0 పాలసీ ద్వారా 2024-29 నాటికి 40వేల కోట్లు, లక్షల మంది ఉద్యోగాలు, ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలను రూపొందించుకున్నాం. ఎస్సీ, ఎస్టీలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు.

# మరింత పైపైకి

>> బంగారం రూ.97,930గా కొనసాగింది. అలాగే బులియన్ మార్కెట్‌లో వెండిధరలు కూడా భారీగానే ఉన్నాయి. కిలో వెండిధర లక్షరూపాయలు దాటేసింది. ఢిల్లీ, ముంబయి, బెంగళూరుల్లో మాత్రం 99,500గా ముందు రోజు కొనసాగింది. ప్రాంతాలవారీగా వెండి ధరల్లో మార్పులుంటున్నాయి. 22 క్యారెట్ల బంగారం ధరలు పదిగ్రాములు హైదరాబాద్, విజయవాడల్లో 80,600 నమోదయింది. ముంబయి, బెంగళూరు, కోల్‌కత్తా, కేరళ, చెన్నైలలో కూడా ఇదేధరలు కొనసాగాయి. ఇక కిలో వెండిధరలు హైదరాబాద్‌లోమంగళవారం రూ.1,07,000కు చేరాయి. విజయవాడలో కూడా అవేధరలు కొనసాగాయి. చెన్నై,కేరళల్లో కూడా ఇవేధరలు కొనసాగాయి. అయితే బెంగళూరు, కోల్‌కత్తా, ఢిల్లీ,ముంబయిలలో మాత్రం 99,500గా నమోదయింది.

# దారుణ హత్య

>> రావు, స్థానిక ఎస్.ఐ సాగర్‌బాబు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. విజయనగరం నుంచి క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ తెప్పించి దర్యాప్తును వేగవంతం చేశారు. కానీ మంగళవారం సాయంత్రం వరకూ ఎలాంటి ఆధారాలు దొరకలేదు. ఈ సంఘటనపై సిఐ. నారాయణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం బాడంగి సిహెచ్‌సికి తరలించారు. కాగా మృతుడికి తల్లి అప్పమ్మ, తండ్రి సన్యాసి, తమ్ముడు అచ్యుతరావు ఉన్నారు.

# ప్రసక్తి లేదు

>> సంక్షేమానికి సంబంధించి ఆయన పలు అంశాలు వెల్లడించారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి మేము నిరంతరం పనిచేస్తున్నాం. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించాము.

ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3ని తేవడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా కృషి చేశాం. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయ్యింది. దాని పునరుద్ధరణకు మేము కృషి చేస్తాము. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కుఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం మాకు ఏమాత్రం లేదు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అనవసరమైన అపోహలతో ఆందోళన చెంద వద్దని గిరిజన సోదరులను కోరుతున్నా. సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని ప్రకటిస్తున్నామన్నారు.

# ఇద్దరు తెలుగు విద్యార్థులు

>> 8,33,325 మంది థర్డ్ జెండర్ ఒకరు ఉన్నారు.

100 పర్సంటైల్ సాధించిన 14 మంది విద్యార్థుల వివరాలు..

1.ఆయుష్ సింఘాల్ (రాజస్థాన్)
2.కుశగ్ర గుప్త (కర్ణాటక)
3.దక్ష్ (ఢిల్లీ)
4.హర్ష్ ఝా (ఢిల్లీ)
5.రజిత్ గుప్తా (రాజస్థాన్)
6.శ్రేయస్ లోహియా (ఉత్తర ప్రదేశ్)
7.సాక్షం జిందాల్ (రాజస్థాన్)
8.సౌరవ్ (ఉత్తర ప్రదేశ్)
9.విశాద్ జైన్ (మహారాష్ట్ర)
10.అర్ణవ్ సింగ్ (రాజస్థాన్)
11.శివన్ వికాస్ తోష్నివాల్ (గుజరాత్)
12. సాయి మనోజ్ఞ గుత్తికొండ (ఆంధ్రప్రదేశ్)
13.ఓం ప్రకాశ్ బెహెరా (రాజస్థాన్)
14. బని బ్రతా మజీ (తెలంగాణ)

**ఏప్రిల్ 1 నుంచి 8 వరకు రెండో సెషన్..**

జేఈఈ మెయిన్-2025 మొదటి విడత పరీక్షలను జనవరి 22 నుంచి 29 వరకు పేపర్-1, జనవరి 30న పేపర్-2 పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే.

రెండో విడత పరీక్షలను ఏప్రిల్ 1 నుంచి 8 వరకు జరగనున్నాయి. మొదటి విడత పరీక్షలో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని వారు రెండో విడత పరీక్షలకు హాజరవుతారు. రెండు విడతల్లో సాధించిన ఉత్తమ స్కోర్ పరిగణలోకి తీసుకుని విద్యార్థులకు ఫైనల్ జేఈఈ మెయిన్ ర్యాంకులను కేటాయిస్తారు.

ఇప్పటికే జెఇఇ మెయిన్ రెండో విడతకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది.

# 'అన్నమయ్య'కు ఏదీ మోక్షం!

>> వచ్చినప్పుడు రెండేళ్లలో ప్రాజెక్టును పునర్నిర్మిస్తామని హామి ఇచ్చి వెళ్లారు. ఆ హామీ కూడ పరిశీలనకే రెండేళ్ల గడిచిపోయింది. గతంలో ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోవడం ఇతర దుర్ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించింది. ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం నిపుణుల కమిటీని నియమించింది. నిపుణుల కమిటీ సిఫారసులతో గత అనుభవాలు, దుర్ఘటనలను పరిగణలోకి తీసుకున్న ప్రాజెక్టు అధికారులు పలు డిజైన్లను రూపొందించారు. ఎర్త్ డ్యాం కొట్టుకుపోయే నాటికి ప్రాజెక్టు నీటి విడుదల సామర్థ్యం 1.80లక్షల క్యూసెక్కులు. గత కొన్ని సీజన్లలో వచ్చిన వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని 5.60లక్షల క్యూసెక్కుల నీటి విడుదల సామర్థ్యంతో కాంక్రీట్ డ్యాం నిర్మించాలని డిజైన్ రూపొందించారు. అయితే ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత పలు మార్లు వచ్చిన వరద ఉధృతిని దృష్టిలో ఉంచుకొని అన్నమయ్య ప్రాజెక్టు నీటి విడుదల సామర్థ్యం 8.23లక్షల క్యూసెక్కులతో డిజైన్ చేయాలని కేంద్ర జల సంఘం సీడబ్ల్యూసి ఆదేశించింది. ఈ మేరకు అధికారులు అంచనాలు రూపొందించారు. ప్రస్తుతం ఉన్న 5గేట్లకు తోడు మరో 16గేట్లు నిర్మించి మరో స్పిల్ వే ఏర్పాటుచేసి చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు టెండర్లు పిలిచి టెండర్ల ప్రక్రియను పూర్తి చేశారు. 2024మార్చిలో జరిగిన టెండర్లలో అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం పనులను హైదరాబాద్‌కు చెందిన రాఘవ ఇన్‌ఫ్రా సంస్థ కైవసం చేసుకుంది. అగ్రిమెంట్ తదితర ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఇన్వెస్టిగేషన్ కొన్ని పనులను చేపట్టారు. ప్రాజెక్టు పనులను పూర్తి స్థాయిలో ప్రారంభించేందుకు గుత్తేదారు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జగన్ సర్కార్ కూడ ప్రాజెక్టు పునర్నిర్మాణం పట్ల ఆసక్తి చూపలేదు. ఇంతలోపే ఎన్నికలు వచ్చే సరికి ప్రాజెక్టు పునర్నిర్మాణ ప్రక్రియ అడుగు పడకుండానే నిలిచిపోయింది. ఫలితంగా అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం పనులు ప్రారంభం కాకుండానే నిలిచిపోయాయి. ఎన్నికల సమయంలో రాజంపేట పర్యటనకు వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి సంబంధించి ప్రాజెక్టు అధికారులు రెండు డిజైన్ లను ఖరారు చేసి ఎంపిక కోసం ప్రభుత్వానికి పంపారు. అంతే కాకుండా ప్రాజెక్టు పునర్నిర్మాణానికి ముందే టెక్నికల్ అడ్వైజరీ కమిటిని ఏర్పాటు చేయాలని జల వనరుల శాఖ ఇంజనీరింగ్ చీఫ్ ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఈ నివేదికపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని తెలుస్తోంది. ఎందుకంటే ప్రభుత్వం స్పందించి ఉంటే కమిటీ ఏర్పాటుచేసి ఉండేది. ఇంతలోపే కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానంగా జల వనరుల శాఖలో చేపట్టిన పనులు 25శాతం లోపు జరక్కుండా ఉండే వాటిని రద్దు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు జీఓ కూడ జారీ అయింది. ఈ జీఓ పరిధిలోనే అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం కూడ ఉంది. ఎందుకంటే ఒక శాతం పని కూడ జరగకపోవడమే ఇందుకు కారణం. 25శాతం లోపు పనులు జరగని ప్రాజెక్టులను కూడ ఇంకా రద్దు చేసే అంశం ప్రభుత్వ పరిశీలనలోనే ఉన్నట్లు సమాచారం. అందుకే ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీన్ని జలవనరుల శాఖ అధికారిక వర్గాలు కూడ ధృవీకరించాయి. ఈ నేపథ్యంలో గత ఏడాది డిసెంబర్ 4వ వారంలో రాష్ట్ర జలవనరు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కడప జిల్లా పర్యటనకు వచ్చారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం, జనసేన నాయకులు కలిసి అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం పనులను ఎప్పుడు చేపడతారని మంత్రిని అడిగారు. దీనిపై స్పందించిన మంత్రి రామానాయుడు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి పూర్తి అయ్యే సరికి 4, 5 ఏళ్లు తక్కువ పట్టదని అంతవరకు రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా లోతట్టు ప్రాంత రైతాంగాన్ని కూడ దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా అన్నమయ్య ప్రాజెక్టును గతంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించడం జరిగిందని మరలా ఆ అవకాశం ఉంటుందా లేదా అనే విషయాన్ని కూడ పరిశీలిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు పనులపైను దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. వీటిన్నింటిని పరిశీలిస్తే కూటమి ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణంపై పునరాలోచనలో పడిందా అన్న అనుమానాలు కూడ వ్యక్తం అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ నిధుల కోసం ప్రయత్నించాలన్న ఆలోచన ప్రభుత్వం యోచిస్తోందా అన్న అభిప్రాయం కూడ వ్యక్తం అవుతోంది. ఏదిఏమైనా ఒక ప్రాజెక్టు కొట్టుకుపోతే మూడేళ్లు పూర్తి అయినా చలనం లేదంటే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలి. 22500ఎకరాల ఆయకట్టుకు నీరందించే ఒక ప్రాజెక్టు దీనావస్థ ఇది. కూటమి ప్రభుత్వం ఇకనైనా అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మిస్తుందా లేదా అనేది స్పష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రాజెక్టును పునర్నిర్మిస్తారనే ప్రజలు ఎంతో ఆశగా చూస్తున్నారు. ముఖ్యంగా 2025-26 బడ్జెట్‌లో అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి నిధులు కేటాయిస్తారా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోతే ప్రాజెక్టు నిర్మాణం ఆటకెక్కినట్లేనని అనుమానాలు రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిలో కూటమి ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణంపై ఎలాంటి స్పష్టత ఇస్తుందో వేచి చూడాల్సిందే.

## వారం - వర్జ్యం

తేది : 12-02-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి రా.7.23
ఆశ్లేష రా.7.34
వర్జ్యం : ఉ.8.20-ఉ.10.02
దు.ఉ.12.07-12.53
శుభసమయం : ఉ.9.30-10.30,
సా.5.30-7.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఇంటా బయటా అనుకూలం.

**వృషభం :** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. బంధువుల నుండి ఆహ్వానాలు.

**మిథునం:** సంఘంలో గౌరవం పొందుతారు. మానసిక ప్రశాంతత పొందుతారు,

**కర్కాటకం :** పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలు.

**సింహం:** ఆరోగ్యం పట్ల జాగ్రత్త చాలా అవసరం. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో నిరాశ పరుస్తాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**తుల :** గృహనిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** కుటుంబ బాధ్యతలు పెరిగి సమర్థ వంతంగా నిర్వహిస్తారు. ధనలాభం.


**ధనుస్సు:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. ఆకస్మిక బదిలీలు.

**మకరం:** ముఖ్యమైన వనులలో ఇబ్బందులు ఎదురైన సన్నిహితుల సాయం అందిస్తారు.

**కుంభం:** బంధువర్గం నుండి కీలక సమాచారం అందుకొంటారు. వాహన సౌఖ్యం.

**మీనం:** సంఘంలో గౌరవం పొందు తారు. పనులు వేగంగా పూర్తి చేస్తారు. బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



విదేశాంగమంత్రి జైశంకర్ మంగళవారం ప్యారిస్‌లో ఫ్రాన్స్ విదేశాంగమంత్రి జీన్ నోయెల్ బారట్‌తో భేటీ దృశ్యం

# విఐపిల భద్రత కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం

## 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలుకు రాష్ట్ర హోం శాఖ ఆదేశం

**విజయవాడ, ఫిబ్రవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వీఐపీల భద్రత కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా వారి కోసం బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఆ క్రమంలో 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలుకు రాష్ట్ర హోం శాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. అయితే 10 టయోటా ఫార్చునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్‌గా మార్చాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది.ఆంధ్రప్రదేశ్‌లోని కొందరు ముఖ్యులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వీఐపీలకు రక్షణగా ఈ వాహనాలు వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. 10 టయోటా ఫార్చ్యునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్ ఫ్యాబ్రికేషన్ కోసం రూ. 9.20 కోట్లు కేటాయించాలని ఆ ఆదేశాల్లో పేర్కొంది. రాష్ట్రంలో నిత్యం ఎక్కడో అక్కడ.. ఎప్పుడో అప్పుడు వీఐపీలు పర్యటిస్తున్నారు. అదీకాక.. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు రాష్ట్రానికి తరలి వస్తున్నారు. వారికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాగే ప్రభుత్వంలోని పెద్దలు సైతం తరచు వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. వీరిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# భారత్‌లో ఎఐ విప్లవం


>> విప్లవం సాగుతున్నదన్నారు. ఇప్పటికే భారత్‌లో డిజిటల్ మౌలికవనరులనుపూర్తిస్థాయిలో ఏర్పాటుచేసామని, 140 కోట్ల ప్రజానీకానికి అతితక్కువ వ్యయంతోనే ఈ డిజిటల్ సౌకర్యాలు అందుతున్నాయని అన్నారు. బహిరంగంగాను, సులువుగా యాక్సెస్ అయ్యే నెట్‌వర్క్‌తో అందిస్తున్నట్లు తెలిపారు. మా ఆర్థికవ్యవస్థ, పాలనా సంస్కరణలు, ప్రజల జీవనశైలిలో పరివర్తనం వంటివి ఇపుడు సులువుగా అమలుచేయగలుగుతున్నామన్నారు. డిజిటల్ కామర్స్ నెట్‌వర్క్‌ను అన్ని వర్గాలకు చేరువచేయగలిగామని, ఇండియా నేషనల్ ఎఐ మిషన్ సాయంతో ఈకలలు సాకారంచేస్తున్నట్లు తెలిపారు. భారత్‌లో ఎఐ మిషన్ మంచికోసమే పనిచేస్తుందని భారత్‌లో ఇపుడు ఎఐ ఆధారిత టెక్నో లీగల్ పరిష్కారాలు, డేటా భద్రత వంటివాటినికూడా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భారత్‌లో కొత్తగా ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యమోడల్‌ను ఎఐలో తీసుకువస్తున్నట్లు మోడీ తెలిపారు.భారత్‌లో కృత్రిమమేధ ప్రతి ఒక్కరికీ అనుసంధానం అయ్యేటట్లుగా ఎఐను పూర్తిస్తాయిలో అమలుకు కృషిచేస్తున్నామనిమోడీ చెప్పారు. ప్రధానిమోడీ ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌లు ఈ సదస్సుకు ఇరువురూ అధ్యక్షత వహించారు. వివిధ ప్రభుత్వాల అధినేతలు, అంతర్జాతీయ సంస్థల అధిపతులు, చిన్న పెద్ద టెక్ కంపెనీల సిఇఒలు, విద్యారంగంలోని మేధావులు, స్వచ్ఛందసంఘాలు, కళాకారులు, పౌరసమాజం ప్రతినిధులు అనేక మంది హాజరు అయ్యారు.

# ప్రతి జిల్లా కేంద్రంలో బిసి భవన్‌లు

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో బిసి భవన్‌లు కట్టాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం ఇప్పటికే శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాలో భవన నిర్మాణాలు జరిగాయి. ఇక అన్ని జిల్లాల్లో బిసి భవన్లు కట్టాలని ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు వెళ్లాయి. ఈ భవన నిర్మాణాలకు అవసరమైన భూమి ఇతర సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే 240 కోట్ల రూపాలయ నిధులు అవసరం అవుతాయని అంచనా వేసింది. ప్రభుత్వం ప్రతి జిల్లా కేంద్రంలో నిర్మించే బిసి భవన్లలో బిసి సంఘాల సమావేశాలు ద్వాక్రా సంఘాల సమావేశాలు. ఇతర కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోందట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాగా బిసిలకు తమ ప్రభుత్వంలో సరైన అవకాశాలు సరైన న్యాయం జరుగుతుందని కూటమి నేతలు పలు సందర్భాల్లో వెల్లడించారు. దానికి అనుగుణంగా అన్ని జిల్లాల్లో బిసి భవనాలు నిర్మించాలనే నిర్ణయానికి వచ్చినట్టుగా తెలుస్తోంది.

# భారీ పెట్టుబడులు

>> మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి భరత్ సమక్షంలో అవగాహన ఒప్పందాలు అధికారికంగా జరిగాయి. ఈ వివరాలను ఏపీ సమాచార పౌరసంబంధాల శాఖ నేడు మీడియాకు విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో డా. వి యువరాజ్, ప్రభుత్వ కార్యదర్శి, పరిశ్రమలు వాణిజ్యం మరియు ఆహార ప్రాసెసింగ్ శాఖ, ఐటిఇ సి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్, మరియు భాగస్వామ్య సంస్థల నుండి సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ పెట్టుబడి భారతదేశంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ తయారీకి ప్రధాన గమ్యస్థానంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ నిబద్ధతను బలపరుస్తుంది. పెట్టుబడిదారులస్నేహపూర్వక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు మరియు వ్యూహాత్మక స్థానంతో, రాష్ట్రం ప్రపంచ మరియు దేశీయ పరిశ్రమ నాయకులను ఆకర్షిస్తూనే ఉంది. ఈ సహకారాలు సాంకేతిక పురోగతులను మరింత ముందుకు తీసుకువెళతాయి, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాయి మరియు బలమైన పారిశ్రామిక స్థావరాన్ని ఏర్పరుస్తాయి, భారతదేశం యొక్క ఏరోస్పేస్ మరియు రక్షణ వృద్ధి కథనంలో ఆంధ్రప్రదేశ్‌ను కీలకంగా ఉంచుతుంది.ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఏరో ఇండియా 2025లో ఆంధ్రప్రదేశ్ భారీ రక్షణ పెట్టుబడులను పొందిందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ రక్షణ తయారీ కేంద్రంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ ప్రాజెక్టులు స్వదేశీ రక్షణ తయారీని పెంచుతాయన్నారు.




## జెఇఇ మెయిన్స్ ఫలితాలలో

# 'తిరుమల' విద్యార్థుల ప్రభంజనం

## ఇడబ్ల్యూఎస్ కోటాలో ఆల్ ఇండియా టాపర్ సాత్విక్

## తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనవరి నెలలో నిర్వహించిన జెఇఇ మెయిన్స్ సెషన్1 ఫలితాలలో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ లోని కాతేరు తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థి కోటిపల్లి యశ్వంత్ సాత్విక్ జనరల్ ఈడబ్ల్యూఎస్ కోటాలో ఆల్ ఇండియా టాపర్‌గా నిలిచాడని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అకాడమీలోని నలుగురు విద్యార్థులు కోడూరి యశ్వంత్ రాజా,కోటిపల్లి యశ్వంత్ సాత్విక్, పాబోలు శరత్ సంతోష్,దువ్వ ఆశిష్ సాయి శ్రీకర్‌లకు 99.99 పర్సంటైల్ సాధించారన్నారు. నవులూరి ఆశ్రిత్ సాయి కంచుమర్తి ప్రణీత్,ఎన్ ఉదయ్ పవన్ 99.98 పర్సంటైల్ సాధించారని తెలిపారు. సుమారు 1000 మంది పైన విద్యార్థులు తమ పర్సంటైల్ స్కోర్లతో ఎన్ఐటి లేదా ఐఐటీలలో సీట్లు సాధించగలరని ఆయన తెలిపారు.అత్యుత్తమ స్కోర్లు సాధించిన విద్యార్థులను అకాడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వి శ్రీహరి లతో కలిసి ఆయన అభినందించారు.

12-2Pg3exHMNWJQER.qxd:12-2Pg3exHMNWJQER.qxd 01/01/01 8:53 AM Page 1



# రాష్ట్రంలో గ్రీనరీని అభివృద్ధి చేయాలి

## అటవీ మార్గంలో శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగించవద్దు

### అటవీ శాఖ స్పెషల్ సిఎస్‌ను ఆదేశించిన సిఎం చంద్రబాబు



**విజయవాడ, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త ప్రతినిధి:** అటవీమార్గం ద్వారా శ్రీశైలక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగించవద్దని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మత్తు కూడా అటవీ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో సహ కరించాలని ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాల యంలో జరిగిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో భాగంగా అటవీ శాఖ ఈ ఆర్థిక సంవత్సరం జనవరి మాసంతానికి సాధించిన ప్రగతి,మిగిలిన రెండు మాసాల్లో అమలు పరచాల్సిన కార్యాచరణ ప్రణాళికను ఆశాఖ స్పెషల్ సిఎస్ జి.అనంత రాము ప్రజెంటేషన్ ఇచ్చారు. శైవ క్షేత్రాలు ఎక్కువగా అటవీ ప్రాంత పరిధిలోనే ఉన్నాయని, అటవీ మార్గం ద్వారా ఆ దేవాలయాలకు వెళ్లే భక్తులను అటవీ శాఖ అధికారులు ఇబ్బంది కలిగిస్తున్నారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకు రాగా ఈ విషయంలో ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. భక్తులు ఎవరికీ ఇబ్బంది కలిగించడానికి వీలులేదని, అందుకు తగ్గట్టుగా తక్షణమే క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. కాలుష్యరహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు తగిన స్థాయిలో గ్రీ రీని పెంచాలని అటవీశాఖ అధికారులను ముఖ్య మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని పలు నగరా లను, పట్టణాలను కాలుష్య రహితంగా తీర్చిదిద్దే విషయంలో పురపాలక పట్టణాభివృద్ధి శాఖ తగు చర్యలు చేపట్టాలన్నారు. అందుకు అనుగుణంగా దేశం లోని పలు రాష్ట్రాలు కాలుష్య నియంత్ర ణకు అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీస్లను పరిగణ లోకి తీసుకొని లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేయాలన్నారు. అటవీ ప్రాంతాల్లో కాంటూర్ ట్రెంచలను పెద్ద ఎత్తున నిర్మించేందుకు ఎన్ ఆర్ జి ఎస్ నిధులను వినియోగించు కోవాలన్నారు. రాష్ట్రం లో కొన్ని ప్రాంతాల్లో ఉన్న ఏనుగుల బెడదను నివారించేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కర్ణాటక నుండి ఏనుగులను తీసు కొచ్చేందుకు ప్రత్యేకత చొరవ చూపుతు న్నార న్నారు. ఆ ప్రక్రియను వేగవంతం చేసే అం శంపై అధికారులు పూర్తిస్థాయిలో సహకరిం చాలని ఆదేశించారు.

# టిడిపి కార్యాలయంపై దాడి కేసులో మలుపు

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కృష్ణా జిల్లా గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి కేసులో సోమవారం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఫిర్యాదుదారుడైన సత్యవర్ధన్ అనే వ్యక్తి విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరై తనకు ఈ కేసుతో సంబంధం లేదంటూ అఫిడవిట్ సమర్పించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తెదేపా కార్యాలయంలో ఆపరే టర్‌గా పనిచేస్తున్న సత్యవర్ధన్ ఫిర్యాదు ఆధా రంగా గన్నవరం పోలీసులు దాడి విషయమై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మాజీ ఎమ్మెల్యే వంశీ సహా 88 మందిని నిందితులుగా చేర్చారు. ఇప్పటికే 45 మంది వరకు అరెస్టయ్యారు. వంశీ సహా మరికొందరు బెయిల్ కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్లగా కిందికోర్టునే ఆశ్రయించాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. దీంతో వారంతా ఇక్కడ పిటిషన్ల దాఖలు చేశారు. ఎస్సీ, ఎస్టీ కేసుల న్యాయస్థా నంలో సోమవారం వాటిపై వాదనలు ప్రారం భమయ్యాయి. ఇంతలో ఫిర్యాదుదారుడైన సత్యవర్ధన్ కోర్టుకు వచ్చి ,ఈ కేసుతో తనకు సంబంధం లేదని, ఆ సంఘటన జరిగిన సమయంలో తాను అక్కడ లేనని న్యాయాధికారి హిమబిందుకు వివరించారు. పోలీసులు బల వంతం చేశారని సాక్షిగా పిలిచి సంతకం చేయిం చుకున్నారని చెప్పారు. పోలీసుల నుంచి తనకు రక్షణ కల్పించాలని తాను కేసును ఉపసం హరించుకుంటున్నానని తెలిపారు. తన స్టేట్ మెంట్‌ను వీడియో రికార్డు చేసి తీసుకొచ్చిన సీడీతోపాటు అపిడవిట్ కోర్టులో సమర్పించారు.

# తిరుమల సమాచారం



## శ్రీవారి అనుగ్రహంతో శుభాలు కలగాలి

**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేం కటేశ్వకస్వామి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని పలు వురు ప్రముఖులు ఆకాంక్షించారు. తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ విజయసేనరెడ్డి, ఎమ్మెల్యే సునీతరెడ్డి, ఏపి సలహాదారుడు ఆర్‌పి ఠాకూరు, సినీనటుడు కార్తీక్, సినీనటి భువనేశ్వరి మం గళవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం, ఆలయ అధికా రులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తోపులాటలేని క్యూలైన్ల నిర్వహణ

## సామాన్యుడికి సంతోష దర్శనమే లక్ష్యంగా వడివడిగా అడుగులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజువారీగా తిరు మలకు 90వేలమంది వరకు భక్తులు చేరుకుం టున్నారు.సగంమందికి పైగా భక్తులు ఎంత త్వరగా దర్శనం చేసుకున్నామా, తిరిగి వెళ్ళిపో వాలనే ఆలోచనతోనే వస్తుంటారు. ఇంకొందరు ఇష్టదైవం దర్శనం కోసం కదా వచ్చాం ఆ స్వామి వారిపై భక్తివిశ్వాసాలతో వైకుంఠం కంపార్టు మెంట్లులో సౌకర్యవంతంగా నిరీక్షణతోబాటు, క్యూలైన్లలో ప్రశాంతంగా ముందుకు కదలాలనేది వారిలో ప్రస్ఫుటమయ్యే అంశం. ఇవన్నీ ఇప్పుడు (భక్తుల ఆశయం)నిజం చేసేలా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి, అధికారులు కార్మోనుఖులై పనిచేస్తున్నారు. దేవదేవుని దర్శనం కోసం తిరుమలకు వచ్చిన ప్రతి సామా న్యభక్తుడు కళ్ళారా ఆ వెంకన్నను దర్శించు కున్నామనే ఆనందం పొందుతుండటం అధికారులు చేపట్టిన మార్పులకు నిదర్శనంగా మారింది. అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వం స్వామి దర్శనం కోసం నిత్యంవస్తున్న లక్షమంది భక్తులకు తోపులాటలేని క్యూలైన్లనిర్వహణ దిశగా కార్యాచరణ అమలుచేసి,సంతోషంగా తిరుగుప్ర యాణమయ్యేలా చూడటంలో టిటిడిఅదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పట్టుసా ధించారనే తెలుస్తోంది. గత ఏడాది జులైలో తిరుమలేశుని భక్తుల సేవకు వచ్చిన ఆయన ఈ ఏడునెలల పాలనా కాలంలో మహద్వారం వద్ద నుండి ఆలయంలోపల బంగారువాకిలి వరకు భక్తులను సాఫీగా క్యూలో వెళ్ళేలా సిబ్బందికి చేసిన ప్రత్యేక సూచనలు సఫలీకృతమై, ఈ మధ్య ఎక్కడా కూడా తోపులాట,లాగడం వంటివి లేకుండా కదిలిపోతున్నారు. ఇంకా బంగారువాకిలిలో మహాలఘు దర్శనం విధానం అమలుపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారనేది ప్రస్ఫుటమవుతోంది. బంగారువాకిలిలో క్యూలైన్లో వస్తున్న భక్తులు గరుడాళ్వార్‌నుండి జయ విజయుల వరకు ముందుకు కదులుతున్నపుడు కూడా శ్రీవారిసేవకులు, ,టిటిడి సిబ్బంది గోవిందా కదలండి అనే మాట తప్ప చేయిఎత్తి లాగడం ,తోయడం వంటివి అంసదర్భం లేకుండా చూడటంలో ఆయన స్వీయపర్యవేక్షణ ఉందనేది తెలుస్తోంది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకనుగుణంగా దేవుని దర్శనం కోసం వచ్చే వివిఐపిలకు హంగూ, ఆర్భాటం లేకుండా చూడాలని, అధికారులు కూడా భక్తులకు సేవచేయాలనే సూచనలు తూచ తప్పకుండా టిటిడి అధికారులు అమలు చేస్తున్నారు. ఇందుకు నిదర్శనమే ఆలయం లోపల భక్తులకు మహాలఘుదర్శనం చేయి స్తున్నా వారిలో అసంతృప్తి అనేది తెలియకుండా సంతోషంగా దేవుడ్ని చూశామనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న దర్శన విధానాల్లో తెల్లవారుజామున సుప్రభాతం, తోమాల,అర్చన సేవల తరువాత విఐపి బ్రేక్ దర్శనాలు మినహాయించి ఇక మిగి లిన ఆర్జితసేవల దర్శనాలు, సుపథం, ఆన్‌లైన్ ప్రత్యేక ప్రవేశదర్శనాలు, టైమ్‌స్లాట్ టోకెన్ దర్శనాలు ఇలా 50వేలమంది వరకు భక్తులకు మహాలఘులోనే ఆ వెంకన్న దర్శనం చేసుకుం టున్నారు.ఇలా ఎక్కడా కూడా తోపులాట లేకుండా భక్తులను కంపార్టుమెంట్లనుండి క్యూలైన్లలోనికి అనుమతించడం, ఆలయంలోనికి చేరుకుంటే సాఫీగా ముందుకు కదిలేలా చూ స్తుండటం అదనపు ఇఒ వెంకయ్యచౌదరి అవ గాహన, అనుభవం పనితీరుకు నిదర్శన మనేది అభిప్రాయం.

### తక్కువ సమయంలో దర్శనం చేయించేలా ప్లానింగ

దేశవిదేశాల నుండి ప్రతిరోజూ తిరుమలకు వస్తు న్న లక్షమంది వరకు భక్తులకు వీలైనంత వరకు సంతోషకరమైన శ్రీవారి దర్శనం చేయించాలనేది ప్రస్తుత ధర్మకర్తల మండలి,టిటిడి అధికారుల ఆలోచన. సామాన్య భక్తులకు వీలైనంత తక్కువ సమయంలో స్వామివారి దర్శనం చేయించడం, సౌకర్యాలు కల్పించడంపైనే ప్రాధా న్యతగా నిర్ణయించారు. పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ముగ్గురూ సమ న్వయంతో, అవగాహనతో ఆలయ అధికారులు డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వీయపర్యవేక్షణలో కార్యాచరణ అమలుచేస్తున్నారు. భక్తుల నుండి అభిప్రా యాలు సేకరిస్తూ ఏరోజుకారోజు దర్శనంలో మార్పులు చేస్తూ సామాన్యుడికి ఎంత త్వరగా స్వామివారిని వీక్షించే భాగ్యం కల్పించామనే అంచనాతో అదనపు ఇఒ చౌదరి కొంత సదబి ప్రాయంతో ఉన్నారు. ఆలయం వెలుపల అదనపు క్యూలైన్ల లోగానీ, ఆలయంలోపల గానీ భక్తులకు ఎక్కడా చిన్నపాటి అసౌకర్యం కలగ కుండా చూడటంలో సఫలీకృతులవుతున్నారు. లడ్డూల నాణ్యత పెంపొందించడం, అన్నప్రసా దాలు రుచి శుచిగా ఉండటం అధికారుల నిరతం రం పర్యవేక్షణ ఫలితమే.ఇంకా రానున్న రోజుల్లో మరింత మెరుగైన దర్శనం, వసతి కల్పించడమే ఆయన ముందున్న లక్ష్యంగా తెలుస్తోంది.

# ప్రజాప్రతినిధులు దురుసు ప్రవర్తన విడనాడాలి: మంత్రి పార్థసారథి

## మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ ద్వారా వాయిస్ ఎనేబుల్డ్ సేవలు

### బెస్ట్ లాజిస్టిక్ హబ్‌గా రాష్ట్రం అభివృద్ధి



**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వర్ణాంధ్ర 2047 కు సంబంధించి అన్ని శాఖల పనితీరు మెరుగుపర్చాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శుల సమా వేశం జరిగింది. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మంత్రి మీడియాకు వెల్లడించారు. ప్రజల పట్ల ప్రజాప్రతినిధులు దురుసు ప్రవ ర్తనతో ఉండకూడదని ఫిర్యాదుల వ్యవస్థ పని తీరు కూడా మెరుగుపడాలని సీఎం సూచిం చినట్లు చెప్పారు. మున్సిపల్ హోం, రెవెన్యూల్లో సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. పింఛను పంపిణీ, అన్న క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ గ్రూప్ ద్వారా కేంద్రం చేస్తున్నట్లు రాష్ట్రం కూడా 50 ప్రాజెక్టులను పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. మనమిత్ర వాట్సప్ సేవలను మరింత విస్తృతం చేయా లన్నారు. భవిష్యత్తులో అన్ని శాఖల సేవలు వాట్సప్ ద్వారా అందించే యోచన చేయాలని సూచించారు. ఈ క్రమంలోనే వాట్సప్ గవ ర్నెన్స్ ద్వారా వాయిస్ ఎనెబుల్డ్ సేవలను కూడా ప్రారంభిస్తున్నాం అని మంత్రి పార్థసారథి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి 'స్వర్ణ ఆంధ్ర 2047' విజనను అనుసరించి 15 వృద్ధి రేటును సాధించడానికి, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచే లక్ష్యంగా ఎటు వంటి చర్యలు చేపట్టాలో మేథోమధనాన్ని తీవ్రతరం చేసి పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ఆదేశించారన్నారు.2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల జిఎస్‌డిపి ఆర్థిక వ్యవ స్థగా మార్చాలని, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచాలనే లక్ష్యంతో 2025-26 బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడేలా రూ పొందించాలనిసూచించారన్నారు. తెలంగాణతో పోలిస్తే జిఎస్‌డిపిలో రూ. 87,000 కోట్ల లోటు ఉందని,కొనుగోలు శక్తిని పెంచాలని పేర్కొ న్నారన్నారు. ప్రభుత్వ ప్రాజెక్టుల సత్వర అమ లుకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పీఎంజీ (ప్రాజెక్ట్ మానిటరింగ్‌గ్రూప్ ) విధానాన్ని రాష్ట్రం లోని అన్నిశాఖలు ఈనెలఖారులోగా అవలం బించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.

# ఆర్టీసీ బస్సులో తండేల్ చిత్ర ప్రదర్శన

## విచారణకు ఆదేశించిన సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులో తండేల్ చిత్ర పైరసీ వీడియో ప్రదర్శన జరిగినట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి.ఈ అంశంపై విచారణ జరిపాలని, పైరసీ వీడియో అందించిన వారి మూలాలు గుర్తించి చర్యలు తీసుకోవాలని చలనచిత్ర నిర్మాతలు ప్రభుత్వానికి తెలిపారు. దీంతో ఆ సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తాజాగా దీనిపై విచారణకు ఆదేశించారు. ఈ ఘటనపై ఎంక్వైరీ చేసి పూర్తి వివరాలు సమ ర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తండేల్ చిత్రం రిలీజ్ అయిన రెండు రోజుల్లోనే ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో దీన్ని ప్రదర్శించడం చర్చనీ యాంశమైంది. నిర్మాత బన్నీ వాసు స్పందిస్తూ ఈ ఘటనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. దీంతో ఆ సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తాజాగా దీనిపై విచారణకు ఆదేశించారు. ఈ ఘటనపై ఎంక్వైరీ చేసి పూర్తి వివరాలు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొ న్నారు. తమ చిత్ర పైరసీని ఆర్టీసీ బస్సుల్లో ప్రదర్శించడం తీవ్రంగా బాధించిందని నిర్మాత అల్లూ అరవింద్ వాపోయారు. ఈ విషయాన్ని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు. కేబుల్ ఆపరేటర్లను కూడా హెచ్చరిస్తున్నామని తెలిపారు. తండేల్ సినిమా క్లిప్ ఒక్కటి ప్లే చేసినా కేసు పెడతామని హెచ్చరించారు. తండేల్‌ను పైరసీ చేస్తే 95732 25069 నంబర్‌కు మెసేజ్ చేయండని వివరించారు. సాక్ష్యాలుంటే కచ్చితంగా న్యాయపోరాటం చేస్తామని సూచించారు.

# కేంద్ర పథకాలతో రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి

## మంత్రి కందుల దుర్గేష్



మంగళవారం సచివాలయం నుండి కేంద్రమంత్రితో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

**సచివాలయం,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రసాద్,స్వదేశీ దర్శన్ 2.0,శాస్కి స్కీమ్‌ల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.మంగళవారం సచి వాలయంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేం ద్రసింగ్ షెకావత్‌తో వీడియా కాన్ఫరెన్ స్‌లో పాల్గొన్నారు.సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు 60శాతం పూర్తయ్యాయని ,అన్నవరం దేవాలయ అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా కొన్నాళ్ళు పనులు నిలిచిపో యాయని వివరించారు.స్వదేశ్ దర్శన్ 2.0క్రింద బొర్రా గుహలు-లంబసింగి ప్రాజెక్టులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని, గండికోట ఫోర్ట్‌కు సంబంధించిన టెండర్లు స్వీకరించామన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు అభివృద్ధి ప్రక్రియ ప్రస్తుతం టెండర్ దశలో ఉందని,స్వదేశీ దర్శన్ క్రింద అభివృద్ధి చేయదలచిన నాగార్జునసాగర్, అహోబిలం, సూర్యలంక ప్రాజెక్టులకు సంబం ధించిన డీపిఆర్‌లను త్వరితగతిన ఆమోదిం చమని కేంద్రమంత్రిని అభ్యర్థించగా కేంద్రమంత్రి సానుకూలంగా స ్పందించారు. ప్రసాద్ స్కీమ్ కింద సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని తొలి విడత మంజూరైన నిధులను వినియోగించామని 2,3వ విడత నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.19సెప్టెంబర్ 2024న నెల్లూరు వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి సంబం ధించిన ప్రతిపాదనను పరిశీలించాలని, మం గళగిరి,అరసవెల్లి దేవాలయాల ప్రతిపాదనలను ఆమోదించాలని కేంద్రమంత్రిని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తు న్నామన్నారు.

# కొత్త బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి

## ఐఐటీ అభివృద్ధికి అదనపు నిధులు: రాజ్యసభలో వైఎస్సార్సీ ఎంపి మేడా రఘునాథరెడ్డి డిమాండ్



**రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** వైజాగ్ కేంద్రంగా ఏర్పాటు అయిన ఈస్ట్ కోస్ట్ రైల్వే లో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతిలో నూతనంగా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని వైసిపి రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనివల్ల రాయలసీమ ప్రాంతంలో రైల్వేకు భద్రత ఏర్పడిందని పేర్కొన్నారు. రాజ్యసభలో బడ్జెట్ పై జరిగిన సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ లో బాగా దేశవ్యా ప్తంగా ఏర్పాటు చేసిన కొత్త ఐఐటీల్లో తిరుపతి కూడా ఒకటి ఉందని దక్షిణాది రాష్ట్రాలకు ఇది ఎంతో కీలకమన్నారు. తిరుపతి ఐఐటి అభివృద్ధి చేసేందుకు అదనంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఐఐటీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. రీసెర్చ్ అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. గరీబ్, యువ, అన్నదాత మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రతినిధిగా దేశం యొక్క అభివృద్ధి, పురోగతిని జరుపుకుంటున్నప్పటికీ, ప్రజాలపై ఆదాయపు పన్ను సంస్కరణలు, అద్దె సంక్షోభం తీవ్రమైందన్నారు. నేడు, భారతదేశం అద్దె సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అదనపు సెక్యూరిటీ డిపాజిట్‌తో చాలా మందికి ఆర్థిక ఇబ్బంది గురుగుతున్నారని వివరించారు.దేశంలో అద్దెలు ప్రతి సంవత్సరం 1215 పెరుగుతు న్నాయన్నారు. అందువల్ల సరసమైన గృహాలను కనుగొనడం మధ్యతరగతి ప్రజలకు కష్టంగా మారుతోందన్నారు. మననగరాలు, మన రాష్ట్రం మినహాయింపు కాదన్నారు. అందువల్ల హౌసింగ్ యూనిట్ల మరింత నిర్మాణాన్ని అనుమతించడం, విస్తరించడం ద్వారా అద్దె ధరలను నియంత్రిం చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.


# ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే ఎపి స్కాం పది రెట్లు పెద్దది

## పార్లమెంట్‌లో ప్రస్తావించిన అనకాపల్లి ఎంపి డాక్టర్ సి.ఎం రమేష్



**అనకాపల్లి , ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఢిల్లీలో జరిగిన లిక్కర్ స్కాంకంటే ఆంధ్రప్రదేశ్‌లో జరి గిన స్కాం పదిరెట్లు పెద్దదని, దీనిపై విచారణ జరపాలని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కోరారు. మంగళవారం లోకసభ జీరో అవర్లో ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశాన్ని పార్లమెంట్ లో అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సీఎం రమేష్ ప్రస్తా వించారు. ఆంధ్రప్రదేశ్లో 2019 వైయస్‌ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మద్యం దుకాణాలు ప్రైవేట్ నుండి ప్రభుత్వ మద్యం దుకాణాలుగా మార్చి వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్ప డ్డారని తెలిపారు. మద్యం దుకాణాల్లో వైయస్ ఆర్సీపీ హయాంలో కాంట్రాక్ట్ పద్ధతుల్లో ఉద్యో గస్తులను నియమించి ఐదేళ్ల కాలంలో దాదాపు ఒక లక్ష కోట్లు అమ్మకాలు జరిగితే మొత్తం నగదు రూపంలో తీసుకున్నారని ఒక్క రూపాయి కూడా డిజిటల్‌గా తీసుకోలేదు అన్నారు. ఢిల్లీ లో జరిగిన లిక్కర్‌స్కామ్ కంటే ఆంధ్రప్రదేశ్‌లో 10 రెట్ల పెద్ద స్కామ్ అని దాదాపు ముప్పై వేల కోట్ల రూపాయలు స్కామ్ జరిగిందని ఆరోపించారు. వైసీపీ హయాంలో మద్యం దుకాణలులో మద్యం అమ్మకాలు కేవలం నగదు రూపంలోనే మాత్రమే జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇన్ని కోట్ల రూపాయలు అమ్మకాలు లో ఒక్కటి కూడా డిజిటల్ గా లావాదేవీ జరిగిన దాఖలాలు లేవు అని కొన్ని వేల కోట్లు రూపా యలు దారి మళ్లించారని గత ప్రభుత్వం లో జరిగిన లిక్కర్ స్కాంపై విచారణ నిర్వహిం చాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా శ్రీరామలింగేశ్వరుని కల్యాణోత్సవం



శ్రీరామలింగేశ్వరుని కల్యాణోత్సవం దృశ్యం

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సమీపంలోని నంది గామ పట్టణంలో అత్యంత ప్రాచీన చరిత్ర కల గడంతో పాటు,మతాతీతంగా అలౌకిక ఆనం దాన్ని పంచుతున్న పంచలింగ క్షేత్రంగా ప్రసి ద్ధమైన స్వయంభు దేవాలయం శుఖ శ్యామ లాంబ సమేత రామలింగేశ్వర స్వామి దేవ స్థానంలో మాఘ శుద్ధ చతుర్దశి సందర్భంగా స్వామివారికి కళ్యాణ మహోత్సవం అత్యంత శోభాయమానంగా నిర్వహించారు. కల్యాణానికి ముందు స్వామివారి ఉత్సవ విగ్రహాలను నంది వాహనంపై ఊరేగిస్తూ ఎదురుకోలోత్స నిర్వ హించారు. సర్వాంగ సుందరంగా వివిధ పూలతో అలంకరించిన కళ్యాణ మండపంలో పట్టు వస్త్రాలతో నుదుటిన బాసికతో బుగ్గన చుక్కతో స్వామి అమ్మవార్లను పెళ్లి పీటలు ఎక్కారు. సాక్షాత్తు శ్రీశైలం దేవస్థానంలో ఏ విధంగా స్వామి కళ్యాణం నిర్వహిస్తారో, అదేరీతిలో నందిగామ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కళ్యాణం నిర్వహించడం చాలా విశేషం.ఈ ఆలయంలో శివపార్వతుల కల్యా ణానికి ఒక విశిష్టత ఉంటుంది.పెళ్ళి ఉత్సవాల అలంకరణల దగ్గర నుంచి పట్టణంలోని అన్ని సామాజిక,ఆధ్యాత్మిక భావాలోచన పరుల వారు చేస్తారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని కళ్యాణాన్ని తిలకించారు వేదమంత్రోచ్ఛారణ నడుమ మేళతాలలతో మంగళ వాయిద్యాలతో శాస్రోక్తంగా స్థానాచార్యులు ముదిగొండ శశాంక్ మోళి శర్మ పర్యవేక్షణలో అర్చక స్వాములు దండిభట్ల బాలాస్వామి. యడవల్లి ప్రసాద్ కళ్యాణాన్ని జరిపించారు అయ్యప్ప సేవా సంఘం వారు స్వామివారికి పలు రకాల పూజా ద్రవ్యాలను సమర్పించారు భక్తులకి ప్రసాదా లను అందించారు.

కల్యాణ కార్యక్రమం అనంతరం అత్యంత వేడుకగా స్వామి,అమ్మవార్ల రథోత్సవం ఘనంగా జరిగింది.వేల సంఖ్యలో వివిధ ప్రాం తాల నుంచి తరలివచ్చిన భక్తులు ఈ ఉత్స వంలో పాల్గొన్నారు.

# ఒకే కుటుంబంలో ముగ్గురు అదృశ్యం




**తిరుపతి,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** ఒకే కుటుంబంలో ముగ్గురు వ్యక్తులు ఒక్కసారి కని పించకుండా పోవడంతో తిరుపతిలో సంచల నంగా మారింది. అసలు ఆ ముగ్గురు కుటుం బసభ్యులు ఏమయ్యారు, ఎక్కడకు వెళ్ళారనేది చుట్టుపక్కల వాళ్ళు కూడా తెలుసుకోలేని ఆం దోళనకరపరిస్థితి ఉంది. తిరుపతి నగరంలోని లక్ష్మీపురంలో నివాసముంటున్న వెంకటేశ్ భార్య సుహాసిని(45), కుమారుడు కిశోర్(26), కు మార్తె మునిప్రియ(21) ఉంటున్నారు. కుటుం బంలో ఆర్థికంగా సమస్యలు, గొడవలు తలెత్తేవి. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి కూడా భార్యా భర్తల మధ్య గొడవలు జరిగాయి. ఈ వివాదం చిలికిచిలికి పెద్దదికావడంతో మంగళవారం ఉదయం ఇంట్లోనుండి తల్లి, ఇద్దరు పిల్లలు వెళ్ళిపోయారు.

మధ్యాహ్నం ఇంటికి వచ్చిన వెంకటేశ్ సమాచారం తెలుసుకుని తిరుపతి ఈస్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈస్టు ఎస్ఐ బాలకృష్ణ కేసు నమోదు చేశారు. ఏకంగా కుటుంబమే కనిపించకపోవడంతో తిరుపతిలో సంచలనం రేకెత్తిస్తోంది.

# మంగళవారాన్ని అప్పుల వారంగా మార్చిన ఘనత చంద్రబాబుదే

## వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త బ్యూరో :** కూటమి ప్రభుత్వం 9 నెలల పాలనలోనే రూ.1.26 లక్షల కోట్లు అప్పులు తీసుకొచ్చి ప్రతి మంగళవారం అప్పుల వారంగా మార్చిన ఘనత సీఎం చంద్ర బాబునాయుడుకి దక్కుతుందని అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. అనంతపురం జిల్లా వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందన్నారు. ప్రతిదానికి రెడ్‌బుక్ పేరు వాడుతుంటారని, రైతులకు మద్దతు ధర ఇవ్వాలన్నది రెడ్ బుక్‌లో లేదా లోకేష్.. మీ తండ్రి చంద్రబాబుకు ఈ విష యంచెప్పలేదా అని వెంకటరామిరెడ్డి ప్రశ్నిం చారు. కూటమి పాలనలో రైతుల గురించి పట్టిం చుకున్న పాపానపోలేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధర క్షేత్రస్థాయిలో రైతులకు దక్కడంలేదన్నారు. శనగ ధరగతంలో 8వేలు ఉంటే నేడు రూ. 5500లకు పడిపోయిందన్నారు. అదే విధంగా కందులు గతంలో రూ.10వేలు ఉంటే నేడు రూ.6300లకు,మొక్కజొన్న గతంలో రూ.6 వేలుఉంటే నేడురూ.2వేలకు పడిపోయిం దన్నారు.మిరప పంట గతంలో రూ.30వేల వరకు ఉంటే నేడే రూ.5500లకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.వేరుశనగకు 40 కెజి లకు ధర చెల్లించి 50 కేజీలు తీసుకెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం జిల్లా లోని ప్రజా ప్రతినిధులు రైతు సమస్యలపైన సమీక్ష కూడా చేయకపోవడం దౌర్భాగ్య కరమన్నారు.

వార్త


పరాజయం నుంచి గుణపాఠం నేర్చుకోవాలి,
విజయాల నుంచి వినయం అలవరచుకోవాలి.

-దిజ్రేలి

# సంక్షోభంలో యువజనం!

మేధస్సును పంచేవాడు మనిషి, మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగాఎంతో కష్టపడి చదువుకున్న చదువులు జీవనోపాధికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడంలో పాలకపెద్దలు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. దేశంలో కోట్లాదిమంది యువతీయువకులు నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు.వారిలోఉత్సాహాన్ని నింపి జీవితం మీద ఆసక్తిని రేకెత్తించింది. కార్యోన్ముఖులను చేసేందుకు చర్యలు తీసుకోవాలనే విషయం పెద్దలకు తెలియంది కాదు. కానీ ఆవైపు అడుగులు పడడంలేదు. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయేఎన్నికల గూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్తు గురించి మదనపడుతుంటారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతోశాస్త్ర, సాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాళంపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తిపాత్ర అత్యంత కీలకమైందని మననేతలు ఎప్పుడూ వక్కాణిస్తూనే ఉంటారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయాల్సిన పవిత్రబాధ్యత యువజన భుజస్కంధాలపైఉందని, సమాజాన్ని ముందుకునడిపేది, కొత్త మార్పులకు, జాతి వికాసానికి చేతులు కలిపి దోహదంచేసేది యువజనులేనన్న విషయాన్ని పదేపదే పెద్దలు సెలవిస్తుంటారు. కాగితాలపై కలాల విన్యాసంతో అవి సిద్ధించేవికావని, పల్లెపల్లెల్లో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్దిఆర్థికంగా, సామాజికంగా సాంస్కృతికంగా యువజనులందరూ కలిసికట్టుగా కృషి చేస్తే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని పదేపదే చెబుతుంటారు. అందుకోసం ప్రధానంగా యువజనుల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో సమగ్రమైన సత్వరచర్యలు చేపట్టలేకపోతున్నారు. దేశంలో ఒకరిద్దరు కాదు, కోట్లాది మంది విషయంలో చదువే చదువుకు జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఈ పరిస్థితి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇంజినీరింగ్ విద్య అభ్యసించిన విద్యార్థులు ఎందరో పోలీసు,హోంగార్డు ఉద్యోగాలకు ప్రైవేట్‌వ్యాపార సంస్థల్లో క్లర్కులుగా చేరిపోతున్నారు. ఈ ఉద్యోగాలకోసం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టేందుకు కూడా సిద్ధపడు తున్నారంటే అర్థం చేసుకోవచ్చు.ఈ ఆశల ఆరాటంలో దళారుల చేతుల్లో మోసపోయినవారెందరో ఉన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగమనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికి ఆరోగ్యం, ఆర్థిక సెక్యూరిటీతోపాటు అన్ని సౌకర్యాలు లభిస్తాయనే ఆశలు పెరిగిపోయాయి. పోటీ తట్టుకోలేనంతగా విస్తరించింది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో దేశంలో కోట్లాదిమంది యువతీయువకులు కొట్టుమిట్టాడుతున్నారు. పోస్టుగ్రాడ్యుయేషన్ లాంటి ఉన్నత చదువులు పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీకూలీకి వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఈపోటీ పరీక్షలకోసం నగరాలకు చేరుకొని అర్ధాకలితో జీవనంగడుపుతూ చదవే జీవన్మరణసమస్యగా పోరాటం చేస్తున్న యువతీయువ కులుపడుతున్న టెన్షన్ వర్ణనాతీతం. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. సంఘంలో తమకు ఒకస్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏఆధారం లేక నిరుత్సాహం అర్థాకలితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడంలేదు. ఇప్పటివరకు మెడికల్,ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన మెరికల్లాంటి యువతీయువకులు విదేశీబాటపట్టేవారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకువెళ్లి తమవిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడి ప్రజలకు సేవలుఅందించడానికి ఆరాటపడు తున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో ప్రపంచంలోనే భారతదేశం అగ్రస్థానంలో ఉంది. ఇప్పుడు అక్కడ పరిస్థితులు కూడా సానుకూలంగా లేవు. ప్రధానంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండోసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత దాదాపు వలసవాదులపై యుద్ధమే ప్రకటించారు. వందమందికిపైగా అక్రమ వలసదారులంటూయువకులను సంకెళ్లు వేసిమరీ భారత్‌కు సైనికవిమానంలో పంపారు.ఇప్పుడు తాజాగా నిన్నటినుంచిబ్రిటన్‌లో కూడాఅలాంటి కార్యక్రమమే చేపట్టారు. ముఖ్యంగా ఒక పక్క చదువుకుంటూ ఖర్చుల కోసం పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తున్న అనేక మంది యువతీయువకుల పరిస్థితి అక్కడ ఆందోళనకరంగా ఉంది. ఇకప్రభుత్వం కల్పిస్తున్నస్వయం ఉపాధి కల్పన ఏ మేరకు అర్హులకు చేరుతున్నాయో పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి.అటు ఉద్యోగాలురాక, విదేశాల్లో అవకాశాలు మూసుకుపోయి స్వయం ఉపాధిపథకాలు కళ్లముందే అనర్హులపాలవుతుంటే నిరాశా నిస్పృహలకు లోనవుతూ ఆత్మహత్యలకుపాల్పడుతున్న వారుకూడా లేకపోలేదు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి.

ఇతరులలో మీరు ఎత్తిచూపే
లోపాన్ని, మీలో కూడా లేకుండా
చేసుకోవాలి. ఇతరుల లోపాలే
మంచి గురువులు.



సిసిరో

నిస్వార్థత ఎంత అధికంగా
ఉంటుందో, విజయం అంత
అధికంగా లభిస్తుంది.



రోజర్

# పాలకులూ, ప్రతిపక్షాలూ ధోరణి మార్చుకోవాలి

*దేశంలో సమస్యల మాట అటుంచి సామరస్య ధోరణి కూడా కొరవడటం దురదృష్టకరం. గ్రామాలలో రచ్చబండలు ఎందుకంటే గ్రామపెద్దలు అక్కడ సమావేశమై సమస్యల అవగాహనతో అనునయ వాతావరణంలో సాధ్యమైనంతవరకూ గ్రామ ప్రజల హితవు కోసం ఏకపక్ష ధోరణితో కాకుండా, ఏకగ్రీవంగా పరిష్కారాలు సాధించటానికే! అదే ధోరణి ప్రజల వాణిని ప్రతిబింబించే పార్లమెంటులో ఎందుకు అవలంబించకూడదు. వ్యక్తులు, పార్టీల మధ్య ఉన్న రాజకీయ శత్రుత్వాలకు ప్రజలను బలిచేయకూడదు. ప్రగతిని దూరం చేసుకోకూడదు. ఎన్నికలు ఆయుధంగా ప్రజాస్వామ్య ప్రభుత్వాలను 76 యేళ్ల నుంచి విజయవంతంగా ఏర్పాటు చేసుకుంటున్న మనం, మన రాజకీయ నాయకులు ఈ చిన్న సత్యాన్ని ఎందుకు విస్మరిస్తున్నారు. పట్టువిడుపుల ధోరణి ఎందుకు ప్రదర్శించలేకపోతున్నారు. అందుకే రాజకీయాలను ఎన్నికల వరకే పరిమితం చేయాల్సిన అవసరం పార్టీలకూ పాలకులకూ ఏర్పడింది.*



రావులపాటి
సీతారాంరావు

ఢిల్లీలో ఎన్‌డిఏ కూటమి మ్రోగించిన విజయదుందుభితో ఆమ్ ఆద్మీపార్టీ ఊడ్చిపెట్టుకొనిపోయింది. ప్రస్తుత ముఖ్యమంత్రి తప్ప హైప్రొఫైల్ కేజ్రీవాల్‌తోసహా అంతా మట్టికరవడం పోల్‌స్టర్స్ ఊహించి సర్వేలలో ప్రకటించినా, సర్వేలు ఎప్పుడు నిజమవుతాయో, ఎప్పుడు నవ్వులపాలవుతాయో తెలియని పరిస్థితి వల్ల, ఫలితాలు వెలువడే దాకా, నిజానికి ఎన్.డి.ఏ కూడా సందిగ్ధంలోనే ఉంది. బీహార్ ఎన్నికలలో కూడా ఎన్.డి.ఏ అధికారాన్ని జారిపోనివ్వదన్న అంచనాలతోనే ఉన్నారు. మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామాతో ప్రసిడెంట్ పాలన తథ్యమనిపిస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రంలోని పాలకులు మరింత ఉదారంగా ఉంటే బాగుంటుందని రాజకీయ పరిశీలకులు తలపండిన మేధావులు ఆశిస్తున్నారు. గెలుపు గుర్రాలు చేరాల్సిన చోటుకే చేరుకున్నాయి. కొన్నాళ్లు రాజకీయాలనూ గెలుపు గుర్రాలనూ కట్టేసి ఎన్నికలే ధ్యేయంగా భావించని రీతిలో దేశంలో సామరస్య ధోరణి నెలకొల్పటం అవసరం అని ప్రజలు భావిస్తున్నారు. లోక్‌సభలో, రాజ్యసభలో అంటే పార్లమెంటులో జరుగుతున్న డిబేట్లలో ముష్టి యుద్ధాలే ముఖ్యస్థానాన్ని ఆక్రమించుకుంటున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల వాణిని ప్రతిబింబించే ప్రతినిధుల పాత్ర తృప్తికరంగా ఉంటేనే వారిని ఎన్నుకున్న ప్రజలు సంతోషపడి ఆ ప్రతినిధులను గుర్తించి మరోసారి పార్లమెంట్‌కు పంపటమో, లేని పక్షంలో కాదని వేరే ప్రతినిధులని ఎన్నుకోవటమో చేయగలరు. ఆ అవకాశాన్ని ఇటు పాలకవర్గం అటు ప్రతిపక్షాలూ ఏమాత్రం గుర్తించకుండా వీధిపోరాటాలను, నల్లాల దగ్గర తగాదాలను రెండు సభలలోనూ జ్ఞప్తికి తెచ్చే విధంగా డిబేట్లు నడుపుతున్నారేమో అన్న అనుమానం చాలా మంది విజ్ఞులకు కలుగుతున్నది. పార్లమెంటు సభ్యులుగా ఉన్న పాలకవర్గాన్ని, ప్రతిపక్షాలనూ ఎవర్నీ తప్పుపట్టలేము. రాజకీయ సంస్కృతి ఆ విధంగా రూపుదిద్దుకున్నప్పుడు విజ్ఞత ఉన్న కొద్దిమంది పార్లమెంట్ సభ్యులు మాత్రం ఏం చేయగలరు? 2014లో ప్రధాన మంత్రిగా అధికారంలోకి వచ్చిన మోడీ కొన్ని అద్భుతాలు చేయబట్టే ఇప్పటికీ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారు. రాష్ట్రాలలో ఎన్.డి.ఏను అసెంబ్లీ ఎన్నికలలో గెలిపిస్తున్నారు. అంతర్జాతీయంగా భారతదేశాన్ని ఒక శక్తిగా ఆవిర్భవింపచేసే ప్రయత్నంలో అహర్నిశలూ కృషి చేస్తూనే ఉన్నారు. అయితే వారి శ్రమ అంతా ఏకాభిప్రాయం దిశగా సాగకుండా, తమ కూటమి అధికారంలో ఎల్లకాలమూ ఉండాలన్న రీతిలో సాగుతున్నదా అన్న విమర్శను తిప్పికొట్టే ప్రయత్నాలు చేయకపోవడంవల్ల రాజకీయ పార్టీలు అసహనానికి గురి అవుతున్నాయి. ఇలాంటి సందర్భాలలోనే గడిచిన కాలంలోని ప్రధానమంత్రులు జవహర్‌లాల్ నెహ్రూ, వాజ్‌పాయ్, పివి నర్సింహారావు లాంటి వారు ఎప్పటికప్పుడు పార్లమెంటులో అవకాశం దొరికినప్పుడల్లా అన్ని సమస్యలను సాకల్యంగా చర్చించడానికి సమయం తీసుకొనేవారు. తమ పార్టీకి తిరుగులేని బలంఉన్నా, చిన్నాచితకా ప్రతిపక్షాలనూ, ప్రధాన ప్రతిపక్షాన్ని, సంఖ్యతో, బలంతో నిమిత్తం లేకుండా సద్విమర్శలను, సహేతుకతను, స్వీకరించటమేకాకుండా కావల్సిన నివారణలు అడిగినా, అడగకపోయినా ఇస్తూ అధికారం అంతా ప్రజల కోసం, పాలకులు ఉన్నది ప్రజలను సమదృష్టితో చూస్తూ వారి ప్రగతికి పాటుపడటం కోసమే అన్న స్పష్టమైన సంకేతాలన్నీ, సందేశాన్ని, పార్లమెంటును వేదికగా చేసుకొని ఇచ్చేవారు. కొన్ని సందర్భాలలో ఖండితంగా ఉండటమే కాకుండా ప్రతిపక్షాలను అవసరమైనప్పుడు ఎండకట్టడానికి ఎన్నడూ వెనుకాడకపోయేవారు! అలాంటి వాతావరణం ఇప్పుడు ప్రధానపార్టీ, అధికారంలో ఉన్న ఎన్.డి.ఏ ఎందుకు కల్పించలేకపోతున్నది అన్న ప్రశ్నకు మేధావులూ,



విజ్ఞులు, ప్రజల్లో కూడా జవాబుదొరకక, చర్చల్లో ఎడతెగని రీతిలో నలుగుతున్నది. ఎన్.డి.ఏ ప్రభుత్వం, నాయకులు సబ్‌కావికాస్ లాంటి స్లోగన్లు సమయం దొరికినప్పుడల్లా వినిపిస్తున్నారు. కానీ ఆచరణలో ఆ దృక్పథంతో ముందుకు సాగటం లేదా అన్న అనుమానాన్ని కలిగిస్తున్నారు. అడ్డంగా పెరుగుతున్న ఆ మబ్బుతెరను తొలగించాల్సిన బాధ్యత నిస్సందేహంగా పాలకులదే. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలులేవనెత్తుతున్న విషయాలు, చేస్తున్న సద్విమర్శలకు సహేతుకంగా సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే!చాలా కీలకమైన సంఘటనలు భారతదేశపు వలసదారులను సంకెళ్లతో అమెరికా బహిష్కరించి వారిని సంకెళ్లతో ఆర్మీ విమానాల్లో త్రిప్పి పంపటం ఎంతోమంది భారతీయుల హృదయాలను కలచివేసింది. వారి దేశంలో అది చట్టంకావచ్చు కానీ ఇతర దేశాలతో సరైన సంబంధాలు కొనసాగించడానికి మోడీని ముఖ్య స్నేహితుడిగా భావించే అధ్యక్షుడు ట్రంప్ కొంత సంయమనంతో కనీసం మనదేశంలో వారిని వదిలిపెట్టేటప్పుడయినా సంకెళ్లు లేకుండా చేర్చాల్సిందిపోయి కొత్తగా పదవిలోకి వచ్చానన్న అహంకారంతో అలాంటి రీతిలో ప్రవర్తించినప్పుడు ఆ సమస్య ప్రతిపక్షాలు లేవనెత్తినప్పుడు ఆ సమస్యకు సూటిగా సమాధానం ఇవ్వకుండా దాట వేయడం ఎంతవరకు సబబు? ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో జరిగిన ఘోరమైన తొక్కిసలాట దుర్ఘటనలో ఏదీ సరైన అవగాహనతో కూడిన సమాధానం? ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన చర్చలో మనదేశం సాధిస్తున్న పురోగతి వివరాలు ఎక్కడ? ప్రభుత్వం బాధ్యత తీసుకున్న విధానం ఈ విషయాల్లో దేవాలయం లాంటి పార్లమెంటులో ప్రస్ఫుటంగా ప్రతిబింబించకపోవడం చాలా మందికి అసంతృప్తిని కలిగించిన మాట నిజం! రామ మోహన్ నాయుడు లాంటి కేంద్రమంత్రి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చే తీరు డిబేట్లలో ప్రదర్శించే సంయమనం ముఖ్యంగా కొట్టొచ్చేట్లు కనపడే విషయ పరిజ్ఞానం పోల్చకూడదు కానీ చాలా మంది కేంద్రమంత్రుల్లో కనపడకపోవటం పార్లమెంటు ప్రొసీడింగ్స్ నిశితంగా పరిశీలించే వారికి అసంతృప్తినే మిగులుస్తున్నది. ప్రధాన మంత్రి ఏంచెప్పినా ప్రతిపక్షాలపై విమర్శలు చేసినా, ఘాటుదనం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అందుకే పైచేయి సాధించగలుగుతున్నారు. అయితే కొత్తగా ఎన్నికయిన ప్రియాంక గాంధీ, రాజకీయాల్లోని లోతును అనుభవంలోకి తెచ్చుకుంటున్న రాహుల్ గాంధీ, సుస్తీతో కాలం వెళ్లబుచ్చుతున్న తల్లి సోనియాల మీద వారువేస్తున్న విసుర్లు చాలా మందికి నచ్చకపోవచ్చు. కానీ లోక్‌సభ నాయకుడిగా డిబేట్లలో ఆధిపత్యాన్ని ప్రదర్శించే విధానాన్ని మాత్రం తప్పుపట్టలేదు. సీరియస్‌నెస్‌ను ఆయుధంగా కాకుండా హాస్యాన్ని మాటల్లో జోడిస్తే మరింత రంజుకట్టే అవకాశం ఉంటుందేమో! ప్రతిపక్షాల మీద చేసే విమర్శలు, మాట విరుపులు, అర్థవంతంగా రూపుదిద్దుకొని మరింత గౌరవాన్ని పాలకవర్గానికి దక్కిస్తాయి. అయితే పార్లమెంట్ డిబేట్లల్లో ప్రెసిడెంట్ ద్రౌపది ముర్మును లాగటం ప్రతిపక్షాలతోసహా ఎవరికీ శ్రేయస్కరం కానేకాదు! అన్నిటినీ మించి విదేశాంగ విధానం ఇంకా సమగ్ర స్పష్టత సమకూర్చుకున్నట్లు లేదు. రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయిల్–అమెరికా వలసవాదుల సమస్య పట్ల అవలంబించిన పద్ధతులు మన విదేశాంగ విధానాన్ని సరైనరీతిలో స్పష్టపరచటం లేదని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. ఆ లోటుపాట్ల విమర్శ ఎంతవరకు సమంజసమో పూర్తి అవగాహన లేకుండా అంచనా వేయటం తగదు కానీ మన విదేశాంగ శాఖ విధానాల రూపకల్పనపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాల్సిన ఆవశ్యకతను ఎవరూ కాదనలేరు. దేశంలో సమస్యల మాట అటుంచి సామరస్య ధోరణి కూడా కొరవడటం దురదృష్టకరం.గ్రామాలలో రచ్చబండలు ఎందుకంటే గ్రామపెద్దలు అక్కడ సమావేశమై సమస్యల అవగాహనతో అనునయ వాతావరణంలో సాధ్యమైనంతవరకూ గ్రామ ప్రజల హితవు కోసం ఏకపక్ష ధోరణితో కాకుండా, ఏకగ్రీవంగా పరిష్కారాలు సాధించటానికే! అదే ధోరణి ప్రజల వాణిని ప్రతిబింబించే పార్లమెంటులో ఎందుకు అవలంబించకూడదు. వ్యక్తులు, పార్టీల మధ్య ఉన్న రాజకీయ శత్రుత్వాలకు ప్రజలను బలి చేయకూడదు. ప్రగతిని దూరం చేసుకోకూడదు. ఎన్నికలు ఆయుధంగా ప్రజాస్వామ్య ప్రభుత్వాలను 76 యేళ్ల నుంచి విజయవంతంగా ఏర్పాటు చేసుకుంటున్న మనం, మన రాజకీయ నాయకులు ఈ చిన్న సత్యాన్ని ఎందుకు విస్మరిస్తున్నారు. పట్టువిడుపుల ధోరణి ఎందుకు ప్రదర్శించలేకపోతున్నారు. అందుకే రాజకీయాలను ఎన్నికల వరకే పరిమితం చేయాల్సిన అవసరం పార్టీలకూ పాలకులకూ ఏర్పడింది. ●

# స్మార్ట్ ఆలోచనలతో ఉత్పాదకతకు ఊతం!

బి. మధుపాళి

పన్నెండు ఫిబ్రవరి 1958న ఏర్పడిన జాతీయ ఉత్పాదకత కౌన్సిల్ (నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్)కు గుర్తుగా ప్రతి ఏటా 12 ఫిబ్రవరిన జాతీయ ఉత్పాదకత దినం (నేషనల్ ప్రొడక్టివిటీ డే)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. వ్యక్తి నుంచి బడా పరిశ్రమల వరకు వారివారి ఉత్పాదకతను పెంచి పోషించడానికి అనునిత్యం కావలసిన నాణ్యతపైదృష్టి,ఆరోగ్యకర పోటీతత్వం, క్రియాశీలత, మానవ వనరుల అభివృద్ధి, విలక్షణ ఆవిష్కరణలు లేదా ఇన్నొవేషన్‌లకు ప్రోత్సహించి, పెద్దపీట వేస్తూ సుస్థిర దేశాభివృద్ధికి బాటలు వేయడాన్ని జాతీయ ఉత్పాదకత దినం వేదికలు ఉపయోగపడుతున్నాయి. ఆధునిక డిజిటల్ ఏఐయుగం అందిపుచ్చుకున్న శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సాంప్రదాయ పద్ధతులకు అవసరమైన సవరణలు చేసుకుంటూ ప్రగతి పరుగులు పెట్టించాలనే ఉద్దేశంతో జాతీయ ఉత్పాదకత దినం2025 ఇతివృత్తంగా ఆలోచనల నుంచి ప్రభావితం కావడం స్టార్టప్‌ల్లో పోటీతత్వం పెంచడానికి మేధోసంపత్తి పరిరక్షణ' అనే అంశాన్ని తీసుకున్నారు. జాతీయాభివృద్ధి పరుగులు పెట్టించడానికి మనలో ఉద్భవించిన విలక్షణ ఆలోచనలు, ఆవిష్కరణలను క్షేత్రస్థాయిలో ఆచరణలో పెట్టడం నేటి కనీస అవసరంగా మారిందని ఈ వేదికలు వివరిస్తున్నాయి. ఆర్థికాభివృద్ధి,ఆవిష్కరణలు, పరిశ్రమల్లో ఆరోగ్యకర పోటీతత్వం, దీర్ఘకాలిక విజయాలకు మేధోసంపత్తిని రక్షించుకోవడం, వినూత్న ఆలోచనలకు ఆజ్యంపోయడం లాంటివి సుసాధ్యం చేయడానికి వ్యక్తులు, మేధావులు, విద్యావేత్తలు,పాలసీ మేకర్స్,పరిశ్రమలు కృషి చేయడం అవసరమని ప్రచారం చేయడం కొనసాగుతున్నది. జాతీయ ఉత్పాదకత దినం రోజున అంకురసంస్థలను ప్రోత్సహించడానికి పరిశ్రమల్లో లేదా కంపెనీల్లో కార్యశాలలు,వెబినార్లు, ఆన్‌లైన్ పోటీలు,హాకథాన్లు, కేసుస్టడీస్, సిఎస్ఆర్ చొరవ, ఐపిఆర్ రిజిస్ట్రేషన్లు, అర్హులకు అవార్డులు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఉత్పాదకత అంటే తక్కువసమయంలో ఎక్కువ ఉత్పత్తులు చేయడం మాత్రమేకాదని, మనం స్మార్ట్ ఆలోచనలను ఆచరణలో పెట్టడం, నవ్యఆలోచనలను ఆచరణలో పెట్టడం,భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని నూతన ఆవిష్కరణలకు ఆజ్యంపోయడం కొనసాగాలని గమనించాలి. ఈమార్గంలో ఔత్సాహికులు, విద్యార్థినీ విద్యార్థులు, ఉద్యోగులు, ఆవిష్కర్తలు, సృజనశీల మేధావులు తమతమ పరిధిలో ఉత్పాదకత పెంచడానికి కృషి చేయాలని భావించాలి. నేటి నవ్య ఆలోచనలు, ఆవిష్కరణలను సత్వరమే ఆచరణలో పెడుతూ, నేటి టెక్నాలజీ రేపు అవుట్‌డేట్ అవుతుందని గమనించి తమతమపరిధిలో ఉత్పాదకత పెంచడానికి అందురు కృషిచేస్తే ప్రపంచ దేశాల్లో స్టార్టప్‌ల హబ్‌గా భారతం గుర్తించబడుతుంది. ●

## ప్రజావాక్కు



### రుణయాప్‌లతో పెరుగుతున్న ఆత్మహత్యలు

తెలుగురాష్ట్రాలలో సులభలోన్ యాప్‌ల హవా యథేచ్ఛగా సాగుతోంది. తక్కువవడ్డీ,ఎలాంటి షూరిటీ అవసరం లేకుండా సులభతర విధానంలో క్షణాలలో ఋణాల మంజూరు వంటి కారణాల వలన యువత సులభంగా ఈయాప్‌ల ఉచ్చులో పడిపోతున్నారు. మొబైల్‌ల ద్వారా కనీసం నిబంధనలు, షరతులు చదవకుండా అంగీకారం తెలపడంలోయువత మరీతొందరపాటు ప్రదర్శిస్తున్నారు. దీనినిఅలుసుగా చేసుకొని,ఋణాలను మంజూరు చేశాక, అసలువడ్డీ విధానాన్ని బయటకు తీసుకువచ్చి ఒక రూపాయికి నాలుగింతలు వసూలు చేస్తున్నారు. ఒకవేళ వడ్డీనీ సకాలంలో చెల్లించకపోతే, ఫోన్లుచేసిఅసభ్యకర, విచక్షణా రహిత సంభాషణలతో మనోవేదనకు గురిచేస్తున్నారు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### కఠిన చర్యలు తీసుకోవాలి!

మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూములను ఆక్రమించిన వైనంపై విజిలెన్స్ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకోవాలని నివేదిక ఇచ్చారు. ఒక్క పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా చాలా మందిఅటవీ,ప్రభుత్వ భూములను ఆక్రమించారు. ప్రభుత్వం వద్ద అన్ని వివరాలున్నాయి. ఇంకా పత్రికల్లో పుంఖానుపుంఖాలుగా కథనాలు వస్తున్నాయి. ఉదాహరణకు పల్నాడు జిల్లాలో సరస్వతీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ అటవీ భూములను కైంకర్యం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయలేదు.అలాగే తీర ప్రాంతంలో, కొల్లేరు సరస్సులో భూములను ఆక్రమించి చేపల చెరువులుగా మార్చిన వైనాలు వెలుగు చూస్తున్నాయి.

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### బస్సులు నడపాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణ బార్డర్ జిల్లాలో ఉన్న బస్సులను నడపాలి. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పట్టణాల నుంచి హైదరాబాద్‌కు బస్సులు నడుపుతున్నారు. బార్డర్ జిల్లాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లోని పలు పట్టణాలతో వైద్యసేవలు, ఇతర కార్యకలాపాలకొరకు ఆధారపడాల్సి వస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ వారు బస్సులు నడిపితే చాలా బాగుంటుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### దద్దరిల్లిన దండకారణ్యం

దద్దరిల్లిన దండకారణ్యంమరో దహనకాండగా మారి31 మంది మావోయిస్టులు హతమయ్యారనే వార్త హృదయాన్ని కలచివేసింది.వీరు అడవుల బాటపట్టి తుపాకులను చేతబట్టి సాధించేదేమిటి. వారనుకుంటున్న రాజ్యం రాదు. దశాబ్దాలుగా వారు పోరాటంలో అసువులుబాస్తున్నారు. కొత్తవారు చేరుతున్నారు. ఎదురుదాడిలో చనిపోతున్నారు.దీనికి అంతం లేకుండా పోతున్నది. గడిచిన నలభైరోజులలో సుమారు80మంది మావోయిస్టులు మరణించారన్న వార్తకన్నవారికి కడుపుకోతగా మిగిలిపోతుంది.ఎన్కౌంటర్లలోరక్షకభటులుకూడా హతులవుతున్నారు. నక్సలైట్లనబడే మావోయిస్టులను జనజీవన స్రవంతిలోకి రమ్మని ప్రభుత్వాలు పదేపదే విజ్ఞప్తి చేస్తున్నా వచ్చేదెంతమంది? వయసు మీదపడినవారో,అనారోగ్యం పాలైన వారో వచ్చి లొంగిపోతున్నారు. మావోయిస్టులు కూడా మనలాంటి మానవులే.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### వారిని చూసైనా నేర్చుకోండి

తెలంగాణలో ఏదైనా పథకానికి అంకురార్పణ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నోటనుండి ఒక మాటరావడం బిఆర్ఎస్, బిజెపి నాయకులు రేవంత్‌రెడ్డిపై ఒంటికాలుపై లేవటం జరుగుతోంది. ప్రభుత్వం పని చేయడం, పథకాలు ప్రారంభించడమే తప్పు అన్నట్టుగా వారు మాట్లాడుతున్నారు. అసలు పథకం ఏమిటి? ఎలా ఉంది? ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుంది అని ఆలోచించకుండా విమర్శిస్తున్నారు. అలాఅని అందరు ఇలా లేరు. బిజెపి సీనియర్ నాయకుడు మాజీ కేంద్ర మంత్రి విద్యాసాగర్‌రావు హైడ్రా ఏర్పాటు, మూసీ ప్రక్షాళన కోసం చర్యలు చేపట్టడం మంచిదేనని ముఖ్యమంత్రి ప్రశంసించారు.ఎవరైనా గాని మంచి పనులు చేస్తుంటే మెచ్చుకోవటం, ప్రోత్సహించడం ఉత్తమ సంస్కారం అనిపించుకుంటుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఆప్ అస్తిత్వాన్ని నిలబెట్టుకోవాలి

ఆప్ ఓటమికి కారణాలు ఏమిటి?చీపురు పట్టి అవినీతిని ఊడ్చేస్తాం అని ప్రకటించినప్పుడు సామాన్య మధ్యతరగతి ప్రజలు నమ్మినారు. వారు కొంత ఆశాభావాన్ని వ్యక్తం చేసినారు. కానీ కాలం గడుస్తున్నా కొద్దీవ్యక్తి కేంద్ర రాజకీయాలు పెరిగిపోవడం స్వయంగా కేజ్రీవాల్ మద్యం కుంభకోణంలో చిక్కుకోవడం స్వాతి మాలివాల్ ఉదంతం తో ఆప్ ప్రతిష్ట దిగజారిపోయింది. ఆప్ పార్టీగాఅస్తిత్వంను నిలబెట్టుకోవడానికిప్రయత్నం చేయాలి.

-భారత అవినాష్,జనగామ

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కొనసాగుతున్న విశాఖ ఉక్కు ఉద్యమం

రామ కిష్టయ్య సంగన భట్ల

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్దఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు సిద్ధమైన నేపథ్యంలో,కేంద్రప్రభుత్వ వైఖరికి, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి తెర లేచి నాలుగేళ్లు అయింది. విశాఖ పట్టణంలో ఉక్కు పరిశ్రమ కోసం జరిగిన ఉద్యమం. ఈ ఉద్యమాన్ని తెన్నేటి విశ్వనాథం నాయకుడై ముందుండి నడిపించారు. తాటికొండ ఎమ్మెల్యే టి.అమృత రావు, ప్రత్తి శేషయ్య లాంటి నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా 32మంది ప్రాణాలర్పించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ తెన్నేటి విశ్వనాధం నడిపిన ఉద్యమ ఫలితంగా, నాటి దేశ ప్రధాని ఇందిరాగాంధీ 1970 ఏప్రిల్ 10 విశాఖ పట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పనున్నట్లు పార్లమెంటులో ప్రకటించింది. కర్మాగారం కోసం కురుపాం జమీందారులు 6000ఎకరాలను 1970లో దానం చేసారు. 1970 జూన్‌లో ఏర్పాటు చేసిన స్థల పరిశీలన కమిటీతో కర్మాగారపు ప్రణాళికలు మొదలయ్యాయి. 1971 జనవరి 20న ఇందిరాగాంధీ చేత కర్మాగారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. 26వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి 10వేల కోట్ల రూపాయలతో 20ఎకరాల భూమినిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించింది. 1977లో నిర్మాణం మొదలైంది. 1979లో రష్యాతో ఒప్పందం కుదుర్చుకున్నారు. రూ.3897.28 కోట్ల అంచనాతో 3.4 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కర్మాగార నిర్మాణం ప్రారంభించారు. కానీ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురుకావడం, ప్రభుత్వాలు మారడం వలన ఇది పూర్తవడానికి 20 ఏళ్లు పట్టింది. పూర్వ సంయుక్త రష్యా సహకారంతో నివేదికలో అనేక మార్పులు చేర్పులు జరిగాయి. నాటి సీఎం బ్రహ్మానంద రెడ్డికృషికి 1980లో ఇందిరాగాంధీ చొరవతోడై, ఫలితంగా 80 నుండి 1983 వరకు విశాఖ ఉక్కు కర్మాగారం వేగం పుంజుకుంది. రష్యాతో సాంకేతిక ఒప్పందం చేశారు. 1980 నవంబరులో దస్తూర్ కో సమగ్ర నివేదిక సమర్పించింది. కోక్ ఒవెన్, సెగ కొలిమి, సింటర్ ప్లాంట్ల రూపకల్పనకై పూర్వపు రష్యా దేశంతో 1981 ఫిబ్రవరిలో ఒప్పందం కుదిరింది. 1982 జనవరిలో సెగ కొలిమి నిర్మాణానికి, ఉద్యోగస్తుల పట్టణానికి శంకుస్థాపన జరిగింది. 1982 ఫిబ్రవరిలో రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ ఏర్పడింది. ఏప్రిల్ నెలలో వైజాగ్ స్టీల్, భారతీయ ఉక్కు సంస్థ నుండి విడివడిగా గుర్తింపు పొందినది. వైజాగ్ స్టీల్‌గా ప్రసిద్ధమైన విశాఖ ఉక్కు కర్మాగారం భారతదేశంలోని అత్యాధునికమైన ప్రభుత్వరంగ ఉక్కు తయారీదారు. ఇది, విశాఖ పట్టణం నగరానికి దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో, జర్మనీ, సోవియట్ రష్యాల సాంకేతిక సహకారంతో నిర్మించబడింది. 1987డిసెంబరు నాటికి కర్మాగారం నిర్మాణం పూర్తయ్యింది. 1990 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభమైంది.అప్పటికి



నిర్మాణ వ్యయం రూ.9 వేలకోట్లకు చేరుకుంది. 1992 ఆగస్టు 8న అప్పటి ప్రధాని పి.వి. నరసింహా రావు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతికి అంకితం చేశారు. మొదట్లో ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మొదటగా నిలిచింది. 1994లో మొదటి సారిగా రూ.50 కోట్ల నికరలాభాలను ఆర్జించింది. కానీ కర్మాగారం నిర్మాణం కోసం నిధులు లేకపోవడంతో ఇతరసంస్థలపై ఆధార పడటంతో 1998–2000 సం॥లో ఖాయిలా పరిశ్రమగా మిగిలింది. ఈ సందర్భంగా ఉక్కు కార్మిక సంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఉక్కు వడ్డీలను ఈక్విటీగా మార్చడం జరిగింది. ఆ తర్వాత ఉక్కుఉత్పత్తిలో అగ్రగామిగా ఉంటూ ప్రపంచ శ్రేణి ఉక్కు కర్మాగారంగా నిలబడింది. కర్మాగారం ఉత్పత్తులు మన్నిక కలిగినవిగా దేశవిదేశాలలో పేరుగన్నవి. సంస్థ రాబడిలో 80 శాతం,జపాన్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, దుబాయ్, సింగపూర్, ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికా దేశాలకు చేయబడుతున్న ఎగు మతుల ద్వారానే వస్తున్నది. 33వేల ఎకరాలలో విస్తరించి ఉన్న వైజాగ్ స్టీల్, భారత దేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం. 3.6ఎం.టిగా ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.3ఎం.టికి పెంచే రూ. 8,692 కోట్ల విస్తరణ ప్రాజెక్టును నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి పాలనలో దాని ఉత్పత్తి సామర్థ్యం పెంచారు. 2010 నవంబరు 10న నవరత్న హోదాపొందినది. కర్మాగారం విస్తరించి ఉన్నప్రాంతం, భారతదేశం, ఆసియా మైనర్‌లలోనే అతిపెద్దది. సంవత్సరానికి 21మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్నప్పటికీ, విశాఖ పట్నం స్టీల్‌ప్లాంట్ ముడి పదార్థాలకొరత, కొవిడ్ 19 మహమ్మారి,మార్కెట్ తిరోగమన కారణాల వల్ల 7.3మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి తగ్గింది. విశాఖస్టీల్ ప్లాంట్‌కు స్వంత ఇనుప ఖనిజం గనులు లేకపోవడంవల్ల ఏటావిశాఖ స్టీల్ సుమారు మూడు వేల కోట్లు ఇనుప ఖనిజం కోసం అదనంగా ఖర్చుచేస్తున్నది. టాటాస్టీల్, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిందాల్ స్టీల్, ఇతర ప్లాంట్లకు స్వీయ ముడి సరుకు సమకూర్పులేకుండా, నేషనల్ మినరల్ కార్పొరేషన్ నిర్వహణలో బైలాదిలా గనులు, ఆస్ట్రియా నుండి ముడి బొగ్గుసరఫరాపై విశాఖ ప్లాంట్ ఆధారపడి ఉండడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయి. ఇలా మరో రెండేళ్ల పాటు నష్టాలు రావడం తథ్యమనే భావనతో, కేంద్రం ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీమాంధ్ర, తెలంగాణకు చెందిన నేతలు పోరాటాలు, కొందరి ప్రాణత్యాగంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు సంస్థ నేడు ప్రైవేటుపరం కావడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. 'విశాఖ ఉక్కు ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కు అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తోంది. వైజాగ్ స్టీల్‌ను ప్రైవేటీకరణ చేయవద్దంటూ అధికార వైఎస్ఆర్సీపీతో పాటు టీడీపీ, వామపక్షాలు గళమెత్తాయి. విశాఖస్టీలు కర్మాగారాన్ని అమ్మాలనే కేంద్ర ప్రభు త్వం ప్రయత్నాలను మూడేళ్ల కాలంగా ఎదిరిస్తూనే ఉన్నారు. నిరసన గళాలు ప్రకటిస్తూనే ఉన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం పేరిట అన్ని ప్రాంతాలలో అఖిల పక్ష సమావేశాలు, కోటిసంతకాల సేకరణ ఉద్యమాల లాంటివి నానాటికీ ఉధృతం అవుతున్నాయి. విశాఖఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం పురుడు పోసుకుని, ఫిబ్రవరి 12వ తేదీనాటికి నాలుగేళ్ళు పూర్తయింది. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయం వాపసు తీసుకోవాలని, తీసుకునే వరకూ దీర్ఘకాలిక పోరాటం కొనసాగుతుందని ఆందోళన కారులు స్పష్టం చేస్తున్నారు. ●

## జీపీఐ పొగాకు రైతుల ఆత్మీయ సదస్సు

**- పాల్గొన్న మోడి ఎంటర్‌ప్రైజెస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బినా మోడీ**

**ముండ్లమూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



ఇండియాలోని ప్రముఖ సంస్థలలో ఒకటైన మోడి ఎంటర్‌ప్రైజెస్ చైర్ పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బినా మోడీ తమ కంపెనీ బృందంతో కలిసి స్థానిక ముండ్లమూరు మండలంలోని చిన్న ఉల్లగల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన జీపీఐ పొగాకు రైతుల ఆత్మీయ సదస్సులో పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కంపెనీ అభివృద్ధిలో రైతు భాగస్వామ్యం చాలా ముఖ్యమైనదని కొనియాడారు. అదే విధంగా మహిళా రైతుల సాధికారిత కావాల్సిన సహాయ సహకారాలు అందించడానికి జీపీఐ యాజమాన్యం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులకు కావాల్సిన యాంత్రిక పనిముట్లను అందజేశారు. తదుపరి దర్శి వ్యవసాయ మార్కెట్





యార్డు ప్రాంగణంలో జీపీఐ అభివృద్ధి చేసిన జీవ వైవిధ్య కేంద్రం సందర్శించారు. చివరగా చందలూరు గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో పిల్లలతో మమేకమై పాఠశాల అభివృద్ధికి కావాల్సిన అన్ని సదుపాయాలను తక్షణమే అందిస్తామని యాజమాన్యానికి తెలియజేశారు. పిల్లలందరూ మంచిగా చదువుకుంటూ, ముఖ్యంగా బాలికలందరూ ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీపీఐ కంపెనీ సీఈఓ శరత్ అగర్వాల్, సీఓఓ సిద్దార్ధ చావ్లా, ఎస్‌వీపీ డీఎస్ జితేంద్ర కుమార్, జీఎం ఎం.ప్రభాకరరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఫేస్ ఇంజనీరింగ్ కాలేజీలో "అడ్వాన్సెస్ ఇన్ ఎలక్ట్రికల్ పవర్ జెనరేషన్" మీద గెస్ట్ లెక్చర్

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



" అడ్వాన్సెస్ ఇన్ ఎలక్ట్రికల్ పవర్ జెనరేషన్ " మీద స్థానిక ఫేస్ ఇంజనీరింగ్ కాలేజీలో త్రిపుల్ ఈ చదువుతున్న విద్యార్థులకు గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బెంగుళూరు హెచ్.సి.యల్ టెక్నాలజీస్ లో సాఫ్ట్ వేర్ ఇంజినీరుగా పని చేస్తున్న నాగసాయి రామనాధం హాజరయ్యారు. ఆయన తన ప్రసంగంలో మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తి రంగంలో జరుగుతున్న తాజా పురోగమనాలు విద్యుత్ ఉత్పత్తిని మరింత శుభ్రంగా, సమర్ధవంతంగా మరియు స్థిరంగా మార్చేలా సహాయపడుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్. మద్దిశెట్టి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ ఇటువంటి గెస్ట్ లెక్చర్స్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని మరియు అవగాహన పెంపొందించు కోవచ్చానివివరించారు. అదే విధంగా కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్. జి.వి.కె.మూర్తి మాట్లాడుతూ ప్రస్తుత కాలానికి అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి రంగంలో ఎన్నో మార్పులొచ్చాయని వాటి పట్ల అగాహన కలిగియుండాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్మెంట్ మద్దిశెట్టి కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపుల్ ఈ విభాగాధిపతి బి. నాగరాజు, కో కన్వెనర్ డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి, కోఆర్డినేటర్ అహరోన్ లూథర్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిసిటీ బోర్డు ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీని ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం ప్రకాశం జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వరులను సన్మానించి అసోసియేషన్ దయనందిని క్యాలెండరును బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలైన పి.యుం సూర్యగర్, పి.యుం కుసుమ్ మీద ప్రజలకు పూర్తిస్థాయి అవగాహనా వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ కె. అంజిరెడ్డి, బ్రాంచ్ ట్రెజరర్ కె.వి. పాండు రంగారావు, ఎస్టాబ్లిషమెంట్ సెక్రటరీ యుమ్. దామోదర్, పి. శ్రీనివాసులు, జి. వినయ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఘంటసాలకు నివాళులర్పించిన సీఐ సుబ్బారావు

**చీమకుర్తి, ప్రభాతవార్త**



గాన గంధర్వుడుగా తెలుగు ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు చిరస్మరణీయుడని చీమకుర్తి సీఐ సుబ్బారావు కొనియాడారు. ఘంటసాల వర్ధంతిని పురస్కరించుకొని చీమకుర్తి పోలీస్ స్టేషన్ వద్ద ఘంటసాల వద్ద, అభయ కళారాధన సాంస్కృతిక, సాహిత్య సేవా సంస్థ అధ్యక్షులు మద్దాలి మాధవరావు అధ్యక్షతన మంగళవారం వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐ సుబ్బారావు గంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, ఆటలు, కళల పట్ల ప్రతిభ చూపుతూ ఉన్నతంగా ఎదగాలని కోరారు. విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించిన పాటల పోటీలలో విజేతలైన మోహన్, ప్రత్యూష, రేష్మ,వరుణ్ జ్యోతి,వేద వైష్ణవి,నిహారిక,వర్షిని,మహిత లకు ఈ విగ్రహం వద్దనే బహుమతులు అందించారు. సంస్థ అధ్యక్షులు మద్దాలి, వేద పండితులు గూడ కామేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్‌కు బానిసై జీవితాన్ని కోల్పోవద్దు - డీఎస్పీ

**కనిగిరి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



కనిగిరి మోడల్ స్కూల్‌కి మానవత సంస్థ ఆధ్వర్యంలో డీఎస్పీ ఈశ్వర్ సాయి చేతుల మీదుగా ప్రింటర్‌ను వైస్ ప్రిన్సిపాల్ రమణయ్యకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి విజేత కాలేజీ కరస్పాండెంట్, మానవత సంస్థ ఉపాధ్యక్షులు పసుపులేటి అరుణోదర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు సెల్‌ఫోన్లకు అలవాటు పడి వారి జీవితాన్ని కోల్పోతున్నారని , రాబోయే కాలానికి విద్యార్థులు మార్గదర్శకులుగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ రమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహిస్తున్న మానవతా సంస్థకి ఈ కార్యక్రమానికి విచ్చేసిన డీఎస్పీ ఈశ్వర్ సాయికి ధన్యవాదాలు తెలిపారు. మోడల్ స్కూల్ హాస్టల్ కనిగిరికి దూరంగా ఉన్నందున పోలీసు వారు రాత్రివేళలా ఒక కానిస్టేబుల్‌ను అడగగా వారు స్పందించి ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం మోడల్ స్కూల్ చైర్మన్ పందిటి మోహన్ డీఎస్పీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సీ జాతీయ కో కన్వీనర్ గుత్తి శ్రీధర్, మానవతా చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు, అధ్యక్షులు తానిగుండాల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి ఆదిచర్ల వెంకటేశ్వర్లు, జాయింట్ డైరెక్టర్ కోమటిగుంట్ల బాబురావు, శ్రీనివాసరావు, నీలిశెట్టి గురవయ్య, తులసి, కానిస్టేబుల్ నాయక్, హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం
వార్త
తెలుగు జాతీయ దినపత్రిక



## మాజీ సీఎం వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చింతలచెరువు

**కనిగిరి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



మాజీ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, కనిగిరి నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి మంగళవారం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి సంబంధించిన ముఖ్యమైన విషయాలపై నేతలు చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధి, కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు, పార్టీ భవిష్యత్తు కార్యచరణపై జగన్‌కి వివరించారు. ఈ సమావేశం పార్టీ వర్గాల్లో ఆసక్తి రేకెత్తించింది. కనిగిరి నియోజకవర్గ రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం.

## భూముల రీసర్వేను లోపాలు లేకుండా

# పగడ్బందీగా నిర్వహించాలి

*- జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా*



**సంతనూతలపాడు, ప్రభాతవార్త**

భూములు రీ సర్వేలో ఎటువంటి లోపాలు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. సంతనూతలపాడు మండలం ఎం వేములపాడు గ్రామ సచివాలయం పరిధిలో గొర్ల మిట్ట గ్రామంలో జరుగుచున్న రీ సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి మాట్లాడారు. గొర్ల మిట్ట గ్రామంలో గత నెల 20వ తేదీన రిసర్వేను ప్రారంభించారు నేటి వరకు 418 ఎకరాలు లలో ఈ రీసర్వే ప్రక్రియను సర్వే శాఖ పూర్తిచేశారు. విలేజ్ బౌండరీ కూడా ఏర్పాటు చేశామని, ప్రభుత్వ భూములు సర్వే 50 శాతం పూర్తి అయినట్లు సంతనూతలపాడు తహసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మి కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వివరించారు. వేములపాడు సచివాలయం పరిధిలో 3207 ఎకరాల భూములు ఉన్నట్లు తెలిపారు. మంగళవారం నాడు 30 ఎకరాలకు సంబంధించి రీ సర్వేను సర్వే శాఖ ప్రారంభించారు. నేడు ఎంత మంది రైతులు భూములకు సంబంధించి సర్వే ను ప్రారంభిం చారని, ఎన్ని టీములు సర్వే ప్రక్రియను నిర్వహిస్తున్నారని కలెక్టర్ ఈ సందర్భంగా తాహసిల్దార్ ఆదిలక్ష్మిని ప్రశ్నించారు. ఏడుగురు రైతులకు సంబంధించి 30 ఎకరాలను నేడు సర్వే చేస్తున్నారని తెలిపారు. సర్వే చేసిన ఇద్దరు రైతులకు కలెక్టర్ ఒంగోలు ఆర్డీవో కే లక్ష్మీ ప్రసన్న ద్వారా స్వయంగా ఫోన్ చేయించారు. ఇందుకు రైతులు తమకు నోటీసులు ఇచ్చి తమ సమక్షంలోనే రీ సర్వే నిర్వహిస్తున్నారని ఆర్డీవో కు వివరించారు. రీ సర్వేకు సంబంధించి ఐదు టీములకు గాను ఒక్క టీమ్ మాత్రమే సర్వే నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తించారు. మిగిలిన నాలుగు టీములు బృందానికి షో కాజు నోటీసులు జారీ చేయాలని జిల్లా సర్వే శాఖ ఏడి గౌస్‌బాషాను కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. భూముల రికార్డులకు సంబంధించి ఆన్లైన్ వెబ్ సైట్ ను కలెక్టర్ పరిశీలించారు. భూముల మ్యుటేషన్‌కు సంబంధించి నిబంధనలు



ఉల్లంఘించరాదని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. తదుపరి రైతులతో కలెక్టర్ తమిమ్ అన్సారియా మాట్లాడారు. తదుపరి వేములపాడు సచివాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. రెవెన్యూ కార్యాలయంలో రికార్డులను పరిశీలించిన కలెక్టర్. రీ సర్వే ప్రక్రియ పరిశీలన తదుపరి సంతనూతలపాడు లో రెవెన్యూ కార్యాలయాన్ని కలెక్టర్ తమీమ్ అన్సారియా తనిఖీ చేశారు. జిల్లా నుండి వచ్చిన స్పందన అర్జీలను, రిసర్వే గ్రామ సభల అర్జీలను కలెక్టర్ తనిఖీ చేశారు. పెండింగ్ లేకుండా దీన్ని వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఓ కే లక్ష్మీ ప్రసన్న, జిల్లా సర్వే శాఖ ఏడి ఎస్.కె గౌస్ బాషా, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రమణ, సంతనూతలపాడు తహసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, మండల ఇన్చార్జి సర్వేయర్ ఏ ప్రవీణ్ కుమార్, విఆర్ఓ ఎం శ్రీనివాసులు, సర్వేయర్లు సంధ్యారాణి, బ్రహ్మేంద్ర, ఖదీర్, బ్రహ్మయ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### రీ సర్వే పై లబోదిబో మంటున్న సర్వేయర్లు

కాగా రీ సర్వేకు సంబంధించి నోటీసులతో సహా అన్ని తామే రైతులకు ఇచ్చి పనిచేయవలసి వస్తున్నదని పలువురు సచివాలయల సర్వేయర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే పంటలు సీజను కావడంతో రైతులు తగుమేరకు స్పందించడం లేదని వారు వాపోతున్నారు. గ్రామాల్లో రీ సర్వే అన్ని తామే అన్నట్టుగా పనిచేయవలసి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు సహకారం అందరి నుండి తక్కువగా ఉన్నట్టు వారు వాపోతున్నారు.


# 6ఏ కేసులా.. ఏం పర్వాలేదు..!

*- పలుమార్లు దొరికినా మారని అక్రమార్కుల తీరు*

*- అధికారుల ఉదాసీన వైఖరి*

**ఒంగోలు, ప్రభాతవార్త**

బియ్యం దందాకు అలవాటు పడిన వ్యాపారులు అధికారుల కేసులకు ఏ మాత్రం భయపడటం లేదు. పేదలకు పంపిణీ చేస్తున్న బియ్యాన్ని కొందరు నల్లబజారుకు తరలిస్తూ భారీగా అర్జిస్తున్నారు. సనాయాసంగా డబ్బు వస్తుండటం, కఠిన చర్యలు లేకపోవడంతో దానినే అలవాటుగా మార్చుకున్న అక్రమార్కులు తమ పద్దతి మార్చుకోవడం లేదు. జిల్లాలో రేషన్ దుకాణాలు 1392ఉన్నాయి. రేషన్ కార్డు దారులు 676160 మంది ఉన్నారు. పంపిణీ రేషన్ సంచార వాహనాలు 336 ఉన్నాయి. జిల్లాకు నెల వచ్చే సరికి పంపిణీ చేసేందుకు 9500 టన్నులు బియ్యం సరఫరా అవుతున్నాయి. ఇలా పేదలకు సరఫరా చేస్తున్న బియ్యంతో రెండంతలు పక్కదారి పట్టడం విస్తూగొలిపిస్తుంది. అన్ని స్థాయిలో అధికారులకు, నిఘా విభాగాలకు ఇది తెలిసిన విషయమే అయిన కేసు మాత్రం నామమాత్రంగానే నమోదు అవుతున్నాయి. అధికారులు 6ఏ కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. కొంత మంది అధికారులకు నెలవారి మామూళ్లు అందడంతోనే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. అధికారి స్థాయిని బట్టి నెలకు ఒక్కో అధికారికి రూ.2వేలు, రూ.2500లు, రూ.1500లు వంతున రేషన్ దుకాణదారులు అందిస్తున్నట్లు సమాచారం. దాంతో అక్రమార్కులకు 6ఏ కేసులన్నా, అధికారులన్నా లెక్కకూడా లేదు. జిల్లాలో నిఘా పెంచి అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు ఫిర్యాదులు చేసినప్పటికి పౌరసరఫరా శాఖ అధికారులలో చలనం కూడా రావడం లేదని వారు వాపోతున్నారు. సీజ్ చేసిన బియ్యం, వేలం జిల్లాలో వివిధ 6ఏ కేసుల్లో వేలాది టన్నుల పీడీఎస్ బియాన్ని ఎంఎల్ఎస్ పాయింట్లలో నిల్వ ఉంచారు. ఇటీవల వాటిని కేజీ రూ.20లు చొప్పున వేలం వేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సంతనూతలపాడులో ఓ వ్యాపారి పీడీఎస్ బియ్యం తరలింపులో పట్టుబడ్డాడు. అయినా అధికారులకు, కేసులకు భయపడకుండా అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.



నాగులుప్పలపాడు మండలంలో రెండు వర్గాల వారు పోటీలు పడి పీడీఎస్ బియ్యాన్ని నిల్వలు ఉంచారు. ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో అధికారులు నిల్వ కేంద్రాలను తనిఖీ చేసి తూతూ మంత్రంగా కేసులు నమోదు చేశారు. ఒంగోలులో ఒక వ్యాపారి బియ్యం అక్రమంగా తరలిస్తూ అధికారులకు పట్టుబడిన ఏ మాత్రం తగ్గడం లేదు. కేసులు నమోదు చేసినా సునాయాసంగా సొమ్ము ఇస్తుండటంతో అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. జిల్లాలో డీలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారని, పలు చోట్ల బియ్యం ఇవ్వకుండా బియ్యం తీసుకోవడానికి వాహనం దగ్గరకు వచ్చిన వారిని ఈనెల సరుకు రాలేదు, కొందరికే వచ్చింది వచ్చే నెల ఇస్తాం తీసుకోండి అని సమాధానం చెప్తున్నట్లు సమాచారం. జిల్లాలోని పలు ప్రాంతాల్లో అక్రమ రేషన్ బియ్యం వ్యాపారానికి రాజకీయ నాయకుల అండదండలు ఉండటంతో డీలర్లు రెచ్చిపోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రేషన్ మాఫియాను తగ్గించాలని జిల్లా కలెక్టర్‌ను ప్రజలు కోరుతున్నారు.

## ఏపీలో మద్యం ప్రియులకు షాక్..!

- భారీగా పెరిగిన మద్యం ధరలు
- ఒకే సారి ఇంత పెంచారేమిటి..?

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్‌లో మద్యం ప్రియులకు కూటమి ప్రభుత్వం షాకిచ్చింది. ఏపీలో మద్యం ధరలను 15శాతం పెంచుతూ ఎక్సైజ్ శాఖ నిర్ణయం తీసుకుంది. క్యాబినెట్ నిర్ణయం మేరకు మద్యం ధరల పెంపుపై ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది.ఈ మేరకు మంగళవారం నుంచి కొత్త మద్యం ధరల అమ్మకానికి ఆదేశాలు జారీ చేశారు. బీర్లు రూ99లకు ప్రస్తుతం అమ్ముతున్న క్వాటర్‌పై తప్ప మిగిలిన లిక్కర్ ధరలు భారీగా పెరిగాయి. ఏపీలో మద్యం అమ్మకాలపై మార్జిన్‌ను ప్రభుత్వం ఇటీవల 5నుంచి 20శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. దీంతో అన్ని కేటగిరిలలో 10శాతం ధరలు పెంచుతూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ ప్రభుత్వం అక్టోబర్‌లో మద్యం పాలసీ తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి క్రమంగా తెలంగాణ బోర్డర్ షాపులపై ఎఫెక్ట్ పడింది. ఏపీలో బ్రాండెడ్ మద్యం అందుబాటులోకి రావడం, తెలంగాణాతో పోలిస్తే ధరల్లో కూడా పెద్దగా తేడా లేకపోవడం, కొన్ని బ్రాండ్లు మనకంటే అక్కడే తక్కువ ధరలకు దొరుకుతుండటంతో ఏపీ, తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న తెలంగాణ వైన్స్‌లో సేల్స్‌లు తగ్గిపోయాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధికంగా అమ్ముడు పోయే బ్రాంది క్వాటర్ బాటిల్ రూ.130 ఉండగా, ఇదేబ్రాండ్ ఏపీలో రూ.120లకు అమ్ముతున్నారు. ఇక చీఫ్ నిక్కర్‌ను రూ.99లకే క్వాటర్ బాటిల్‌ను అందుబాటులోకి తెచ్చారు. దీంతో గత ఏడాది వరకు ఎప్పుడు జాతరను తలపించేలా ఉండే ఎర్రుపాలెం వైన్‌షాపు దగ్గర ప్రస్తుతం భాగా తగ్గిపోయిందని ఎక్సైజ్ ఆఫీసర్లే చెప్తున్నారు. ఏపీప్రభుత్వం తాజాగా మద్యంధరల పెంపు నిర్ణయం తీసుకోవడంతో తెలంగాణ బార్డర్ షాపుల్లో మద్యం అమ్మకాలు జోరందుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తిచేసేలా కృషిచేయాలి



- నేరాల కట్టడి, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి
- మిస్సింగ్ కేసుల్లో ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి అధునాతన సాంకేతిక ఉపయోగించి ట్రేస్ చేయాలి
- పోలీసు సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని,సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోని ప్రజలకు మెరుగైన సేవలందించాలి
- జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

8

## యాచవరం ప్రాథమిక

# ఆరోగ్య కేంద్రంలో వైద్యులు కరువు..!

**అర్ధవీడు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

*- జిల్లాలోని ఉన్నతాధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు వారికే తెలియాలి..*



మండలంలోని యాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యులు కరువై ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. వైద్యురాలు ఎక్కడికి వెళ్లారు అని వైద్యశాల సిబ్బందిని రోగులు అడిగితే ఫీల్డ్‌కి వెళ్లారు సెలవుల్లో ఉన్నారు అని పొంతన లేని సమాధానాలు చెప్తున్నారు. వైద్యశాలపై పర్యవేక్షించాల్సిన అధికారులు ఆమెపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు అర్థం కాక ప్రజలు సతమతమవుతున్నారు. యాచవరం గ్రామం చాలా వెనుకబడినప్పటికి అక్కడ వైద్యం అందక కంభంలోని ప్రభుత్వ వైద్యశాలకు నిత్యం అక్కడి ప్రజలు తరలిపోతూ ఉంటారు. అక్కడికి వెళ్తే వైద్యులు ఉండవరు కదా వెళ్లిన దండగే అని ప్రజలు మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. వైద్యశాలలోని వైద్యురాలు లక్ష్మీ దివ్యపై జిల్లాలోని ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు ఇప్పటికీ ప్రజలకు అర్థం కాదు, వైద్యశాలలో రిజిస్టర్‌లో మాత్రం డ్యూటీకి వచ్చినట్లు సంతకం చేసి అదే రిజిస్టర్‌లో మాత్రం డ్యూటీకి వచ్చినట్లు సంతకం చేసి అదే రిజిస్టర్లు బీరువాలో పెట్టి తాళం వేసుకొని వెళ్లిపోతుంది అంటే ఆమె ఏ రకంగా విధులు నిర్వర్తిస్తుందో అధికారులు గుర్తించారు. ఎవరైనా మీడియా వాళ్ళు అక్కడికి వెళ్తే నేను ఇక్కడి నుంచి బదిలీ అయి వెళ్లిపోతున్నాను అని చెప్పటం గమనార్హం. వైద్యశాలలో ప్రభుత్వం ఈ వైద్యశాలకు మాత్రమే బదిలీలు పెట్టారా అని మీడియా ప్రతినిధుల సైతం చర్చించుకుంటున్నారు. ప్రజల పన్నుతో జీతం తీసుకుంటున్నటువంటి ఈ ప్రభుత్వ వైద్యురాలు కనీసం ప్రజలకు ఒక్క సారైనా అందుబాటులో ఉండటం లేదు. ఇటువంటి వైద్యురాలిపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని పలువురు అధికారులను విమర్శిస్తున్నారు. వైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో లేక నర్సులు ద్వారా చికిత్స అందజేస్తే వారికి తెలియక వారికి వచ్చిన వైద్యం చేసినప్పటికి రెండు రోజుల క్రితం అర్ధవీడు ప్రభుత్వ వైద్యశాలలో ఒక నిండు గర్భిణీ మృతి చెందిన సంఘటన విధితమే. అక్కడ విధులు ఎందుకు నిర్వర్తించరు వాళ్లను అడిగేవాళ్లు ఎవరు లేరా ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి వైద్యశాలలో డాక్టర్ లక్ష్మీదివ్య సక్రమంగా విధులకు హాజరై ప్రజలకు సేవ చేయాల్సిందిగా అట్టి పరిస్థితులను ఆమెపై తీసుకుని వచ్చి సక్రమంగా విధులు నిర్వర్తించాలని యాచవరం ప్రజలు కోరుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వైద్యశాఖపై 37శాతం మాత్రమే ఉద్యోగులు సరైన సమయాన విధులకు హాజరవుతారని మిగతా 63శాతం మంది విధులకు సక్రమంగా హాజరు కారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక మీడియా సమావేశంలో తెలిపారు. యాచవరం వైద్యురాలు లక్ష్మీ దివ్య లాంటి వైద్యులు ఉంటే శాఖకు మచ్చ తప్పదు అని విధులకు సక్రమంగా హాజరయ్యే వైద్యులు మనోవేదన చెందుతున్నారు. ఆమెపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచిచూద్దాం.

## ఈ నెల 25 లోపు ఫార్మర్ రిజిస్ట్రీని నమోదు చేసుకోవాలి



**సింగరాయకొండ, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఈ నెల 25 వ తేది లోపు ఫార్మర్ రిజిస్ట్రేషన్ రైతు సేవ కేంద్రాల్లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వి.సుధాకర్ తెలిపారు. మంగళవారం మండలంలోని శానంపూడి మరియు కనుమళ్ళ గ్రామాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి.సుధాకర్ మాట్లాడుతూ పొలం కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని 11 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్యను పొందవలసినదిగా తెలియజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, పంటల భీమా, వ్యవసాయ యాంత్రీకరణ, అన్నదాత సుఖీభవ,సబ్సిడీ లో విత్తనాలు మొదలైనటువంటి పథకాలు పొందుట కొరకు ఈ ఫార్మర్ రిజిస్ట్రీని ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని తెలియజేసినారు. మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ ప్రారంభించినట్లు తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, మరియు ఆధార్ కి లింకు చేయబడిన ఫోన్‌నెంబర్ వివరాలతో రైతు సేవ కేంద్రాలలో నమోదు చేసుకోవలసినదిగా సూచించారు.అనంతరం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిణి వెంకట శేషమ్మ, మండల వ్యవసాయ అధికారి క్షేత్ర సందర్శన శనగ పంటలో చేయడం జరిగినది.శనగ లో సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగినదన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకటరమణ పాల్గొని సేంద్రియ వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటుపై అవగాహన కల్పించాలి




**సింగరాయకొండ, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని అన్ని దుకాణాలు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొనే విధంగా ప్రజలుకు అవగాహనా కలిపించాలని ఒంగోలు డీ యస్పీ రాయపాటి శ్రీనివాసరావు కోరారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డీ యస్పీ మాట్లాడుతు పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు,మహిళాలు పట్ల గౌరవంగా మెలగాలని అన్నారు.ఆయా కేసులును త్వరితగతిన పరిష్కరించాలని పోలీస్ అధికారులుకు సూచించారు.సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలు నియంత్రణతో పాటు నేరాలు అరికట్ట వచ్చునని అన్నారు.దాతలు సహకారంతో ప్రధాన రహదారులు వద్ద కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలని చెప్పారు. కేసులు పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట సీఐ. సి.హెచ్ హాజరత్తయ్య, ఎస్.ఐ బి.మహేంద్ర, ఏ యస్.ఐలు మహబూబ్ బాషా, బేగ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం



**దొనకొండ,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త**
దొనకొండ మండలంలోని అరవెల్లిపాడు రైతు సేవకేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో సోదరులనుద్దేశించి మండల వ్యవసాయ అధికారి, యన్.లక్ష్మీ నారాయణ 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య( ఫార్మర్ ఐడి )గురించి పలు విషయాలను వివరించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుంది. కావున పొలము ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేపించుకోవలెను. రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం.

**రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలు :**
రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య.ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది.ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది. 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) పూర్తి చేసుకున్న రైతులకు దిగువ తెలిపిన ప్రభుత్వ పథకాలు వర్తించును.1.పీఎం కిసాన్ చెల్లింపులు 2.అన్నదాత సుఖీభ3.పంటల భీమా 4.పంట రుణాలపై వడ్డీ రాయితీ 5.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,6.రాయితీ పై సూక్ష్మ పోషకాలు,7.సూక్ష్మసేద్యం పై రాయితీ,8.పంట రుణాలు9.పెట్టుబడి సాయం తదితర పథకాలలో నేరుగా లబ్ది పొందే అవకాశం కలుగుతుంది.అంతేగాక సత్వర పరిహారం అందుటకు ఉపయోగపడుతుంది. నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది. గ్రామ సచివాలయంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్ ,వెల్ఫేర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్ , గ్రామ రెవిన్యూ అధికారి మొదలగు సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్యను (11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య) పొందవచ్చు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూములేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుంది. నమోదు విధానం: రైతులు దిగువ తెలిపిన పత్రాలను తీసుకుని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి రైతు గుర్తింపు సంఖ్య (11అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య) పొందే ప్రక్రియను పూర్తి చేసుకోవలసిందిగా మనవి చేస్తున్నాము.1.ఆధార్ నెంబర్ 2.ఆధార్ అనుసంధారిక ఫోన్ 3.భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్)పూర్తి వివరములకు రైతు సేవా కేంద్రంలో ఉన్నటువంటి గ్రామ సహాయకులను సంప్రదించవలసిందిగా తెలియజేయడమైనది.

## గానగంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు




**మద్దిపాడు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**
గాణగంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు అని విశ్రాంత విద్యాశాఖ అధికారి పీవీ రాఘవరావు అన్నారు. మంగళవారం మద్దిపాడులో ఘంటసాల వెంకటేశ్వరరావుకు ఘన నివాళులర్పించారు. మద్దిపాడు నటరాజ కళా కేంద్రంలో విశ్రాంత ఉద్యోగులు ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా విశ్రాంత విద్యాశాఖాధికారి పీవీ రాఘవరావు మాట్లాడుతూ యుగం ఉన్నంతకాలం ఘంటసాల వెంకటేశ్వరరావు ఆలపించిన పాటలు ప్రాచుర్యంలో ఉంటుందన్నారు. నేలటూరు సత్యనారాయణ మాట్లాడుతూ ఘంటసాల వెంకటేశ్వరరావు లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు శుద్ధపల్లి వెంకటేశ్వర్లు, కాకుమానుసుబ్బారావు,మాజీ సర్పంచ్ అన్నమనేని సుబ్బారావు, గంగిశెట్టి నరసింహారావు, ఐద్వా నాయకురాలు ఉబ్బ ఆదిలక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవరశెట్టి ఎలమంద, వెంకటసుబ్బయ్య, ఈమని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సుఖ ప్రసవం



**బల్లికురవ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**
ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్ సందర్భంగా మంగళవారం గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు యోగాసనాలు సాధన చేయటం ద్వారా సుఖ ప్రసవం పొందడంతో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చని వైద్యాధికారులు రమీజ్ అహ్మద్, రవితేజలు అన్నారు. తల్లిపాలు చంటి పిల్లలకు ఎంతో శ్రేయస్కరమని, అమృతంతో సమానమైన తల్లిపాలను బిడ్డకు పట్టడం ద్వారా వారి ఎదుగుదల మరింత వృద్ధి సాధిస్తుందన్నారు. గర్భిణీ స్త్రీలు పాల విషయంలో తీసుకోవాల్సిన పలు విషయాలను వారికి వివరించారు.

## చిన్నదోర్నాల, జమ్మిదోర్నాలలో పొలం పిలుస్తోంది



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలంలోని చిన్న దోర్నాల, జమ్మిదోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని రైతులు సాగు చేసిన మిరప, టమోట పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న ఈ పంట నమోదు, పీఎంకిసాన్, భూఆధారిత రైతు గుర్తింపు కార్డుల గురించి అవగాహన కల్పించి, వెబ్ ల్యాండ్ ద్వారా భూమి ఉన్న ప్రతి ఒక రైతు మీ గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా రైతు గుర్తింపు కార్డు నమోదు చేసుకోవాలని తెలిపారు. నమోదు చేసుకొనుటకు పట్టాదారు పాస్ పుస్తకం, నకలు, 1బీ, ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ తీసుకొని రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు.

## మృతుల కుటుంబానికి అండగా వుంటామన్న మంత్రి గొట్టిపాటి

### - పొలాల్లోకి వెళ్ళేటప్పుడు అప్రమత్తంగా వుండాలని రైతులకు విజ్ఞప్తి

### - ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగల సమాచారం ఇవ్వాలంటూ సూచన

### - ప్రమాదాలు జరగకుండా విద్యుత్ స్తంభాలకు, తీగలకు మరమత్తులు చేయాలని ఆదేశం



**అద్దంకి , ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**
విద్యుదాఘాతంతో కడప జిల్లా బి.కొండూరు మండలం గుంతపల్లి గ్రామంలో మరణించిన తల్లీ, కుమారులు గురమ్మ, జయసుబ్బారెడ్డి, కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నీ విధాలా అండగా వుంటుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. పొలానికి నీళ్ల పెడుతుండగా ప్రమాదకర విద్యుత్ తీగలు తగిలి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృత్యువాత పడటం అత్యంత బాధాకరమన్నారు. ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ మృతుల కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పొలాల్లోకి వెళ్ళేటప్పుడు రైతులంతా అప్రమత్తంగా వుండాలని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ప్రమాదకరంగా అతి తక్కువ ఎత్తులో నేలకు వేలాడుతున్న కరెంట్ తీగలకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రమాదభరితంగా వున్న విద్యుత్ తీగలకు, స్తంభాలకు వెంటనే మరమత్తులు చేసి వాటిని సరిచేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుదాఘాతం ఘటనలు పురవృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే వేసవిలో రైతులు మరింత ఎక్కువగా వ్యవసాయ మోటార్లను వినియోగిస్తారని, ఇటువంటి సమయంలో ఎటువంటి దుర్ఘటనలూ జరగకుండా జాగ్రత్త వహించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు.

## వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

### - జిల్లా ఎస్పీ దామోదర్






**మద్దిపాడు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**
జిల్లాలో వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని జిల్లా ఎస్పీ దామోదర్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక పోలీసు స్టేషన్‌ను సాధారణ తనిఖీలలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించే విధంగా పత్రికల వారు కూడా ప్రాపగాండా చేయాలని కోరారు. సాధారణ తనిఖీలో భాగంగానే మద్దిపాడు పోలీసు స్టేషన్‌ను సందర్శించినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా పత్రికా విలేకర్లు పోలీసు సిబ్బంది కొరత పై ప్రశ్నించగా జిల్లాలో అన్ని స్టేషన్లో సిబ్బంది కొరత ఉందని, ఉన్న సిబ్బందితోనే పలు రకాల డ్యూటీలు చేస్తున్నామని అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్లో నిలిచిపోయిన వాహనాలు విషయమై పత్రికా విలేకర్లు ప్రశ్నించగా గత రెండు రోజులు నుండి ఇదే విషయమై అధికారులతో మాట్లాడుతున్నామని వీలైనంత త్వరలో వాహనాలను డిస్పోస్ చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం స్టేషన్‌కు సొంత స్థలం ఏమైనా ఉందా అంటూ విచారించారు. స్టేషన్ నిర్మాణం ఎప్పుడు జరిగిందని ఆరా తీశారు. స్టేషన్ పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్థానిక పోలీసు స్టేషన్ నందు మహిళా హెల్ప్ డెస్క్‌ను కరోనా టైంలో నిర్మించిన గదిలో ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, ఏఎస్పై రమేష్ కృష్ణ, స్థానిక పోలీసు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



**మద్దిపాడు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**
వైద్య బృందాలు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల ద్వారా క్యాన్సర్ ఉన్నటువంటి వ్యక్తులను గుర్తించి జీజీహెచ్ సమాచారం అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఎన్‌సీడీ సీనియర్ నోడల్ అధికారి డాక్టర్ శ్యామల అన్నారు. మంగళవారం మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏడుగుండ్లపాడు, బసవన్నపాలెం వైద్య బృందాలు నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నోడల్ ఆఫీసర్ శ్యామల బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయుచున్న క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ప్రతి రోజు రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సవరించిన మార్గదర్శకముల ప్రకారం ఒక రోజుకు 25 నుంచి 30 కుటుంబాలు లేదా 60 మందికి పరీక్షలు నిర్వహించాలని ఆమె తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల ద్వారానోటీ క్యాన్సర్, కొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ గుర్తించవచ్చునని ఆమె అన్నారు. దీంతో పాటుగా అధిక రక్తపోటు, మధుమేహ పరీక్షలు కూడా నిర్వహించవలెనని టీం సభ్యులను ఆదేశించారు. ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ పరీక్ష చేసిన క్యాన్సర్ అనుమానితుల కేసులను వైద్యాధికారిక సూచన మేరకు ఆ కేసులను జీజీహెచ్‌లో ఏర్పాటు చేసిన క్యాన్సర్ విభాగమునకు తుది పరీక్షల కొరకు ఆశాల ద్వారా పంపాలని తెలిపారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలతో పాటు ఎన్‌సీడీ 3.0 భాగంగా సమగ్ర ఆరోగ్య సర్వే నిర్వహించి బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలను ఇంటి వద్దనే చేసి గ్రామ ప్రజలు సందేహించకుండా నిర్లక్ష్యం చేయకుండా ఆలస్యం చేయకుండా క్యాన్సర్ ముందస్తు పరీక్షలను ఇంటి వద్దనే చేయించుకొని క్యాన్సర్‌పై విజయం సాధించాలని, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయు సిబ్బందికి గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ సురేస్, ఎన్‌సీడీ కన్సల్టెంట్ రాజ్ కిరణన, ఎన్‌సీడీ డాక్టర్ భగీరథి, ఆర్‌బీఎస్‌కే నోడల్ అధికారి, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ ఆనందమోహన్, మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి రైతు విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాలి



**వెలిగండ్ల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**
వెలిగండ్ల మండలంలో వెలిగండ్ల, కంకణంపాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు ఈవీ రమణ హాజరై మాట్లాడుతూ ప్రతి రైతు విశిష్ట సంఖ్య నమోదు(ఫార్మర్ రిజిస్ట్రేషన్) చేపించు కోవాలని తెలియజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఫార్మర్ రిజిస్ట్రి చేపించుకొనుటకు ప్రతి రైతు తమ సమీప రైతు సేవా కేంద్రాలలో తమ వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఆధార్ కార్డు వలె ప్రతి రైతుకు కూడా రైతు గుర్తింపు సంఖ్యను 11 అంకెలతో ఇవ్వనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి లబ్ది చేకూరే పీఎం కిసాన్, పంటల భీమా, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు ఫార్మర్ రిజిస్ట్రీ నందు నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే వర్తింపచేస్తారని తెలిపారు. ఫార్మర్ రిజిస్టర్ నమోదు కార్యక్రమాన్ని ఈనెల చివరిలోపు రైతులందరూ పూర్తి చేసుకొనుటకు రైతులు తమ పట్టాదారు పాస్ బుక్కు, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్‌తో రైతు సేవ కేంద్రాలలో సంప్రదించాలని తెలిపారు. ఇంకా ఈ పంట నమోదు చేసుకోని రైతులు ఎవరైనా ఉంటే వెంటనే ఈ పంట నమోదు చేసుకోవాలని, ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని ఈ పంట ప్రాముఖ్యత గురించి అందరికి వివరించారు. శనగ పంటలో సస్యరక్షణ చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరి నిర్మూలన మనందరి బాధ్యత



**సింగరాయకొండ, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త**
వెట్టి చాకిరి నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని బాలలను సంరక్షించాలని సీఐ. సి హెచ్.హాజరత్తయ్య పిలుపునిచ్చారు. మంగళవారం వెట్టిచాకిరి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించు కొని కార్మిక శాఖ ।దిదీది, మరియు సాంత్వన సేవా సమితి , సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రైల్వే రోడ్డు సెంటర్ వద్ద నుండి నిర్వహించిన అవగాహన మొబైల్ ప్రచార రథాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమైక్య కృషితో వెట్టిచాక నిర్మూలన సాధ్యమని ఆయన తెలిపారు. బాలలకు వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించే బాధ్యత మనందరిపై ఉందన్నారు.తోలుత ఆయన వెట్టిచాకిరి గోడపత్రికను ఆవిష్కరించారు.।దిదీ సూపర్వైజర్ రిజ్వాన మాట్లాడుతూ వెట్టిచాకిరిని సంపూర్ణంగా నిర్మూలించడమే లక్ష్యంగా అందరం కృషి చేయాలన్నారు.సాంత్వన సేవా సమితి డైరెక్టర్ రావినూతల జయ కుమార్ మాట్లాడుతూ వెట్టిచాకిరి కార్మికులను రక్షించుకునేందుకు వారికి పూర్తిస్థాయి పునరావసం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం వెట్టి చాకిరి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, రాజారావు, దొక్కా కిషోర్ బాబు, ఎం విక్టర్ పాల్, పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ నరసింహాస్వామి వారి హుండీ లెక్కింపు



**అద్దంకి , ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండలో వేంచేసి యున్న శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వారి హుండీ లెక్కింపు మంగళవారం నిర్వహించారు. స్వామి వారి హుండీలు తీసి లెక్కించగా రూ. 4,74,165/-లు హుండీల ద్వారా 5నెలల, 25రోజులకు ఈ ఆదాయము సమకూరి వున్నది. గతంలో 5నెలలకు రూ.4,15,230/-లు ఆదాయము వచ్చినది. ఈ ప్రకారము గతం కన్నా దేవస్థానం ఆదాయము రూ. 58,935/-లు అధికంగా వచ్చియున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అద్దంకి డివిజనల్ ఇన్‌స్పెక్టర్ డి. వెంకటేశ్వరరావు, పర్యవేక్షణలోఅద్దంకి భక్తజన సమూహంచే లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి కోటిరెడ్డి, తాత హరిబాబు పాల్గొన్నారు.

# కరాటేలో సత్తాచాటిన వాసవి విద్యార్థులు



**మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**
స్థానిక మార్కాపురం వాసవి విద్యానికేతన్ విద్యార్థులు ఫిబ్రవరి 9వ తేదీన విజయవాడలో జరిగిన 22వ ఆంధ్రప్రదేశ్ కరాటే చాంపియన్ షిప్ 2024-25 పోటీలలో 2వ తరగతి చదువుచున్న సాహిత్య వెండి మరియు కాంస్య పథకాలను కైవసం చేసుకుంది. అలాగే 8వ తరగతి చదువుతున్న నిఖిల హరి కాంస్య పథకం సాధించింది. కేవలం చదువుపట్లనే కాకుండా ఇటువంటి శారీరక దృఢత్వాన్ని పెంచే మరియు డిఫెన్స్ యాక్టివిటీస్ అయిన కరాటే ఎంచుకుని పథకాలను సాధించిన విద్యార్థినీలను డైరెక్టర్ మరియు ప్రిన్సిపల్ కె రంగయ్య, ఏ ఓ రంజిత్ కుమార్ విజేతలకు ప్రశంసలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు కూడా విద్యతోపాటు సామాజిక, నైతిక విలువలతో పాటు సామర్థ్యాలను కూడా కలిగి ఉండాలని సూచించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా



**గిద్దలూరు రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నట్లు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడే పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం ఆయన పట్టణంలోని ఎస్ఎస్ ప్లాజాలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక సమస్యలతో ఆరోగ్య చికిత్సకు ఇబ్బందులు పడుతున్న గిద్దలూరు నియోజకవర్గంలోని 77మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.77,46,864లు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని నిరుపేదలు ఆరోగ్య చికిత్సలకోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లం రమాదేవి మృతదేహానికి నివాళులర్పించిన కెపి కల్పనరెడ్డి



**గిద్దలూరు రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**
గిద్దలూరు నియోజకవర్గం 11వవార్డు వైసిపి నాయకురాలు, నియోజకవర్గ అంగన్‌వాడీ వింగ్ అధ్యక్షురాలు బెల్లం రమాదేవీ మృతదేహాన్ని గిద్దలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి సతీమణి కెపి కల్పనరెడ్డి మంగళవారం సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె బెల్లం రమాదేవీ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె వెంట గిద్దలూరు పట్టణ వైసిపి నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు ఉన్నారు.

## భూమిగల ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్య.. ఆ సంఖ్యతోనే ప్రభుత్వ పథకాలు

### - వ్యవసాయ శాఖ అధికారి రఫిక్



**రాచర్ల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**
భూమిగల ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్య ఇచ్చి ఆ సంఖ్య ద్వారానే ప్రభుత్వ పథకాలను రైతులకు ఇవ్వడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ రఫిక్ అన్నారు. మండలంలోని చిన్నగానిపల్లి, చోళ్ళవీడు గ్రామాల్లో మంగళవారం ఆయన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూములకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇచ్చేందుకు శ్రీకారం చుట్టిందని ఈ సంఖ్య ఇవ్వడం వలన రైతులకు వ్యవసాయ సేవలు సులభతరం అవుతాయన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఈ సంఖ్య ద్వారానే ప్రభుత్వ పథకాలు సబ్సిడీలు, భీమా తదితర వ్యవసాయానికి సంబంధించిన ఏ పథకాలైనా వర్తిస్తాయని తెలిపారు. ఈ సంఖ్య నిరంతరం ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. పిఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ పంటల భీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, రాయితీపై సూక్ష్మపోషకాలు, సూక్ష్మ సేద్యంపై రాయితీ పంట రుణాలు, పెట్టుబడి సాయం లాంటి పథకాలకు ఈ సంఖ్య తప్పనిసరి అన్నారు. భూమిగల ప్రతి రైతుకు మున్ముందు కౌలు రైతులకు భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్నవారికి ఇది వర్తిస్తుందని ఆయన అన్నారు. ఈ సంఖ్య పొందాలంటే ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధారిత ఫోన్ నెంబరు, భూమి రికార్డుల వివరాల (పట్టాదారు పాస్ పుస్తకం), వివరాలతో స్థానిక రైతు సేవా కేంద్రంలో అందజేస్తే వారు వాటిని ఆన్‌లైన్ చేసే రైతుకు రైతు గుర్తింపు సంఖ్య వచ్చే విధంగా చూస్తారని అన్నారు. అనంతరం ఆయన సాగులో ఉన్న పంటలను పరిశీలించి పంటల సాగుపై రైతులకు సూచనలు సలహాలు తెలియజేశారు.

## కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం పొగాకు బోర్డు సూచనలు పాటించాలి

**పొన్నలూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**
కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం పొగాకు బోర్డు సూచనలు పాటించాలని పొగాకు వేలం కార్యనిర్వహణ అధికారి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. పొగాకు రైతులు కూడా పొగాకు బేల్స్‌ను కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ చేయడానికి ముందు రోజే విధిగా పొగాకు బోర్డు అనుమతి తీసుకోవాలని ఆయన అన్నారు. కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం కూడా పొగాకు బోర్డు వారి సూచనలకు అనుగుణంగా నిల్వ ఉంచిన పొగాకు బేళ్ల వివరాలను ప్రతి వారం పొగాకు బోర్డుకు తెలపాలని అన్నారు. కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం పొగాకు రైతుల ట్రాన్సిట్ నోట్ చూసి పొగాకు బేళ్లను స్టోరేజ్‌లో నిల్వ ఉంచడానికి అనుమతి లేకుండా నిల్వ ఉంచితే చర్యలు తీసుకుంటామని కార్యనిర్వహణ అధికారి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు.

## ముస్లిం ఐక్యవేదిక సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్‌గా షఫీ నియామకం



**మార్కాపురం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**
ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా మార్కాపురం పట్టణానికి చెందిన పాత్రికేయుడు షేక్ షఫీ నియమితులయ్యారు. జర్నలిస్టుగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న షఫీకి ఐక్యవేదికలో స్థానం కల్పించడం పట్ల పలువురు ముస్లిం ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చెప్పి మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న ముస్లింల స్థితిగతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని, ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

### - మండల న్యాయసేవాధికార సంస్థ



**మార్కాపురం, ఫిబ్రవరి 11 ,ప్రభాతవార్త**
ఏపీ న్యాయ సేవ అధికార సంస్థ ఉత్తర్వుల మేరకు మార్కాపురం మండల న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై చైతన్యం కల్పించే కార్యక్రమం మంగళవారం పట్టణంలోని 11వ వార్డులో జరిగింది. ఆరవ సచివాలయ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సూపరింటెండెంట్ శ్రీమన్నారాయణ, న్యాయవాది రామయ్య, న్యాయ సేవా సహాయకులు భాష, ఆదినారాయణ, అంగన్‌వాడీ కార్యకర్త రమాదేవి, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శి మురళీ, వార్డు హెల్త్ కార్యదర్శి ఉషారాణి, మహిళా పోలీసు సల్మా, వార్డు రెవెన్యూ కార్యదర్శి శాంతి, ఆశా వర్కర్ శిరోమణి పాల్గొని గడపగడపకు తిరుగుతూ బాల్య వివాహాలు విషయంలో ప్రజలకు చైతన్యం కల్పించారు. బాల్య వివాహాలు జరిపిస్తే చట్టం పరిధిలో ఎలాంటి శిక్షలు ఉంటాయో వివరించారు. అంగవైకల్యానికి గురైన బాల బాలికలు ఎవరైనా ఉన్నారా ఉంటే వారికి ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందుతున్నాయా, బాలికల విద్యాభివృద్ధి, వెట్టి చాకిరి అంశాలపై ప్రజలలో చైతన్యం కల్పించారు. మీ పరిధిలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని బాల్య వివాహాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# భక్తిపారవశ్యంతో భగవద్గీత ప్రచారం



**బల్లికురవ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

పవిత్ర మాఘమాసంలో మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం భగవద్గీత ప్రచారం కొనసాగింది. మాఘ పూర్ణిమ, రథసప్తమి, శివరాత్రి పర్వదినాల సందర్భంగా ఆయా రోజుల ప్రత్యేకతపై త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం కొనసాగుతుంది. త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి రచించినటువంటి త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ గ్రంధములను మాఘ మాసం ప్రత్యేకతను పురష్కరించుకుని మంగళవారం ప్రచారం కొనసాగుతుంది. మండల కేంద్రమైన బల్లికురవ, నక్కబొక్కలపాడు, కొండాయపాలెం, చెన్నుపల్లి గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. జ్ఞన వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి మాట్లాడుతూ మాఘమాసం కృష్ణపక్ష చతుర్థశి తిధి ని మహా శివరాత్రిగా నిర్ణయించారని, పూర్వం నిరాకార పరమాత్మకు గుర్తుగా గర్భగుడి అవసరం లేని నిరాకార పరమాత్మను ఈశ్వర లింగంగా చూపించారని తెలియజేశారు. అలాగే మాఘపూర్ణిమ భగవంతుని జన్మను తెలియజేస్తుందని, సాకార భగవంతుడుకి గర్భగుడి ఉంటుందని, సప్త నాడి కేంద్రాలు గోపురంలోని 7 ద్వారాలుగా ఉన్నాయని, రథసప్తమి పండుగ తెలియజేస్తుంది. దేవాలయములు సగుణోపాసన, నిర్గుణోపాసన వ్యత్యాసాలను తెలియజేస్తున్నాయి. మాఘమాసంలో సగుణ, నిర్గు పూజల విశేషత తెలుసుకోవడం వలన ధర్మములేవో, అధర్మములేవో తెలుసుకోగలిగే విచక్షణకు అవకాశం ఉందన్నారు. రథసప్తమి మానవ దేహంలోని సప్తనాడీ కేంద్రాల విధానంకు సూచన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలిశెట్టి రమేష్, పగడాల రామయ్య, చల్లగుండ్ల భాస్కరరావు, కోవూరి చిన్న వెంకటేశ్వర్లు, పగడాల అశోక్, తవిటి అమరలింగయ్య, వెచ్చా రాజశేఖర్, సానికొమ్ము రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాగు, సాగునీటి సామర్ధ్యం పెంపుపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త**

రామతీర్థం రిజర్వాయర్ నీటి సామర్థ్యం పెంపు, ఇరిగేషన్ కాలువలలో సక్రమంగా దిగువ వరకు నీటి పారుదలకు పేరుకుపోయిన జంగిల్ క్లియరెన్స్ పనులు నిర్వహణ తదితర వాటిపై మంగళవారం నాడుఒంగోలులోని ఎమ్మెల్యే కార్యాలయంలో జిల్లాఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ డి.వరలక్ష్మి, చీమకుర్తి ఎన్నెస్పీ ఇన్‌ఛార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రామకృష్ణ తదితరులతో సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ సమీక్షించారు. ఇందుకు అవసరమైన ఎస్టిమేట్‌లు తయారు చేయాలని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పేర్కొన్నారు. రామతీర్థం నీటి రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ అధికారులతో చర్చించారు. తద్వారా తాగు, సాగునీటి సమస్య ముఖ్యంగా సంతనూతలపాడు నియోజకవర్గంలో పరిష్కరించబడతాయని ఆయన వెల్లడించారు.ఈ ఏడాది ఇరిగేషన్ పరిధిలో ఏరియాలో పెండింగ్ వర్క్‌లకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో చీమకుర్తి ఓఅండ్ఎం డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.గిరిబాబు,రామతీర్థంప్రాజెక్టు ఏఈ జి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డువారిపాలెం సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ సురేష్‌బాబు



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం బొడ్డువారిపాలెం సచివాలయాన్ని మంగళవారం నాడు సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు తనిఖీ చేశారు. మిస్సింగ్ సిటిజన్, హౌస్ జియో కోఆర్డినేటర్స్, నాన్ రెసిడెంట్ ఏపీ, చైల్డ్ ఆధార్ తదితర సర్వేలపై ప్రోగ్రెస్‌నె ఎంపీడీఓ సురేష్‌బాబు సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. సచివాలయం సిబ్బందికి ఎంపీడీఓలు పలు సూచనలు ఇచ్చారు.

## ఎండ్లూరు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్పీ సీఈఓ చిరంజీవి



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం ఎండ్లూరు సచివాలయాన్ని మంగళవారం నాడు జిల్లా పరిషత్ సీఈఓ బి.చిరంజీవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిస్సింగ్ సిటిజన్స్, నాన్ రెసిడెంట్ ఏపీ, క్యాస్టరింగ్ హౌసెస్, చైల్డ్ ఆధార్ సర్వేలను నూరుశాతం పూర్తి చేయాలని సీఈఓ చిరంజీవి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది పనితీరుపై ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డి.సురేష్‌బాబు, సచివాలయ కార్యదర్శి పి.రవికుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం



**యర్రగొండపాలెం,ఫిబ్రవరి11,ప్రభాతవార్త**

యర్రగొండపాలెం మండలంలోని కొలుకుల, గోళ్లవిడిపి గ్రామాలలో మంగళవారం వ్యవసాయ శాఖఅధికారుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు.రైతులతో కలిసి అధికారులు సాగు చేసిన మిర్చి,కంది, పంట పొలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుసేవ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన గ్రామ సభలో మండల వ్యవసాయఅధికారి కె.వి.శేషారెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కంది,మిరప లో చెపట్టవలసిన యాజమాన్య పద్ధతులు రైతులకు వివరించారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగుచేస్తున్న రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.పొలం ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే 14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఆయన తెలిపారు.నమోదు చేసుకోవడం వలన కలిగే లాభాలు పీఎం కిసాన్‌పెట్టుబడులు,అన్నదాత సుఖీభవ,పంటల భీమా,పంట రుణాలపై వడ్డీ రాయితీ,పంట రుణాలు,వివిధ పథకాలు వర్తిస్తుందన్నారు.నమోదుకు ఆధార్ నెంబర్,ఆధార్ అనుసంధానమైన ఫోన్ నెంబరు,భూమి రికార్డుల వివరాలు పట్టాదారు పాస్‌పుస్తకం తీసుకొని రైతు సేవ కేంద్రంలో ఉన్న వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని ఆయన అన్నారు. ఈ గ్రామ సభలో వ్యవసాయ విస్తరణ అధికారి యల్ మల్లారెడ్డి రైతు భరోసా సిబ్బంది పార్వతి బాయి,పెద్ద మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## కణితి మాంసం కలిగిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న అర్బన్ సిఐ సురేష్

**గిద్దలూరు రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

కణితి మాంసం వెంట కలిగి ఉన్న వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని గిద్దలూరు సిఐ సురేష్ మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆ వ్యక్తిని అటవీశాఖ అధికారులకు సిఐ సురేష్ అప్పగించారు. గిద్దలూరు డివిజన్ అటవీశాఖ పరిధిలో జోరుగా వన్యప్రాణులను వేటాడుతున్నా అటవీశాఖ అధికారులు పట్టించుకోకుండా ఉంటున్నారని ప్రజల నుండి విమర్శలు వినవస్తున్నాయి. వన్యప్రాణుల సంరక్షణపై దృష్టిసారించి అటవీప్రాంతంలో వేటకు వెళ్ళేవారిపై నిఘా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

# లారీ- బైకు ఢీకొని ఒకరు దుర్మరణం



**సంతమాగులూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన ఏల్చూరు టోల్‌ప్లాజా సమీపంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. అందిన సమాచారం ప్రకారం..ఏల్చూరు పంచాయితీ పరిధిలోని రామిరెడ్డిపాలెనికి చెందిన దక్కా రామారావు(55) ద్విచక్ర వాహనంపై పుట్టావారిపాలెం(అద్దంకి రోడ్డు) వైపు వెళ్తున్నాడు. టోల్‌ప్లాజా సమీపానికి చేరుకోగానే, వెనుక వైపు నుంచి వస్తున్న టిప్పర్ లారీ బైకును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామారావు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

## తూర్పు గంగవరం వాసికి హ్యాట్రిక్ అవార్డు



**తాళ్లూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని తూర్పు గంగవరానికి చెందిన షేక్ జాన్‌భా కుమారుడు మస్తాన్ వలీ హ్యాట్రిక్ అవార్డు అందుకున్నారు. ఇటీవలే న్యూ ఢిల్లీలో రెండు అవార్డులు పొందారు. సోమవారం ఇన్నోవేటివ్ ఎంటర్ ప్రెన్యూర్ జాతీయ అవార్డు ఢిల్లీ టుడే మేనేజ్మెంట్ సంస్థ చేతుల మీదుగా అందుకున్నారు. ఢిల్లీలో నిర్వహించిన భారత విజనరీ లీడర్స్–2025 సమ్మిట్‌లో వివిధ రంగాలకు చెందిన 500 మంది విజనరీ లీడర్స్ పాల్గొన్నారు. ఈ సమ్మిట్‌లో పాల్గొన్న మస్తాన్ వలీ పెయింటింగ్, వాటర్ ప్రూఫింగ్ బిజినెస్‌లో ఉన్నతమైన ఆలోచనలు గాను ఈ అవార్డు అందుకున్నారు. మస్తాన్ వలీ దిన దిన అభివృద్ధి చెందుతూ మండలానికి మంచి పేరు తీసుకువస్తున్నారని పలువురు అభినందించారు. ఈ సమ్మిట్‌లో ఎంపీ పుప్పుయాదవ్, అరవింద్ గణపత్ సావంత్, ధర్మేంద్ర గాంధీ, పలువురు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

## అద్దంకి నార్కట్‌పల్లి రహదారిలో రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**బల్లికురవ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

అద్దంకి నార్కెట్‌పల్లి రహదారిలో ఏల్చూరు పుట్టవారిపాలెం మధ్య మోటారు బైకులు టిప్పర్ ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ ప్రమాదంలో ఏల్చూరు శివారు రామిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన దక్క రామారావు(48) మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. రామిరెడ్డిపాలెం నుండి పుట్టవారిపాలెం కోడలికి మోటారు బైక్‌పై వెళ్తున్న రామారావు బైకును వెనుక నుండి మట్టిలోడుతో వస్తున్న టిప్పర్ బలంగా ఢీకొట్టి 100 మీటర్ల మేర ఈడ్చుకెళ్ళడంతో రామారావు అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట తరలించినట్లు ఎస్సై పట్టాభిరామయ్య తెలిపారు.

# కట్టెల ట్రాక్టర్ బోల్తా డ్రైవర్‌కు గాయాలు



**బల్లికురవ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

అద్దంకి నార్కెట్‌పల్లి రహదారిపై మండలంలోని రామాంజనేయపురం సమీపంలో మంగళవారం రాత్రి కట్టెల ట్రాక్టర్ బోల్తా పడటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సంతమాగులూరు మండలం ఏల్చూరు నుండి కట్టెల లోడ్‌తో అద్దంకి వెళ్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి రహదారి డివైడర్‌పై ఫల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ సమయంలో వాహనదారులు ఎవరు వెనుక ముందు రాకపోవడంతో ప్రమాదం భారిన ఎవరు పడకుండా తప్పించుకున్నారు.క్రేన్ సహాయంతో బోల్తాపడిన ట్రక్కునుపక్కకు తప్పించిట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

## మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నాం

**- విద్యుత్ శాఖ ఏఈ బాలగురవయ్య**



**రాచర్ల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని ఒద్దులవాగుపల్లి పంచాయితీ పరిధిలోగల మేడంవారిపల్లి నూతన విద్యుత్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతుల కారణంగా నేడు (బుధవారం) విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రాచర్ల విద్యుత్ శాఖ ఏఈ కె బాల గురవయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుములవీడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో ఉదయం 7గంటల నుండి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ



**రాచర్ల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

బేస్తవారిపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 23 మంది విద్యార్థులకు రాచర్ల గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ శంకర్ నాయుడు బుధవారం పరీక్షల అట్టలను పంపిణీ చేశారు. పెద్దఓబినేనిపల్లి, చిన్న ఓబినేనిపల్లి గ్రామాలకు చెందిన విద్యార్థులు ప్రతిరోజు తమ బస్సులలో ప్రయాణం చేస్తుంటారని వారిలో చాలామంది పేద విద్యార్థులు ఉన్నారని వారి పేదరికం దృష్టిలో ఉంచుకొని మానవతాదృక్పధంతో తనవంతుగా పరీక్షల అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు వారికి అందించాలని తలంపుతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలలకు మంచిపేరు తీసుకురావాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. తమకు సహాయసహకరాలు అందించిన శంకర్ నాయుడుకు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి విజేత ప్రవల్లికకు అభినందనలు

**- కరస్పాండెంట్ పాండురంగారెడ్డి**



**రాచర్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

రాష్ట్రస్థాయి గణిత పరీక్ష పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచిన విద్యార్థినీ ప్రవల్లికను పాఠశాల కరస్పాండెంట్ జి పాండురంగారెడ్డి అభినందించారు. రాచర్ల విద్వాన్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కె ప్రవల్లిక వేదిక్ గణిత పరీక్ష పోటీల్లో పాల్గొని విజయం సాధించిందని విజయవాడలో జరిగిన ఈ పరీక్షల్లో తమ విద్యార్థిని రాష్ట్రస్థాయి విజేతగా విజయకేతనం ఎగురవేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎలాంటి పోటీలకైనా విద్యార్థులు సిద్ధంగా ఉండాలని,కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. తమ విద్యార్థిని కృషి, పట్టుదలతో ఈ విజయం సాధించి తమ ప్రతిభచూపిందని అన్నారు. నిర్వాహకుల చేతుల మీదుగా ప్రశంస పత్రం, రైజింగ్ అవార్డు అందుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. తన ప్రతిభతో భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# డెమో రైళ్ళను గిద్దలూరు వరకు పొడిగించాలి

**గిద్దలూరు రూరల్, ఫిబ్రవరి 11 ,ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు రైల్వే స్టేషన్ మేనేజర్‌ను కలిసి ఎంతోకాలంగా ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన ప్రస్తుతం నంద్యాల నుండి రేణిగుంట, కర్నూలుకు నడుస్తున్న డెమో రైళ్ళను మార్కాపురం నుంచి తెనాలి వరకు ప్రతిరోజు నడుస్తున్న డెమో రైళ్ళను గిద్దలూరు వరకు పొడిగించి ఈ ప్రాంత ప్రజల రవాణా సౌకర్యాలు మెరుగుపరచాలని తెలిపారు. అలాగే రైల్వే స్టేషన్‌లో రైళ్ళ రాకపోకల వివరాలతో కూడిన డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జనసేన నాయకులు చంద్ర, సూరె రామచంద్రుడు, మునగనూరి సత్యనారాయణ, సుబ్బారావు,గర్రె పుల్లయ్య,మరియు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుండెనొప్పితో మృత్యువాత పడకుండా కాపాడడమే ప్రభుత్వ లక్ష్యం

**- స్టేమి చికిత్సతో గుండెకు భరోసా**



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

గుండెనొప్పితో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోరాదని, స్టేమి చికిత్స తో గుండెకు భరోసా కల్పించి ప్రజల ప్రాణాలు కాపాడడమే ప్రభుత్వ లక్ష్యమని పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నాగమహేశ్వరి, డాక్టర్ లావణ్య, డాక్టర్ మెర్సీ ప్రియాంక, డాక్టర్ ఆంజనేయులు పెద్దదోర్నాల సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం గుండెపోటుపై రోగులకు అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు గుండె నొప్పితో ప్రాణాలు కోల్పోరాదనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్టేమి చికిత్స తో భరోసా కల్పిస్తుందని తెలిపారు. ఛాతిలో నొప్పి రావడం, ఎడమ చేయి భుజం లాగడం, ఉన్నట్టుండి ఆయాసం పెరగడం, స్పృహ తప్పి పడిపోవడం వంటి లక్షణాలు గుండెపోటుకు సాంకేతాలని తెలిపారు. ఈ లక్షణాలను గుర్తించిన వెంటనే రక్తనాళాలు మూసుకుపోయిన మొదటి కొన్ని గంటల్లోనే చికిత్స పొందిన రోగులు బతికే అవకాశం ఎక్కువ శాతం ఉందని రోగిని వైద్యశాలకు తీసుకొస్తే వైద్యులు తగు పరీక్షలు నిర్వహించి జిల్లాలో ఉన్న వైద్యులను సంప్రదించి వెంటనే వారికి రూ.45వేల రూపాయలు విలువ చేసే టెనెక్టిప్లస్ ఇంజక్షన్ వేస్తారని ఇది రక్తం గడ్డ కట్టకుండా పనిచేస్తాయన్నారు. అనంతరం రోగి కోలుకున్నాక ఇంకా మెరుగైన వైద్యం కోసం ఒంగోలులోని ప్రభుత్వ వైద్యశాలకు రెఫర్ చేస్తారని తెలిపారు. ఇంత ఖరీదైన ఇంజక్షన్ ను పేద ప్రజలు ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని వివరించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా అందుబాటులో ఉన్నాయని, మండల ప్రజలు, పట్టణ గ్రామీణ ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో ప్రభుత్వ వైద్యాధికారులు బృందంతో పాటు ఫార్మసిస్ట్ వెంకట పిచ్చిరెడ్డి, హెడ్ నర్స్ ఎలిజబెత్, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలు సత్వర పరిష్కరించాలి

**- సబ్ కలెక్టర్ విజయజ్యోతి**



**తాళ్లూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను సత్వర పరిష్కరించాలని డిప్యూటీ కలెక్టర్ విజయ జ్యోతి కుమారి అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. గత నెలలో జరిగిన రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను పరిశీలించారు. సదస్సులో మొత్తం 263 దరఖాస్తులు స్వీకరించగా అందులో 188 పరిష్కరించారు. మిగిలిన కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రామభద్రాపురంలో జరుగుతున్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే జరిగే ముందు భూమి యజమాని పిలిపించి రైతు సమక్షంలో రీ సర్వే చేయాలన్నారు. పొరపాట్లు జరగకుండా సర్వే నెంబర్లు అన్ని రికార్డుల ప్రకారం పరిశీలించి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జే.ఇమ్మానియేలు రాజ్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రశాంత్, మండల సర్వేయర్ వై.శ్రీనివాసరావు, వీఆర్వోలు చంద్రశేఖరరావు, రమణారెడ్డి, శివారెడ్డి, విలేజ్ సర్వేయర్ మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని ఆధునీకరణ చేయడమే ప్రభుత్వ ధ్యేయం

**- అందుకోసమే రైతులకు 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య**

**- ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు**



**మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

వ్యవసాయ రంగాన్ని ఆధునీకరణ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని మార్కాపురం వ్యవసాయ శాఖ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కొత్తపల్లి, ఇడుపురు గ్రామాలలో మండల వ్యవసాయ శాఖాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన రైతులతో కలిసి మిరప పంటను పరిశీలించారు. అనంతరం కొత్తపల్లి ఇడుపురు గ్రామాల యందు గ్రామసభలు నిర్వహించి ఫార్మర్ రిజిస్ట్రీ అనే యాప్ ద్వారా 11అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య, ఆధార్ తరహాలో రైతులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ది పొందాలంటే ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ యాప్ నందు నమోదు కావాలని తెలిపారు. కావునా ప్రతి రైతు రైతుసేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేపించుకోవాలని తెలిపారు. రైతు కచ్చితంగా ఆధార్ కార్డు, పొలం పాస్‌పుస్తకం నకలు, ఆధార్‌కు లింక్ అయిన ఫోన్ నెంబరు తీసుకుని రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి, ఇడుపురు రైతు సేవాకేంద్రాల సిబ్బంది సంధ్యా, సాయిరాం, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జెండా మహోత్సవానికి అన్నాను ఆహ్వానించిన గ్రామ పెద్దలు



**రాచర్ల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని అనుములపల్లి గ్రామంలో ఈనెల 17వ తేదీన జరిగే జెండా మహోత్సవానికి హాజరు కావాలని గిద్దలూరు మాజీ శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబును అనుములపల్లి గ్రామ పెద్దలు మంగళవారం ఆహ్వానించారు. మార్కాపురంలోని ఆయన స్వగృహంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించి ఈ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని కోరారు. ప్రతి ఐదేళ్ళకు ఒకసారి శ్రీ జీవనమూర్తి స్వామి జెండా మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని ఈ కార్యక్రమానికి వేలాదిమంది భక్తులు, ప్రజలు హాజరవుతారని మీరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి పూజలు చేసి తీర్ధప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు. స్పందించిన అన్నా రాంబాబు తప్పక హాజరవుతానని తెలిపారు. కార్యక్రమంలో అనుములపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ శిరిగిరి రమేష్,విశ్రాంత సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వైవి రంగయ్య, గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

## బిసి బాలికల వసతిగృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలోని బిసి బాలికల వసతిగృహాన్ని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా వసతిగృహంలో ఉన్న సౌకర్యాల గురించి విద్యార్ధినీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్ధినీలతో కలిసి ఆయన భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో, పాఠశాలలో చదివే ప్రతిఒక్క విద్యార్థి బాగా చదువుకొని మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థినీలకు మౌలిక వసతులను కల్పించాలని, రుచికరమైన భోజనాన్ని అందించాలని వసతిగృహ సంక్షేమాధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## దాతలు సహకారంతో 200 నిఘా నేత్రాలు ఏర్పాటు



**పొదిలి(కొనకనమిట్ల), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

పొదిలి పట్టణ మండలంలోని ముఖ్యమైన గ్రామాలలో పోలీసు నిఘా నేత్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై వి.వేమన తెలిపారు. ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు(సీసీ కెమెరాలు) నిఘా నేత్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అందులో భాగంగా మంగళవారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, గునుపూడి మధు–6సీసీ కెమెరాలను, శామంతపూడి నాగేశ్వరరావు–4, సీహెచ్ ప్రకాష్‌రావు–4 చొప్పున అందజేశారని, వారి దాతృత్వానికి ఎస్సై ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలి

**- ఏవో కే.ప్రసన్న రంగలక్ష్మీ**



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

ప్రతి రైతు విధిగా విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలని మండల వ్యవసాయాధికారి కే.ప్రసన్న రంగలక్ష్మి కోరారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా చింతకుంట రైతు సేవ కేంద్రంలో జరిగిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతు రిజిస్ట్రేషన్ చేయించుకొని 11 అంకెలు కలిగిన విశిష్ట సంఖ్యను నమోదు చేసుకున్న రైతులకు ప్రభుత్వం అందించే పథకాలు వర్తిస్తాయన్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వడ్డీరాయితీ, వ్యవసాయ యంత్ర పరికరాలు, సూక్ష్మ పోషకాలు, సూక్ష్మ సేద్య పరికరాలు రాయితీపై పొందే అవకాశం ఉందన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ఆధార్, పొలం పాస్ పుస్తకం, అనుసంధారిత ఫోన్ నెంబర్‌తో రైతు సేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు.

## పొదిలిలో ఘనంగా పద్మశ్రీ ఘంటసాల 51వ వర్ధంతి వేడుకలు



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

పొదిలిలోని త్యాగరాజస్వామి కళాక్షేత్రంలో మంగళ వారం శతాబ్దిగాయకుడు శ్రీఘంటసాల వెంకటేశ్వర రావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగశ్రీ,అపర్ణ, కృష్ణవేణి, శైలజ, మాధవి, లక్ష్మీ, జలది మోహన్, చాగంటిరమణయ్య,శివకోటి, మదార్ వలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి



**పొన్నలూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

ఆధార్ కార్డు తరహాలో ప్రతి రైతుకు 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని మండల వ్యవసాయాధికారి టి.పూర్ణచంద్రరరావు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందించే పథకాల ప్రయోజనాలు పొందాలన్నా, 11 అంకెల విశిష్ట గుర్తింపు కార్డు అవసరమని ఆయన అన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో రైతు సేవా సిబ్బందిని సంప్రదించి 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య పొందేందుకు అవసరమైన పత్రాలను గ్రామ సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించి 11 అంకెల రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందవచ్చని వ్యవసాయాధికారి పూర్ణచంద్రరరావు తెలిపారు.

## క్లష్టర్ స్థాయిలో ఉపాధ్యాయులకు అకడమిక్ శిక్షణ

**సీఎస్‌పురం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

ఉపాధ్యాయులందరికి ప్రతి నెల3వ శనివారం క్లష్టర్ స్థాయిలో అకడమిక్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి తెలిపారు. ఈనెల 15వ తేదీన మొదటి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తామని ఈ మేరకు పాఠశాల విద్య కమీషనర్ ఆదేశాల జారీ చేశారని ఎంఈఓ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ప్రతి నెల మూడో శనివారం మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 5.30గంటల వరకు అందరూ ఉపాధ్యాయులకు ఉంటుందన్నారు. క్లష్టర్ స్థాయిలో ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు ఐఎఫ్‌పీ ప్యానళ్ళు, ఇంటర్‌నెట్ సదుపాయాలను సిద్ధం చేస్తున్నామని ఎంఈఓ తెలిపారు. కేవలం అకడమిక్ అంశాలను మాత్రమే చర్చించాలని, ప్రతి క్లష్టర్‌కు ఒక పరిశీలకుడు ఉంటారన్నారు. ఉపాధ్యాయులు ఆన్‌లైన్ హాజరుపు క్లష్టర్ స్థాయిలోనే నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. క్లష్టర్ స్థాయిలో ఉపాధ్యాయులందరికి ఒకే సారి శిక్షణ ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నట్లు ఎంఈఓ తెలిపారు.

# చెరువులను ఆక్రమిస్తే కఠిన చర్యలు



**సీఎస్‌పురం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

చెరువులను ఎవరైనా ఆక్రమిస్తే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి అన్నారు. మండలంలోని బోడావులదిన్నె చెరువు సర్వే నెంబరు 6ను మంగళవారం తహశీల్దార్ ఆధ్వర్యంలో సర్వే చేసి హద్దులు ఏర్పరిచి రాళ్ల పాతించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ బ్రహ్మానందరెడ్డి, నీటి సంఘం చైర్మన్ దాసరి మల్లిఖార్జున, విలేజ్ సర్వేయర్లు గురు ప్రసాద్, శ్రీరామ్, వీఆర్వో ఓబుల్‌పతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తిచేసేలా కృషిచేయాలి








**నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

సాధారణ తనిఖీల్లో భాగంగా ఒంగోలు రూరల్ సర్కిల్‌లోని నాగులుప్పలపాడు, మద్దిపాడు పోలీసు స్టేషన్‌లను మంగళవారం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ ఆవరణాన్ని, పోలీసు క్వార్టర్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషన్‌లోని వివిధ రూములను, మహిళ సహాయక కేంద్రం, వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన వాహనాలను పరిశీలించారు. ఎన్జీపాడు, మద్దిపాడు పోలీసు స్టేషన్లకు సంబంధించిన గ్రేవ్/ నాన్ గ్రేవ్ కేసులు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, ఇతర కేసుల యొక్క సీడీ ఫైల్స్‌ను, పలు రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. విచారణ దశలో ఉన్న లాంగ్ పెండింగ్ కేసులు, కేసుల్లో పురోగతి, దర్యాప్తు ఏవిధంగా జరుగుతుంది మొదలగు అంశాలను గురించి ఆరా తీసి సదరు కేసుల చేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు ఎస్పీ దిశానిర్దేశం చేశారు. పోలీసు స్టేషన్ పరిధిలో నేర, శాంతి భద్రతల పరిస్థితి గురించి ఎక్కువగా జరిగే నేరాలపై ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నివారణ, దొంగతనాల కట్టడి, 174 సీఆర్‌పీసీ కేసులు, మిస్సింగ్ కేసులు, మహిళలు చిన్న పిల్లలపై జరిగే నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాత నేరస్తులపె, వారి కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని స్టేషన్ పరిదిలో ఏదైనా అనుకోని ఘటనలు జరగకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మిస్సింగ్ కేసులోని బంధువులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిస్సింగ్ కేసులను త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, మిస్సింగ్ కేసు నమోదైన వెంటనే ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి, అదృశ్యమైన వారి ఆచూకీ కనుగొనడంలోఅధునాతన విధానాలు అనుసరించాలని, మిస్సింగ్ కేసులలో ఎంత వేగంగా విచారణ జరిపితే అంత తొందరగా ట్రేస్ చేయాలని కావున మిస్సింగ్ కేసులలో అలసత్వం వహించవద్దని అధికారులను హెచ్చరించారు. ముందుగా ఎస్పీ నాగులుప్పలపాడు పోలీసు శాఖ యొక్క స్థలం 2.14 సెంట్లు జిల్లా ఎస్పీ పరిశీలించారు. స్థలంకు హద్దులు గుర్తించి చుట్టు కంచె వేయాలని, ఆ స్థలంను షాపింగ్ కాంప్లెక్స్‌కు, ఇతర అవసరాలకు ఏ విధంగా పయోగపడిందో అధికారులతో చర్చించారు. స్థలం ఎటువంటి ఆక్రమణకు గురి కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలోనూ సీసీ/ డ్రోన్ కెమెరాల ఆవశ్యకత గురించి ప్రతి ఒక్క కానిస్టేబుల్ గ్రామంలోని సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలను, వ్యాపార వేత్తలను ప్రోత్సహించేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలను నెలకొల్పడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. పోలీసు స్టేషన్లలోని సిబ్బందితో మాట్లాడుతూ వారి పని తీరు, వారు ఏఏ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు, అక్కడ ఎటువంటి పరిస్థితులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. స్టేషన్లో పని చేసే సిబ్బందికి ఏదైనా సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. హెడ్ నిడమానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో జిల్లా ఎస్పీ కొద్దిసేపు ముచ్చటించారు. విద్యార్థులు క్రమశిక్షణగా మెలిగి, భాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ కే.శ్రీనివాసరావు, ఆర్ఐ సీతారామిరెడ్డి, నాగులుప్పలపాడు ఎస్సై శ్రీకాంత్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

**- నేరాల కట్టడి, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి**
**- మిస్సింగ్ కేసుల్లో ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి అధునాతన సాంకేతిక ఉపయోగించి ట్రేస్ చేయాలి**
**- పోలీసు సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోని ప్రజలకు మెరుగైన సేవలందించాలి**
**- జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**





## మండలంలో తారు రోడ్డు నిర్మాణం చేపడతా

**ముండ్లమూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



వేములబండ గ్రామంలో కొందగురు నాథస్వామి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై పాల్గొన్న దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు. ఈనెల 12న రవ్వారం కొండ గురునాథ స్వావి తిరునాళ్ల జరగనుంది. అందులో భాగంగా వేములబండ గ్రామ నాయకుల ఆహ్వానం మేరకు సోమవారం రాత్రి ముండ్లమూరు మండలం, వేములబండ గ్రామంలో దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్. సాయిబాబా దేవాలయంలో పూజలు నిర్వహించి తదుపరి టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై డాక్టర్ లక్ష్మి ప్రసంగించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ రేపటికి కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతోంది. కూటమి ప్రభుత్వంపై విశ్వాసం ఉంచి భారీ మద్దతు ఇచ్చారు. ప్రతి సారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడల్లా ఏదో ఒక సవాల్ ఉంటుంది. ఒకటి రెండు కాదు.. ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి. నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకే ప్రజలు అధికారమిచ్చారు. పరిపాలనను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు సహకరించాలని కోరారు. అదే విధంగా పసుపుగల్లు గ్రామం నుండి వేముల బండ మీదుగా ఈదర పోయే తారు రోడ్డుని కూడా నిర్మిస్తామని ఆమె అన్నారు. వేములబండ గ్రామ టీడీపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు గొట్టిపాటి లక్ష్మి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేములబండ సర్పంచ్ చిమిలి కోటేశ్వరమ్మ, ముండ్లమూరు మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, మాజీ మండల టీడీపీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, డీసీ అధ్యక్షులు కంచుమాటి శ్రీనివాసరావు, వేములబండ వెంకటరావు, మాజీ జడ్పీటీసీలు వరగాని పౌలు, కొక్కెర నాగరాజు, దిరిశాల శ్రీనివాసరావు, పాల(శ్రీను), చిమిలి కొండయ్య, మామిళ్ళపల్లి కోటి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

**దర్శి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గంలో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి. దర్శిలోని డాక్టర్ లక్ష్మి నివాసంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన ఆర్థిక సహాయ చెక్కులను లబ్దిదారులకు అందజేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కారణాల రీత్యా ఆసుపత్రిలో వైద్య సహాయం పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న వారికి కొంత ఊరటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లబ్దిదారులకు కొంత మేర ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరుగుతోందని, అందులో భాగంగా నియోజకవర్గంలో 29 మందికి 21,72,554 ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, వారి బంధుమిత్రులు, నియోజకవర్గంలో వివిధ హోదాల్లో ఉన్న సీనియర్ టీడీపీ నాయకులు, మహిళలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీను, మధులను పరామర్శించిన యువనాయకులు లలిత్‌సాగర్

**దర్శి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



ఇటీవల దర్శి పట్టణం, సందువారి పాలెంనకు చెందిన వారు రోడ్డు ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసు కున్న టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మంగళవారం సందు శ్రీను కుటుంబాన్ని, సందు మధు కుటుంబాన్ని పరామర్శించారు. వారితో పాటు దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, కర్ణ శ్రీను,యాదగిరి వాసు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## ఓణీల బహుకరణ వేడుకలో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



దర్శి పట్టణంలోని పొదిలి రోడ్డులో గల పీజీఎన్ కాంప్లెక్స్ నందు ప్రముఖ టైలర్ అశోక్ మనుమరాలు అండ్ ఎన్సిసీ డిస్ట్రిక్ జూనియర్ అసిస్టెంట్ పవని కిరణ్-జానకిల కుమార్తె పవని అమృత ఓణిల బహుకరణ వేడుకలో టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని చిన్నారని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి మండల మాజీ ఎంపీపీ పూసల సంజీవయ్య, మహిళ నాయకురాలు ఎం.శోభారాణి, తెలుగు యువత గుర్రం బాలకృష్ణ, దర్శి పట్ణ అధ్యక్షులు వాసు, జూపల్లి కోటేశ్వరరావు, మారెళ్ళ వెంకటేశ్వర్లు, తూర్పు వీరాయపాలెంకు చెందిన టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సదరం ధృవీకరన పత్రాలు పున:పరిశీలన తప్పనిసరి

**- కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్‌గఫార్**

**కనిగిరి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**




పుట్టుకతోనే అంధులుగా ఉన్న వారికి సదరం ధృవీకరణ పత్రాలు పున:పరిశీలన పరీక్షలు తప్పనిసరని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో దివ్యాంగుల వికలత్వ పెన్షన్ పొందుతున్న వారికి సదరం పున:పరిశీలనలో భాగంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని దివ్యాంగుల సమస్యలను ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. తద్వారా దివ్యాంగులకు కేఎస్ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగత్వం కలిగిన ప్రతి ఒక్కరికి సదరం ధృవీకరణ పత్రాలు అవసరమన్నారు. సదరం ధృవీకరణ పత్రాలు పున:పరిశీలన చేయించుకోకపోతే పింఛన్లను తొలగిస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు. వివిధ కేటగిరిల కింద పెన్షన్ పొందుతున్న దివ్యాంగులు అష్టకష్టాలు పడుతున్నారు. వెర్పికేషన్ సక్రమంగా నిర్వర్తించాలని డాక్టర్స్‌కు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బయ్య, డాక్టర్ తిరుపతిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు డైరక్టర్ బొట్టు శ్రీనివాసులు, చంటి, వైద్య అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లోరైడ్ బాధితుల సహాయార్థం ఆర్థిక సహాయం అందజేసిన నాగిరెడ్డి

**కనిగిరి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



కనిగిరి కమ్యూనిటీ వైద్యశాలలో నిర్వహిస్తున్న డయాలసిస్ సెంటర్ ఆధునీకరణకు దాతల సాయం అందజేస్తున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంగవరపు నాగిరెడ్డి రూ.1,01,000 చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు గంగవరపు నాగిరెడ్డి మాట్లాడుతూ ఫ్లోరైడ్ బాధితులను ఆదుకోవడం కోసం మెరుగైన వసతులు కల్పనకు సహాయం అందించడం తన బాధ్యతగా భావిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర దాతను అభినందించారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**ముండ్లమూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలం పోలవరం గ్రామ వాస్తవ్యులు కొర్రపాటి నాగేశ్వరరావు 4వ వర్ధంతి సందర్భంగా దర్శిలోని కురిచేడు రోడ్డులోని శ్రీషిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్దులకు అన్నదానం, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రమాదేవి, కొర్రపాటి హరిబాబు, రాణి, తారక రామ్, దీపక్, సాయి, మేనకోడలు, పద్మ, నిర్వాహకులు పాల్గొన్నారు.

## 15లోగా పంటనమోదు చేయించుకోండి

**ముండ్లమూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని ఉమామహేశ్వరపురం, నాయుడుపాలెం రైతు సేవా కేంద్రం పరిధిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ 2024-25 పంట కాలంలో సాగు చేసిన పంటలను నమోదు చేయించుకొనుటకు ఫిబ్రవరి 15 ఆఖరు తేదీ అని, రైతులందరూ సాగు చేసిన పంటలను నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. గ్రామాల్లోని రైతులందరూ ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్య కొరకు ఆర్ఎస్కేలలో నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, వ్యవసాయ యంత్ర పరికరాలు, పెట్టుబడి సాయం మొదలైన వాటి కొరకు నేరుగా పొందుటకు ఈ గుర్తింపు సంఖ్య ఉపయోగపడుతుంది. నమోదు చేయించుకొనుటకు రైతులు వారి ఆధార్ నెంబరు, ఆధార్ అనుసంధారిక ఫోన్, భూమి రికార్డుల వివరాలు, తీసుకొని గ్రామంలోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## సచివాలయాలను పరిశీలించిన ఎంపీడీఓ

**ముండ్లమూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.జనార్ధన్ వివిధ సర్వేలపన పురోగతి నిమిత్తం సచివాలయాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. దీనిలో భాగంగా శంకరాపురం గ్రామ పంచాయతీని సందర్శించి బయోమెట్రిక్ హాజరు పట్టికను, వివిధ సర్వేల యొక్క పురోగతిని సమీక్షించడం జరిగింది.అందరూ ఉద్యోగులు తప్పని సరిగా బయోమెట్రిక్ 100శాతం అటెండెన్స్ ఉండేలా చూసుకోవాలని తగుసూచనలు జారీ చేశారు.

## వ్యవసాయాధికారులు, సిబ్బందితో సమీక్ష

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



సంతనూతలపాడు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ప్రాంగణంలోని ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ నందు మంగళవారం సంతనూతలపాడు, చీమకుర్తి మండలాల వ్యవసాయ సిబ్బంది, మండల వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సమీక్ష సమావేశం ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రమేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్‌భాబు మాట్లాడుతూ ముఖ్యంగా రబీ సీజన్‌లో ఈ పంట నమోదు ఫిబ్రవరి 15తో ముగిస్తున్నందున రైతు సేవా కేంద్రాల సిబ్బంది రైతులు వేసిన ప్రతి పంటను కూడా ఈ పంట నమోదు, ఈకేవైసీ పూర్తి చేయాలని తెలియజేశారు. ఇన్సూరెన్స్ ఉన్న పంటలను తప్పనిసరిగా ఈకేవైసీ చేయాలని ఆదేశించారు. పంట కోత ప్రయోగాలు సకాలంలో నిర్వహించాలని తెలిపారు. పొలంబడి కార్యక్రమాలు, పొలం పిలుస్తోంది కార్యక్రమాలు రైతులకు ఉపయోగపడే విధంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా రైతు వారి రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ముందుగా భూ యజమానులు, భూ రికార్డులు సరిగా ఉన్న రైతులను గుర్తించి వారికి వెంటనే రైతు వారి రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని తెలిపారు. పీఎం కిసాన్ 19వ విడత నగదు త్వరలో విడుదల కానుందని, రైతు వారి ఈకేవైసీ, రైతు స్వతహాగా చేసుకున్న రిజిస్ట్రేషన్లు పరిశీలించి వాటిని కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు, చీమకుర్తి మండలాల వ్యవసాయాధికారులు పి.పావని, డీవీ భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్.వెంకటరావు, కేవీ సుబ్బారెడ్డి, పి.వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## దర్శి మినీ స్టేడియం పనులు త్వరలో ప్రారంభిస్తాం

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

**దర్శి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

దర్శి పట్టణంలోని అద్దంకి రోడ్డు ఎన్నెస్పీ కాలనీ ప్రాంగణంలోని ఫైర్ స్టేషన్ పక్కన గల మినీ స్టేడియం ప్రాంతాన్ని మంగళవారం దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి అధికారులతో కలిసి పరిశీలించారు. త్వరలో స్టేడియం పనులు ప్రారంభమయ్యేందుకు ఉన్న అడ్డంకులను తొలగించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. గత తెలుగుదేశం పార్టీ హయాంఒల మినీ స్టేడియానికి స్థలాన్ని కేటాయించినప్పటికి వైసీపీ నిర్లక్ష్యంగా వదిలేసిన మినీ స్టేడియాన్ని తిరిగి కూటమి ప్రభుత్వంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డాక్టర్ లక్ష్మి వివరించారు. నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపాలని అందుకు అవసరమైన బడ్జెట్‌ని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. హామీలో భాగంగా నేడు అధికారులు స్టేడియం ప్రాంతాన్ని పరిశీలించారు. జిల్లా క్రీడా అధికారులు, రెవెన్యూ అధికారులతో కలిసి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు స్టేడియం ప్రాంతాన్ని పరిశీలించి గతంలో జరిగిన పనులు తిరిగి జరగాల్సిన పనులకు అవసరమైన అంచనాలపై సమీక్షించారు. గతంలో రెండు కోట్ల రూపాయలు అంచనాలతో పనులు ప్రారంభించగా పూర్తయిన పనులను వదిలేసి మిగిలిన పనులకు మరో రెండున్నర కోట్ల వరకు అవసరం అవుతాయని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు అంచనాలు వేసినట్లు డాక్టర్ లక్ష్మి వివరించారు. స్టేడియం చుట్టూ ప్రహరిగోడ కేటాయించిన స్థలాన్ని స్టేడియంకు ఉపయోగించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డాక్టర్ లక్ష్మి కోరారు.



త్వరలో దర్శి ప్రజల ఆశలకు అనుగుణంగా క్రీడాకారులకు స్టేడియం అందుబాటులోకి వస్తుందని ఆమె ప్రకటించారు. మన కూటమి ప్రభుత్వంలో దర్శి పట్టణం గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేయడమే తన ధ్యేయమని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారులు డీఎస్‌డీఓ రాజేశ్వరి, సాప్ డీఈ శ్రీహరి, మేనేజర్ అనిల్, మండల రెవెన్యూ డీటీ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న లారీలకి అపరాధ రుసుం విధించిన ఎంవీఐ రవికుమార్

**దర్శి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గంలో మంగళవారం దర్శి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పలు వాహనాలకు అపరాధ రుసుం విధించారు. టెక్కలి నుంచి హిందూపురం వెళ్తున్న రెండు గ్రానైట్ లారీలు ఆపి తనిఖీ చేయగా ఓవర్ లోడ్‌తో ఉన్నాయి. అపరాధ రుసుం రూ.144000 వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
1. M/s శ్రీ ప్రియాంక రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్, ప్లాట్ నెం. 303, 304, 309 & 310, APIIC సెంటర్, గుండ్లపల్లి, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523211. 2. శ్రీ పిడపర్తి బాల భాస్కర్ రెడ్డి, తండ్రి: రామచంద్రారెడ్డి, హెచ్.నెం.6-318(సి), శ్రీ సాయిబాబా నగర్, కర్నూలు రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523002. 3. శ్రీమతి పిడపర్తి పావని, భర్త: పిడపర్తి బాల భాస్కర్ రెడ్డి, హెచ్.నెం.6-318(సి), శ్రీ సాయిబాబా నగర్, కర్నూలు రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523002.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ M/s శ్రీ ప్రియాంక రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ.10,30,42,730/- (అక్షరాల పది కోట్ల ముప్పై లక్షల నలభై రెండు వేల ఏడు వందల ముప్పై రూపాయలు మాత్రమే)**మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద **16.06.2016** తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. **30.08.2016**న మీ సెక్యూర్డ్ అస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు ప్రముఖ దినపత్రికలలో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **06.02.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 32,10,10,633.61 (అక్షరాల ముప్పై రెండు కోట్ల పది లక్షల పదివేల ఆరువందల ముప్పై మూడు రూపాయలు మరియు అరవై ఒకటి పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ అస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ అస్తులను కొనుగోలు చేయ-వారినుండి లేదా సెక్యూర్డ్ అస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు. ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

**తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు**

**ఆస్తి నెం.1:** ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం, అన్నంగి, గుండ్లపల్లి, ఎపిఐఐసి గ్రోత్ సెంటర్, సర్వే నెంలు. 270,271,272,278, ప్లాట్లు నెంలు. 303,304,309,310 నందు **9661.28 చ॥గ॥ విస్తీర్ణం గల ఖాళీ స్థలం ప్లాట్లు మరియు అందులోని గల షెడ్లు మరియు ఆర్‌సిసి నిర్మాణం.** సేల్ డీడ్ నెం. 1261/2009 ప్రకారం శ్రీ పిడపర్తి బాల భాస్కర రెడ్డి మరియు శ్రీమతి పిడపర్తి పావని పేరునగలదు. **హద్దులు డీడ్ ప్రకారం.**

**ఆస్తి నెం.2:** ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లా, ఒంగోలు, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, పెల్లూరు, న్యూ బైపాస్ దగ్గర, వయా అరవ కాలనీ, వినాయక లే-అవుట్, సర్వే నెం. 40/4, ప్లాట్లు నెంలు. 7 & 8 నందు **351.1 చ॥గ॥ విస్తీర్ణం గల ఖాళీ స్థలం ప్లాట్లు మరియు అందులోని మెయిన్ షెడ్ మరియు వర్కర్స్ షెడ్స్.** సేల్ డీడ్ నెం. **7692/2012** ప్రకారం శ్రీ పిడపర్తి బాల భాస్కర రెడ్డి మరియు శ్రీమతి పిడపర్తి పావని పేరునగలదు. హద్దులు డీడ్ ప్రకారం.

తేది: 06.02.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

12-2Pg5.qxd:12-2Pg5.qxd 01/01/01 6:39 AM Page 1



# హైడ్రోజెన్‌రైలు ట్రయల్ రన్‌కు సిద్ధం





## రాజ్యసభలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** భారత్‌లో అత్యాధునిక హైడ్రోజెన్ రైళ్లను త్వరలోనే ప్రవేశపెడుతున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. రాజ్యసభలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ప్రపంచదేశాల్లో ఈ రైళ్ల ఇంజిన్లు 500 నుంచి 600 ఆశ్వికశక్తితో మాత్రమే ఉంటాయని భారత రైల్వేల హైడ్రోజెన్ రైళ్ల ఇంజిన్లు మాత్రం 1200 ఆశ్వికశక్తితో ఉన్నాయని అన్నారు. రైలు ప్రపంచంలోనే అత్యంత పొడవయిన రైలుగా వస్తోందని రైల్వే మంత్రి వెల్లడించారు. రైలు పొడవుతోపాటు సాంకేతికగా అభివృద్ధిచేసామన్నారు. హైడ్రోజెన్ రైలు ప్రగతిపై ఎంపి అజిత్‌కుమార్ భూయాన్ ఆడినిప్రశ్నకు రైల్వే మంత్రి సమాధానం ఇచ్చారు. రైలుతోపాటు హైడ్రోజెన్‌ను తిరిగి నింపేందుకు ఇంటిగ్రేటెడ్ హైడ్రోజెన్ ఉత్పత్తినిల్వ పంపిణీ సౌకర్యాన్ని రూపొందించినట్లు వెల్లడించారు.

డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ ర్యాక్‌లపై హైడ్రోజెన్ ఇంధన కణాల రెట్రోఫిట్మెంట్‌ద్వారా ఈరైలును తయారుచేస్తున్నారు. రైల్వే రీసెర్చి డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ స్పెసిఫికేషన్లు సిద్ధంచేసింది. హైడ్రోజెన్ రైలు స్టేటస్‌పై ఎంపి అజిత్‌కుమార్‌భూయాన్‌అడిగిన ప్రశ్నకు ఆయన రైల్వే మంత్రి సమాధానం చెప్పారు. హైడ్రోజెన్‌ను తిరిగి నింపేందుకు అదనపు సౌకర్యాలు పెంపొందించామన్నారు. ఇందుకు అవసరమైన ఆమోదంకోసం పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ పెసోను అభ్యర్థించామన్నారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులైన క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు భారతీయ రైల్వే తీసుకున్న కీలకమైన చొరవ అని అన్నారు. ఇప్పటివరకూ కేవలం నాలుగుదేశాలుమాత్రమే హైడ్రోజెన్ రైళ్లనుప్రారంభించాయి. జర్మనీ,ఫ్రాన్స్, స్వీడన్ చైనాలు ప్రారంభించాయని, ఇపుడు ఐదోదేశంగా భారత్ నిలుస్తుందన్నారు. అంతేకాకుండా ఈ ఐదు దేశాలలోని ఇంజన్ల సామర్థ్యం కంటే భారత్ ఇంజిన్ల సామర్థ్యం ఎక్కువ ఉంటుందని అన్నారు.

ప్రస్తుతం ఈరైలు చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారవుతున్నదని త్వరలోనే ట్రయల్ ఆపరేషన్‌కు తీసుకువస్తున్నట్లు తెలిపారు. హైడ్రోజెన్ అనేది పూర్తిగా కాలుష్య రహితమని, రైలు ఇంజిన్‌ను భారత రైల్వేల పరిశోధన రూపకల్పన ప్రమాణాల సంస్థ పూర్తిగా దేశీయంగా నిర్మించిందని అన్నారు. భారత దేశపు మొట్టమొదటి హైడ్రోజెన్ రైలు జింద్ సోనెపట్ సెక్షన్‌లోని 89 కిలోమీటర్ల మార్గంలో ట్రయల్‌రన్ నిర్వహిస్తారన్నారు.



## మహారాష్ట్రలో 167కి పెరిగిన

# జిబిఎస్ వైరస్‌కేసులు

**ముంబయి, ఫిబ్రవరి 11:** మహారాష్ట్రలో గులియన్‌బారే సింద్రోమ్ (జిబిఎస్) కేసులు పెరుగుతున్నాయి. ప్రపంచ దేశాల్లో కరోనా సృష్టించిన కల్లోలం తర్వాత మళ్లీ ఈకొత్తపేరు ఇపుడు గడగడలాడిస్తోంది. ఏరోగం ఎంత విధ్వంసంచేస్తుందోనని హడలెత్తిపోతున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం జిబిఎస్ వ్యాప్తి అందోళన కలిగిస్తోంది మహారాష్ట్రలో ఈ జిబిఎస కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పట వరకూ రాష్ట్రంలో 192 గులియన్ బారే సింద్రోమ్ అనుమానిత కేసులు నమోదు అయ్యాయి. వాగిలో 167 కేసులు నిర్ధారణ అయినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇక ఈ వైరస్ కారణంగా ఏడు మరణాలు కూడా నమోదయ్యాయి. అందులో ఒకరు జిబిఎస్ కారణంగానే మరణించినట్లు నిర్ధారణ అయింది. మిగిలిన ఆరు కేసులపై అనుమానాలు ఉన్నాయని అధికారులు చెపుతున్నారు. 167 కేసుల్లో పూణె కార్పొరేషన్‌పరిధిలో 39, ఇతర గ్రామాల నుంచి 91 పింప్రిచించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి 29, పూణె గ్రామీణప్రాంతంలో 25, ఇతర జిల్లాలనుంచి 8 కేసులు రికార్డయ్యాయి. ప్రస్తుతం 48మంది రోగులు ఐసియులో చికిత్సపొందుతున్నారు. వారిలో 21 మంది వెంటిలేటర్లపై ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇక చికిత్స అనంతరం సుమారు 91 మంది బాధితులు ఆసుపత్రులనుంచి డిశ్చార్జి అయినట్లు వెల్లడించారు. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో మహారాష్ట్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభావితప్రాంతాల్లో నిఘాను పెంచి నివారణచర్యలు వేగవంతంచేసింది. పూణె కార్పొరేషన్, సింహగడ్ రోడ్డు లోని నాందేడ్ గ్రామం, ధయారి పరిసర ప్రాంతాల్లో 30 ప్రైవేటు నీటిసరఫరా ప్లాంట్లను సీజ్‌చేసింది. జిబిఎస్ వ్యక్తి రోగనిరోధక వ్యవస్థపై తీవ్ర స్థాయిలో దాడిచేస్తుంది. తద్వారా నాడీవ్యవస్థన ప్రభావితంచేస్తుంది. అందుకే దీన్ని ఆటో ఇమ్యూన్ సింద్రోమ్ అని అంటారు. వీటివల్ల బాధితుడిలోని నరాలు కండరాలు బలహీనంగా మారతాయి. వైరల్ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లు సోకినవారు అలాంటి సమయంలో ఈ గులియన్ బారే సింద్రోమ్ బారినపడే ప్రమాదం ఉంది.

దీనివల్ల రోగి నాడీవ్యవస్థ నిర్వీర్యం అవుతుంది. పాదాలనుంచి మొదలై పైవరకూ ఈ సింద్రోమ్ పాకుతుంది. కాళ్లనుంచి శరీరంలోని ఒక్కోభాగం కదలిక లేకుండాపోతుంది. కండరాలు బలహీనమవుతాయి. భరించలేని నొప్పితో బాధపడతారు. విపరీతమైన నిస్సత్తువ ఆవహిస్తుంది. ఎక్కువగా పురుషుల్లోనే ఈ సింద్రోమ్ కనిపిస్తుంది. అన్ని వయసులవారికి ఈ జిబిఎస్ ముప్పు పొంచి ఉంటుంది.

ప్రధానమైన లక్షణం అత్యంత నీరసంగా ఉంటుందని ఎన్‌ఐఎన్‌డిఎస్ సంస్థ ప్రకటించింది. తొలిదశలో మెట్లెక్కుతున్నా, నడుస్తున్నా కూడా విపరీతమైన నీరసం రావడాన్ని తొలిలక్షణంగా భావించవచ్చని వైద్యనిపుణులు చెపుతున్నారు.



## డబుల్‌ఇంజన్ సర్కారు డబుల్ తప్పిదాలే!

### యుపి తొక్కిసలాటపై ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** మహాకుంభ్ నిర్వహణలో యాజమాన్య లోపాలు అనేకం ఉన్నాయని, ఇప్పటికీ ఎంతమంది తొక్కిసలాటలో చనిపోయారన్న తుది గణాంకాలను విడుదలచేయలేకపోతోందని యుపి ప్రభుత్వంపై అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. డిజిటల్ వ్యవస్థలను అమలుచేస్తున్నామన్న ప్రభుత్వం తన సాంకేతికతతో ఎంతమంది చనిపోయారో కూడా గుర్తించలేకపోయిందని, ఎంతోభారీ ఎత్తున డిజిటైజేషన్ సాయంతో ప్రచారం చేసుకున్నదని తీరా వాస్తవాల్లోకి వెళ్లితే సమాచార లోపం కనిపిస్తోందని కన్నౌజ్ ఎంపి అఖిలేష్ అన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం డబుల్ తప్పిదాలు చేస్తోందని ఎద్దేవాచేసారు. కుంభ్‌లో మొదటిసారిగా భక్తులు 300 కిలోమీటర్లమేర ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుపోయారని సరిహద్దులు సీల్‌చేసారని, ఇదేనా వికసిత్ భారత్ అంటే అని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. కనీసం ట్రాఫిక్‌ను కూడా సరిచేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని భూమిపైనే ఏమీ చేయలేని ప్రభుత్వం ఇక చంద్రునిపై ఏంచేస్తుందని అఖిలేష్ ఎద్దేవాచేసారు. ఇపుడు ఆ డ్రోన్లు ఎక్కడ ఉన్నాయని డిజిటైజేషన్‌గురించి పెద్దఎత్తున ప్రచారంచేసుకుంటున్నామని, మహాకుంభ్‌లో ఆచూకీ గల్లంతయినవారు, చనిపోయిన వారి తుదిగణాంకాలు కూడా విడుదల చేయలేని అదునాతన సాంకేతిక వ్యవస్థలో మనం ఉన్నామా అంటూ ఆయన మండిపడ్డారు. యుపిలో డబుల్ ఇంజన్‌ప్రభుత్వం ఉందని చెప్పుకుంటున్నారని, అయితే ఈ డబుల్ ఇంజన్ ప్రభుత్వం డబుల్ తప్పిదాలు చేయడంలో ఆరితేరిపోయిందని అన్నారు. ప్రతి12 ఏళ్లకోసారి ఈ మెగా కార్యక్రమం జరుగుతున్నదని, అలాంటప్పుడు ముందుగానే ఎందుకు జాగ్రత్తలు ప్రణాళికలు తీసుకోలేదని, 45 రోజుల పాటుజరిగే ఈ వేడుకను ఇలాగేనా నిర్వహించడం అని లోక్‌సభలో అఖిలేష్ ప్రశ్నించారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 44 కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమంలో స్నానమాచరించినట్లు చెపుతున్నారని మరిన్ని భద్రతా చర్యలు చేపట్టని పరిస్థితుల్లో మరింతగా ప్రమాదాలు జరుగుతాయని యుపి ప్రభుత్వం ఇందుకు జవాబుదారి కావాలని అన్నారు.

## రూ.72కోట్ల ఆస్తి రాసిచ్చిన సంజయ్‌దత్ వీరాభిమాని

**ముంబయి, ఫిబ్రవరి 11:** సినీ హీరోలకు విపరీతమైన ఫాలోయింగ్ ఉంటుందన్నది మనందరికీ తెలిసిందే. అభిమాన హీరోలకోసం చావకొట్టుకోడంకూడా చూస్తున్నాం. కొందరు అభిమానులు ప్రాణాలు సైతం పోగొట్టుకుంటున్న సంగతి తెలిసిందే. కానీ తాను అభిమానించే హీరోకు ఏకంగా కోట్ల రూపాయల విలువైన ఆస్తులను రాసివ్వడం ఎప్పుడూ లేదు. కానీ ఇది వాస్తవమే. ముంబయికిచెందిన నిషా పాటిల్‌కు బాలివుడ్ హీరో సంజయ్‌దత్ అంటే విపరీతమైన అభిమానం. ఆయన ప్రతిసినిమా లెక్కలేనన్ని సార్లుచూసింది. ఇటీవలే ఆమె కన్నుమూసింది. ఆమె వయసు 62 ఏళ్లుకాగా ఆమె పేరిట సుమారు 72 కోట్లరూపాయల విలువైన ఆస్తులున్నాయి. తనకు చివరిరోజులు దగ్గరపడుతున్నాయనే విషయం గ్రహించిన నిషా పాటిల్ 2018లోనే తన ఆస్తి బ్యాంకు అకౌంట్లలో ఉన్న డబ్బు సంజయ్‌దత్‌కు చెందేలా వీలునామా రాయించింది. ఆమె చనిపోయిన తర్వాత ఆమె వీలునామా దస్తావేజులు సంజయ్‌దత్ ఇంటికి వచ్చాయి. సంజయ్‌దత్ ఒక్కసారిగా షాక్‌కకు దురయ్యాడు. పరిచయంలేని వ్యక్తి ఆస్తిరాసివ్వడంచూసి చలించిపోయారు. అయితే ఆ ఆస్తిని సంజయ్‌దత్ తీసుకోలేదు. ఆ ఆస్తి తిరిగి ఆమె కుటుంబానికి చెందేలా చూడాలని తన లీగల్‌టీమ్‌కు సూచించారు.

# పంజాబ్‌లో నాయకత్వ మార్పిడి తప్పదా!



## ఆప్ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ సమావేశం

**అమృత్‌సర్,ఫిబ్రవరి 11:** ఢిల్లీఎన్నికల ఫలితాలతో పొరుగుననే ఉన్న పంజాబ్ అప్రమత్తం అయింది. పంజాబ్‌లో ఎట్టిపరిస్థితుల్లో అయినా సరే బిజెపి ఆప్ ప్రభుత్వాన్ని కూలగొడుతుందన్న భయాలు ఆపార్టీలోపెరిగాయి. దీనితో ఇపుడు కేజ్రీవాల్ ఆప్ ఎమ్మెల్యేలతో సమావేశం అయ్యారు. ఢిల్లీలోని కపుర్తలా హౌస్‌లో జరిగిన ఈ సమావేశం పలువురి దృష్టిని ఆకర్షించింది. పంజాబ్ ఆప్ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ ఎందుకు సమావేశం అయ్యారన్న అంశాలపై ఎక్కువ ఊహాగానాలు జరిగాయి. పంజాబ్ సిఎం భగవంత్‌సింగ్ మాన్ స్థానంలో కొత్త వ్యక్తిని సిఎంగా నియమించబోతున్నారన్న ప్రచారం జరిగింది. ముఖ్యంగా రాజౌరి గార్డెన్‌నియోజకవర్గంనుంచి ఎన్నికైన ఎమ్మెల్యే మంజిందర్‌సింగ్ సిర్సా ఆప్ సమావేశంపై కీలక వ్యాఖ్యలుచేసారు. పంజాబ్‌లో మాదకద్రవ్యాలు నియంత్రించడంలోను, ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా నెలనెలా ప్రతి మహిళకు వెయ్యి రూపాయలు అందచేయడంలో ఆప్ సర్కారు విఫలం అయిందని, ఈవైఫల్యాలన్నింటినీ భగవంత్‌మాన్‌పై నెట్టేసి ఆయనను పదవీచ్యుతుడిని చేయాలని కేజ్రీవాల్ భావిస్తున్నట్లు ఆరోపించారు. భగవంత్‌మాన్‌ను గద్దెదించి సిఎం పీఠంపై కూర్చోవాలనేది కేజ్రీవాల్ ఉపాయంగా ఉందన్నారు.


సమావేశం తర్వాత బయటికి వచ్చిన పంజాబ్ సింగ్ భగవంత్‌మాన్‌ను సిర్సా కామెంట్స్‌పై ప్రశ్నించగా ఆయన బిగ్గరగా నవ్వారు. తర్వాత మాట్లాడుతూ బిజెపి వారికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుకోనీయండి అన్నారు. పంజాబ్‌లో అర్హులైన ప్రతి మహిళకు రూ.1000 అందుకోబోతోందని అన్నారు. పంజాబ్‌లో 20 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని ఆ రాష్ట్ర కాంగ్రెస్‌నేత ప్రతాప్‌సింగ్ బజ్వాచేసిన వ్యాఖ్యలపైనా భగవంత్‌మాన్ స్పందించారు. కాంగ్రెస్‌నేత ప్రతాప్‌సింగ్ బజ్వా తనతో 20 మంది ఆప్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని గతమూడేళ్లుగా చెపుతున్నారని, ముందుగా ఆయన ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి ఎన్ని సీట్లు గెలిచిందో లెక్కపెట్టుకోవాలని ఎద్దేవాచేసారు. ఢిల్లీలో వరుసగా 15 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వరుసగా గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లోఒక్క ఎమ్మెల్యే సీటుకూడా గెలుచుకోలేక పోయిందని, ఈసారి ఓటుషేరుమాత్రం పెంచుకోగలిగందని కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు గుర్తించిందన్నారు. అయితే స్వయంగా తనసోదరుడు బిజెపిలో చేరితేనే బజ్వా ఆపలేకపోయారిన ఆప్ ఎమ్మెల్యేల గురించి ఆలోచిస్తున్నారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకపార్టీలో ఇలాంటి సమావేశాలు స్వసాధారణమని తాము భవిష్యత్తు కార్యాచరణపై చర్చించనున్నామని ఆప్‌నేతలు వెల్లడించారు. ఇందులో కొత్తేమీ లేదన్నారు.

# అఖనూర్ సెక్టార్‌లో మందుపాతర పేలుడు

## ఇద్దరుసైనికులు మృతి, మరొకరికి తీవ్రగాయాలు

**జమ్ము, ఫిబ్రవరి 11:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులు అమర్చిన మందుపాతరకు ఇద్దరు సైనికులు మృతిచెందారు.మరోసైనికుడు తీవ్ర గాయాలపాలయ్యారు. అఖనూర్ సెక్టార్‌లో మంగళవారం సైనికదళాలు సరిహద్దు వెంబడి గస్తీ నిర్వహిస్తుండగా మధ్యాహ్నం 3.30 గంటలసమయంలో ఈ బాంబు పేలినట్లు ఆర్మీ ఒకప్రకటనలో తెలిపింది. పేలుడుతో తీవ్ర గాయాలపాలయిన సైనికులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో ఓ కెప్టెన్ మరో సైనికుడు చికిత్సపొందుతూ మృతిచెందారు. మరో సైనికుడిచికిత్సకోసం గగనమార్గంలో ఆర్మీ ఆసుపత్రికి తరలించినట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. ఈ ఘటన తర్వాతసైన్యం ఆప్రాంతంలో అదనపు దళాలను మొహరించింది. ఎల్వోసీ వెంబడి తనిఖీలు తీవ్రతరంచేసింది. పేలుడుఘటన గురించి జమ్ములోని వైట్‌నైట్ కోర్‌యూనిట్ ఎక్స్‌వేదికగా వ్లెలడించింది. ప్రాణ త్యాగం చేసిన సైనికులకు ఆర్మీ వందనాలు అని పోస్టుచేసింది.

# ఉక్రెయిన్ ఏదో ఒకరోజు రష్యాలో కలిసిపోవచ్చు!



## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 11:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధాన్ని ఆపేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే పలుమార్లు పేర్కొన్న సంగతి విదితమే. ఈ క్రమంలో ఉక్రెయిన్ ఏదో ఒకరోజు రష్యాలో భాగం కావచ్చు.. కాకపోవచ్చు అని పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈవ్యాఖ్యలుచేశారు. 'వారు (రష్యా-ఉక్రెయిన్‌లను ఉద్దేశిస్తూ) ఒప్పందం చేసుకోవచ్చు. చేసుకోకపోవచ్చు. ఉక్రెయిన్‌లు రష్యన్‌లు కావొచ్చు.. కాకపోవచ్చు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో 500 మిలియన్ డాలర్ల డీల్‌తోపాటు అరుదైన ఖనిజాల వినియోగం అంశాన్ని ఆయన పునరుద్ఘాటించారు. ఈ పోరాటాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తున్న తన రాయబారి కీత్ కెల్లాగ్‌ను త్వరలో కీవ్‌కు పంపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇక, అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ వచ్చేవారం మ్యానిచ్‌లో జెలెన్‌స్కీతో భేటీ అవుతారని అక్కడి అధికారి తెలిపారు. దాదాపు మూడేళ్లుగా ఉక్రెయిన్-రష్యాల మధ్య యుద్ధం కొనసాగుతుంది. అయినా ఎక్కడా ముగింపు ఛాయలు కనిపించడం లేదు. ఈ క్రమంలో అధికారంలోకివచ్చిన ట్రంప్.. తాను యుద్ధాన్ని ఆపేస్తానని పలు మార్లు పేర్కొన్నారు. అందులో భాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లు శాంతిచర్చలకు రావాలని పిలుపునిచ్చారు. రష్యా చర్చలకు వచ్చేందుకు నిరాకరిస్తే.. ఆంక్షలు విధిస్తానంటూ హెచ్చరికలు సైతం చేశారు.

ఇదిలా ఉండగా.. ఇటీవల పుతిన్‌తో తాను ఫోన్‌లో మాట్లాడానని ట్రంప్ స్వయంగా తెలిపారు. యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆపాలని పుతిన్ కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు.. ఉక్రెయిన్‌కు అమెరికా చేస్తున్న సాయానికి.. 500 మిలియన్ డాలర్ల డీల్‌ను ప్రతిపాదించగా, దీనికి వారు సైతం అంగీకరించారన్నారు. ఈ డీల్‌లో భాగంగా కీవ్ అధీనంలోని అరుదైన ఖనిజాలను అమెరికాకు ఇవ్వాల్సి ఉంటుంది. వీటితోపాటు గ్యాస్‌ను కూడా సరఫరా చేయాల్సి వస్తుంది. తమకు ఖనిజాలు లభిస్తే.. ఆ దేశానికి అవసరమైన వాటిని అందిస్తామన్నారు.

# కవ్వింపు చర్యలతో తీవ్ర సైనిక ఘర్షణ!



## అమెరికాకు ఉత్తరకొరియా హెచ్చరిక

**ప్యాంగ్‌యాంగ్, ఫిబ్రవరి 11:** కొరియా ద్వీపకల్పంలో తీవ్ర ఉద్రిక్తతలకు కారణమయ్యేలా అమెరికా వ్యవహరిస్తోందని ఉత్తర కొరియా తీవ్రస్థాయిలో ఆరోపించింది. దక్షిణ కొరియాలో బూసాన్ రేవులో అమెరికా అణ్వాయుధ జలాంతర్గామిని నిలపడం అత్యంత ప్రమాదకరమని పేర్కొంది. తమ జాతీయ భద్రతకు వాషింగ్టన్ తీవ్రమైన ముప్పుగా కనిపిస్తోందని ప్యాంగ్‌యాంగ్ ఆరోపించింది. ఈ మేరకు కెసిఎన్ఎ న్యూస్ ఏజెన్సీ ఉత్తర కొరియా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటనను ప్రచురించింది.

'ఘర్షణ కోసం అమెరికా బలమైన ఉన్మాదానికి ఇది అద్దం పడుతోంది. వాషింగ్టన్ ప్రమాదకర కవ్వింపు చర్యలతో మేము ఆందోళన చెందుతున్నాం. ఇది కొరియా ద్వీపకల్పం చుట్టుపక్కల తీవ్రమైన సైనిక ఘర్షణకు దారితీయొచ్చు. కవ్వించేవారిపై చర్యలు తీసుకొనే మా చట్టబద్ధమైన హక్కును కచ్చితంగా వాడుకొంటాము' అని ఉత్తర కొరియా రక్షణ శాఖ ఆ ప్రకటనలో పేర్కొంది. అమెరికా గుడ్డిగా తన బలాన్ని నమ్ముకొంటోందని వ్యాఖ్యానించింది.

అమెరికాకు చెందిన యుఎస్‌ఎస్ అలెగ్జాండ్రియా జలాంతర్గామిని బుసాన్ పోర్టులో నిలిపారు. ఇందులోని సిబ్బందికి అవసరమైన నిత్యావసరాలను సరఫరా చేసేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఈ విషయాన్ని దక్షిణకొరియాకూడా ధ్రువీకరించింది. కాకపోతే.. ఈ జలాంతర్గామి రాకతో.. దక్షిణ కొరియా, అమెరికా నౌకాదళాలు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునే అవకాశం ఏర్పడుతుంది. అమెరికా పసిఫిక్ దళంలో యుఎస్‌ఎస్ అలెగ్జాండ్రియా అత్యంత కీలకమైంది. ఇది అత్యంత వేగంగా శత్రువుపై దాడి చేయగలదు. ఇందులో అమెరికాకు అత్యంత ఇష్టమైన తోమహాక్ క్షిపణులు ఉన్నాయి. మరోవైపు ఉత్తర కొరియా ప్రభుత్వ ప్రకటనపై సియోల్ స్పందించలేదు. కొరియా ద్వీపకల్పానికి అమెరికా-దక్షిణ కొరియాల సైనిక చర్యలు ప్రమాదకరమని ఆరోపించింది.

ఉత్తర కొరియా సరిహద్దుకు కేవలం 25 కిలోమీటర్ల దూరంలో వాషింగ్టన్-సియోల్ యుద్ధ విన్యాసాలు నిర్వహించాయి. దీనిపై ఆదివారం ప్యాంగ్‌యాంగ్ స్పందిస్తూ.. ఇరు దేశాలు ఊహించని పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

## బలహీనంగా ఉంటే అంతర్జాతీయ

# క్రమబద్ధత, శాంతి అసాధ్యం



### రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**బెంగళూరు, ఫిబ్రవరి 11:** అభివృద్ధి చెందుతున్న ప్రపంచ భద్రత, వినూత్న విధానాలు, బలమైన భాగస్వామ్యాలకు దారితీస్తాయని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. ఏరో ఇండియా 2025లో భాగంగా బెంగళూరులో ఏర్పాటు చేసిన 'బ్రిడ్జ్' కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ఆయన రక్షణ సామర్థ్యాల గురించి మాట్లాడారు. 'నానాటికి ప్రపంచంలో సంఘర్షణలు పెరిగిపోతున్నాయి. భవిష్యత్తులో ఏం జరుగుతుందో తెలియడం లేదు. కొత్తగా ఆయుధీకరణ, అభివృద్ధి చెందిన సాంకేతిక ఇలా ఎన్నో అంశాలు ప్రపంచాన్ని బలహీనపరుస్తున్నాయి. ప్రపంచ భద్రత వినూత్న విధానాలు, బలమైన భాగస్వామ్యాలకు దారితీస్తుందని నా ప్రగాఢ విశ్వాసం. శాంతిని పునరుద్ధరించేందుకు భారత్ ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటుంది' అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 'బలహీనంగా ఉంటే అంతర్జాతీయ క్రమబద్ధత, శాంతి సాధ్యం కాదు. కాబట్టి రక్షణ సామర్థ్యాలను పెంపొందించుకుంటున్నాం. మరింత మార్పును తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. హిందూ మహాసముద్రం ప్రాంతంలో మేమంతా సాగర్ (సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ద రీజియన్) విధానాన్ని అనుసరిస్తున్నాం. మారిటైం సెక్యూరిటీ, ఆర్థికవృద్ధి, బ్లూ ఎకానమీపై దృష్టి సారించాం. మా నిబద్ధతకు బ్రిడ్జ్ ఓ ఉదాహరణ. ప్రస్తుతం రక్షణ రంగంలో అభివృద్ధి, పరిశోధనలకు భారత్ గ్లోబల్ హబ్‌గా మారడం శుభపరిణామం. ఇది మన సామర్థ్యాలకు, ఆకాంక్షలకు నిదర్శనం' అని ఆయన పేర్కొన్నారు.

# డాలరు వర్సెస్ రూపాయి

## 3.3శాతం తరుగుదల

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** డాలరుతో రూపాయి మారకం విలువలు మరింత క్షీణించాయి. మంగళవారం కరెన్సీ మార్కెట్‌లో భారీగా తగ్గుదల కనిపించింది. లోక్‌సభలో సభ్యులు వేసిన ప్రశ్నలపై ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వకంగా సమాధానం ఇస్తూ గత ఏడాది అక్టోబరునుంచి 2025 జనవరి వరకూ 3.3శాతం క్షీణించిందని వివరించారు. కొన్ని ఆసియా కరెన్సీలకంటే తక్కువగా కూడా ఉందని మంత్రి వివరించారు. 2024 కేలండర్ సంవత్సరంలో చివరి త్రైమాసికం ప్రారంభంనుంచి కూడా ఇతర ఆసియా కరెన్సీలతోపాటు రూపాయి కూడా క్షీణిస్తోందని అమెరికా డాలర్ మరింత పటిష్టపడిందని ఆయన అన్నారు. ఇందుకు అమెరికా ఎన్నికలు కూడా ఒక కారణం అయిందని ఆయన అన్నారు.

అక్టోబరు ఒకటి నుంచి ఈ ఏడాది జనవరి నెలాఖరు వరకూ డాలర్ సూచీ ఏడుశాతం పెరిగిందని, ఇతర మేజర్ ఆసియా కరెన్సీలన్నింటికంటే డాలర్ పటిష్టంగా ఉందని ఆయన వివరించారు. ఇక భారత రూపాయి ఈ కాలంలోనే 3.3శాతం క్షీణించిందని దక్షిణకొరియా వన్, ఇండోనేసియా రూపాయిలు కూడా 8.1శాతం, 6.9శాతం చొప్పున క్షీణించాయన్నారు. ఇక అన్ని జి10 దేశాల కరెన్సీలు కూడా డాలరుతో బేరీజువేస్తే క్షీణించాయన్నారు. ఆరుశాతం కంటే ఎక్కువ క్షీణించినట్లుచెప్పారు. యూరో, బ్రిటన్ పౌండ్లతోపోలిస్తే 6.7శాతం 7.2శాతం చొప్పున క్షీణించాయని పంకజ్‌చౌదరి వివరించారు.

అమెరికా,భారత్‌లమధ్య వడ్డీరేట్లలో తేడాలుండటం కూడా రూపాయి ఒత్తిడి గురికావడానికి మరింతకారణం అని చెపుతున్నారు. అమెరికా పదేళ్ల బాండ్ల రాబడులు 74 బేసిస్ పాయింట్లకు మించాయి. భారత పదేళ్ల బాండ్లరాబడులు మాత్రం స్థిరంగానే కొనసాగుతున్నట్లు ఆర్థిక శాఖమంత్రి చెప్పారు. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు సుమారు 20 బిలియన్ డాలర్లవరకూ భారత మార్కెట్లనుంచి విత్‌డ్రాచేసుకున్నారు గత ఏడాది అక్టోబరునుంచి ఈ ఏడాది జనవరివరకూ 20 బిలియన్ డాలర్లు వెనక్కిపోయినట్లు తేలింది. ఇక భారత వాణిజ్యలోటు కూడా 31.8 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇక పిఎంజన్‌ధన్ యోజన ఖాతాలు 21.17శాతంగా భారత్‌లో ఉన్నాయన్నారు. కొవిడ్19 తర్వాతనుంచి కూడా భారత జిడిపి క్రమేపీ పెరుగుతూ వస్తోందని చెప్పారు. ఇక పన్నులు జిడిపి నిష్పత్తిపై మాట్లాడుతూ కొవిడ్ తర్వాత చేపట్టిన నిర్మాణాత్మక సంస్కరణలు అమలుచేయడంతో ప్రభావం కనిపించలేదని, పన్నురేట్లను క్రమబద్ధీకరించామన్నారు.



12-2Pg6exHMNWJQE.qxd:12-2Pg6exHMNWJQE.qxd 01/01/01 10:09 AM Page 1





స్వర్ణముఖి నదిలో చలమ ఏర్పాటు చేసిన దృశ్యం

# త్రిశూల స్నానానికి విస్తృత ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవానికి వేలాది మంది మహిళా భక్తులు వస్తారు. కాబట్టి ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని ఎంఎల్ఏ బొజ్జల సుధీర్‌రెడ్డి, ఇఇ టి.బాపిరెడ్డిలు ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. శివరాత్రి ఉత్సవాలకు ముందు నిర్వహించే ఉత్సవం ఏటి ఉత్సవం, సద్యోముక్తి వ్రతం. ఈ ఉత్సవం బుధవారం నిర్వహించనున్నారు. భారీ ఎత్తున భక్తులు హాజరుతారనే అంచనాలతో ఏర్పాట్లు చేపట్టారు. ఎంఎల్ఏ పట్టుబట్టి శాశ్వత ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఈ ఉత్సవంతో పట్టణ వాసులకు శివరాత్రి సంకేతాలు వెళతాయి. ఈ ఏడాది శాసనసభ్యుని సూచనలతో అధికారుల పర్యవేక్షణలో జరుగుతున్న మహాశివరాత్రి కాబట్టి అధికారులు ముందుజాగ్రత్తగా చక చకా పనులు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఆలయానికి ఇఓ డి.బాపిరెడ్డి కొత్త అయినా ఉత్సవాల నిర్వహణలో ఎంతో అనుభవం ఉన్న ఇఇ మురళీకృష్ణారెడ్డి సేవల్ని చక్కగా ఉపయోగించుకుంటున్నారు. అంతా సజావుగా చక చకా పనులు సాగిపోతున్నాయి. సద్యోముక్తి వ్రతానికి అ సారి విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు 15 రోజులుగా ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యేక చలమను ఏర్పాటు చేశారు. ఉత్సవాలకు సంబంధించి ఎప్పటి కప్పుడు శాసనసభ్యుడు సూచనలిస్తున్నారు.

**సద్యోముక్తి ఉత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో మహాశివరాత్రికి ముందు వచ్చే పెద్ద ఉత్సవం 'త్రిశూల స్నానం' ఈ ఉత్సవంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టినట్లే. సాధారణంగా ఈ ఉత్సవాన్ని సువర్ణముఖి నదిలో నిర్వహించటం ఆనవాయితి. ఈ ఉత్సవాల్ని ఆ రోజు నదిలో సద్యోముక్తి ప్రాధాన్యతను వివరిస్తారు. త్రిశూలాన్ని పవిత్ర సువర్ణముఖి నది జలాల్లో స్నానమాచరింపజేస్తారు. ఉత్సవర్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తారు. ఇందుకు ఏర్పాట్లు చేయుటకు ఇఓ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆదేశించారు. ఉత్సవం అనంతరం పురవీధుల్లో పంచమూర్తుల్ని ఊరేగిస్తారు.

# సినిమా ఫంక్షన్‌లో రాజకీయాలు.. ఇది మెగా వారి దగా రాజకీయం?

## కెవి.రమణ విమర్శ



**అనంతపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త బ్యూరో:** నటుడు చిరంజీవి ఒక సినిమా ఫంక్షన్‌లో జై జనసేన అని అనడం, భావ్యం కాదని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు. అలా రాజకీయాలు మాట్లాడాలనుకున్నప్పుడు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని గురించి మాట్లాడి ఉంటే అందరూ హర్షించేవారన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములు సహజం, తాను మెగా హీరో అయినా ప్రజారాజ్యాం పార్టీ పెట్టినప్పుడు కేవలం 18 సీట్లు వచ్చాయి, అదే జగన్ హీరో కాక పోయినా, కొత్తగా పార్టీ పెట్టి అధికారానికి దగ్గ రగా 67 సీట్లు వచ్చాయి. ప్రతిపక్షంలో కూర్చు న్నాడేగాని, పిరికిపంద లాగా ఇంకో పార్టీలో విలీనం చేయలేదన్నారు. 150 మేకలున్న వైసిపి, 11 మేకలకు పడిపోయిందని ప్రజా ప్రతినిధులను జంతువులతో పోల్చడం, అంటే ప్రజారాజ్యం తర పున గెలిచిన 18 మంది ఎమ్మెల్యేలు సరాసరి ఇంకో పార్టీలోకి వెళ్లిపోవడం, అంటే వారు ఏ రకానికి చెందిన జంతువులో మెగా స్టారే చెప్పా లని కెవి.రమణ నిలదీశారు. ఇలాంటి దిగజా రుడు సెటైర్లు వేయడం బట్టి తన స్థాయిని తానే దిగజార్చుకుంటున్నట్లు అయింది అన్నారు.

# వెంటనే సమగ్ర కులగణన చేపట్టాలి..

## తెలంగాణ కులగణనపై తప్పుడు నివేదిక ఇచ్చారు

## బిసివై అధినేత రామచంద్ర యాదవ్



**పుంగనూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉన్న కులగణన పకడ్బందీగా నిర్వహించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేయాలని బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. ఇటీవల తెలంగాణలో జరిగిన కులగణన పూర్తిగా అశాస్త్రీయం ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు, జనాభా శాతం ప్రకారం నిర్ణయించాలనీ ఆయన డిమాండ్ చేసారు. కులగణనపై నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి బీసీవై పార్టీ సిద్ధంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ మోహన్ రెడ్డి 2023- 24లో కులగణన చేపడతాం అని చెప్పి తప్పుడు ప్రకటనలు ఇచ్చి దానిపైన ఎటువంటి నిర్ణయం తీసుకోలేదనీ రామచంద్ర యాదవ్ దుయ్య బట్టారు.. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక సంస్థల రిజర్వేషన్లు సంబంధించి ఎటువంటి శాస్త్రీయత లేకుండా 34 బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడము మోసగించడమే అవుతుందన్నారు.

# జెఇఇ మెయిన్-2025 సెషన్1 ఫలితాల్లో శ్రీచైతన్య సంచలన రికార్డ్

## సబ్జెక్టుల వారీగా 100 పర్సంటైల్ సాధించిన విద్యార్థులు 42 మంది

## మల్టిపుల్ సబ్జెక్టుల్లో 100 పర్సంటైల్ సాధించిన విద్యార్థులు 8 మంది

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి11:** ప్రాథమిక సమాచారం మేరకు ఎన్‌టిఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్ సెషన్1 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు.

ఈసారి శ్రీచైతన్య విద్యాసంస్థలు జేఈఈ 2025లో సంచలనం సృష్టించాయి. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమెస్ట్రీ సబ్జెక్టుల్లో అత్యధికంగా 42 మంది శ్రీచైతన్య విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించారు.

అలాగే అత్యధికంగా మల్టిపుల్ సబ్జెక్టుల్లో 100 పర్సంటైల్ 8 మంది విద్యార్థులచే సాధింపజేసే జెఈఈలో మరోసారి తన సత్తా చాటుకున్నారు. సబ్జెక్టుల్లోనూ పర్సెంటైల్‌లోనూ అత్యధికంగా 100 పర్సెంటైల్ సాధించిన ఘనత శ్రీచైతన్యదే. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ నేటి పర్సంటైల్ మాత్రమే కాకుండా రాబోయే ర్యాంకుల్లో సైతం శ్రీచైతన్య విద్యార్థులు మరోసారి తమ సత్తా చాటుతారని, ఇంతటి ఘన విజయాలను కారణం మా విద్యార్థుల నిరంతర కృషితో పాటు అనితర సాధ్యమైన ప్రోగ్రాములు, ప్రణాళికలు, మైక్రో షెడ్యూల్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, ఇన్ఫినిటీ లెర్న్ ఆన్‌లైన్ యాప్, దేశంలో టాప్ ఫ్యాక్టరీ శిక్షణ వల్లనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు.

# బాటిళ్ల గరిష్ట ధర పెంపు రూ.10

## ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్

**విజయవాడ.ఫిబ్రవరి11,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్ మద్యం బాటిళ్ల ధర పెంపు గురించి వస్తున్న సమాచారంపై స్పష్టత ఇచ్చారు. అసలు ధర పెంపు కేవలం రూ.10మాత్రమే అని ఆయన తెలిపారు. అలాగే, బ్రాండ్ లేదాపరిమాణం (క్వార్టర్/హాఫ్/ ఫుల్ బాటిల్) అనేదానితో సంబంధం లేకుండా, అన్ని బాటిళ్లపై రూ.10 మాత్రమే పెరిగిందని స్పష్టం చేశారు. కొంతమంది రూ.15లేదా రూ.20 పెరిగిందని తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని, అది నిజంకాదని తెలిపారు. ప్రజలు వాస్తవాలను తెలుసుకొని అపోహలకు గురి కాకూడదని విజ్ఞప్తిచేశారు.

తాజా ధరల వివరాలను అన్ని షాపుల్లో ప్రదర్శించాలని దుకా ణదారులకు ఆదే శాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. బీరు, రూ 99 మద్యం సీసాలపై ఎటువంటి పెంపు లేదన్నారు.

### రసవత్తరంగా ఐఎ అండ్ ఎడి సౌత్ జోన్ టోర్నమెంట్

# ఉత్కంఠ మ్యాచ్‌లో ఆంధ్ర, తెలంగాణ జట్టుపై తమిళనాడు విజయం

## రెండో మ్యాచ్‌లో కేరళ జట్టుపై కర్ణాటక ఘన విజయం

## ప్రతి బంతిని బౌండరీకి తరలించాలన్న తపనతో పోటాపోటీగా పరుగులు చేస్తున్న యువ క్రీడాకారులు



ఆంధ్ర,తెలంగాణ సంయుక్త జట్టు,తమిళనాడు జట్ల మధ్య మ్యాచ్

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో ఇండియన్ ఆడిట్స్.అకౌంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళగిరి ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతోన్న ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ 2025 లో భాగంగా రెండో రోజు జరిగిన రెండు మ్యాచ్ లు ఉత్కంఠభరితంగా సాగాయి. మంగళవారం ఉదయం 9 గం.లకు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల జట్టు, తమిళనాడు రాష్ట్ర జట్టు మధ్య తొలి మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన తమిళనాడు రాష్ట్ర జట్టు బౌలింగ్ ఎంపిక చేసుకోగా బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్రా తెలంగాణ రాష్ట్ర జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసింది. ఆంధ్రా తెలంగాణ రాష్ట్ర జట్టు బ్యాట్స్‌మెన్ యష్ కొటారి 57 బంతుల్లో మూడు సిక్స్ లు, ఏడు ఫోర్లతో 77 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. తరుణ్ 27 పరుగులు చేశారు. తమిళనాడు జట్టుకు చెందిన అశ్విన్ బాలాజీ 4 ఓవర్లలో 39 రన్స్ ఇచ్చి 2 వికెట్లు పడగొట్టగా రవితేజ డీబీ 4 ఓవర్లలో 45 పరుగులిచ్చి 2 వికెట్లు తీశారు. రాహుల్ బుద్ధి 1 వికెట్ తీసి 12 పరుగులు ఇచ్చారు. అశ్వత్ శ్రీధర్ 3 ఓవర్లలో కేవలం 6 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీసి స్కోర్ కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం 155 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన తమిళనాడు జట్టు ఐదు వికెట్ల తేడాతో ఆంధ్రా, తెలంగాణ జట్టుపై విజయం సాధించింది. తమిళనాడు జట్టు 18 ఓవర్లు ముగిసే నాటికి నాలుగు వికెట్లు కోల్పోయి 128 పరుగులు చేసింది. తమిళనాడు జట్టు లక్ష్యం చేరేందుకు చివరి రెండు ఓవర్లలో 12 బంతుల్లో 27 పరుగులు చేయాల్సి రాగా 19వ ఓవర్లో నాలుగు పరుగులు మాత్రమే చేయటంతో చివరి ఆరు బంతుల్లో 23 పరుగులు చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఆంధ్రా,తెలంగాణ జట్టు గెలుస్తుందనుకున్న తరుణంలో మొదటి రెండు బంతులు బాట్స్ మెన్ ఫ్రాన్సిస్ రోకిన్స్ వరుసగా సిక్స్ లు కొట్టడంతో లక్ష్యం క్రమంగా తగ్గింది. మూడో బంతికి క్యాచ్ అవుట్ కాగా చివరి మూడు బంతుల్లో 11 పరుగులు చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో బ్యాటింగ్ కు వచ్చిన విఘ్నేష్ సింగిల్ తీయగా వేదాంత్ భరద్వాజ్ వరుసగా ఫోర్, సిక్స్ కొట్టడంతో విజయం తమిళనాడు జట్టును వరించింది. తొలి మ్యాచ్ లోనూ అద్భుత ప్రదర్శన కనబర్చిన వేదాంత్ భరద్వాజ్ రెండో మ్యాచ్ లోనూ తనదైన శైలిలో ఆడి కేవలం 53 బంతుల్లో 3 సిక్స్ లు, 4 ఫోర్లతో 62 పరుగులు సాధించారు. అబ్దుల్ బాజిత్ 24 బంతుల్లో 3 సిక్స్ లు, 2 ఫోర్లతో 33 పరుగులు చేశారు. మధ్యాహ్నం కర్ణాటక, కేరళ మధ్య జరిగిన మ్యాచ్ లో మొదట టాస్ గెలిచిన కర్ణాటక ఫీల్డింగ్ ఎంచుకొంది. ఈ క్రమంలో బ్యాటింగ్ కు దిగిన కేరళ నిర్దేశిత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 127పరుగులు చేసింది. కేరళబ్యాట్స్‌మెన్స్ సచిన్ 29 పరుగులు, శ్యామ్సన్ 24 పరుగులు చేశారు. కర్ణాటక బౌలర్స్ దర్శన్ 4 ఓవర్లలో 21 రన్స్ ఇచ్చి 3 వికెట్లు పడగొట్టగా అర్జున్ గౌడ 4 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొ ట్టారు. ఏఎం కిరణ్ 4 ఓవర్లలో 18 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన కర్ణాటక కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 128 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో కర్ణాటక బ్యాట్స్ మెన్ అభిరాత్ రెడ్డి 37 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్ లతో 50 పరుగులు చేయగా అర్జున్ హుయసాలా 25 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టి 41 పరుగులు చేశారు. ఎస్ఎస్ 21 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్ లతో 29 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. కేరళ బౌలర్లలో మణికృష్ణన్ 25 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టగా, మిథున్ 29 పరుగులు ఇచ్చి 1వికెట్ పడగొట్టారు. అంతి మంగా కర్ణాటక విజయాన్ని ఆపలేక పోయారు. బుధవారం ఉదయం 9 గం.లకు కేరళ మరియు తమిళనాడు జట్ల మధ్య,అనంతరం మధ్యాహ్నం 1 గం.లకు ఆంధ్రా తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాలమధ్య జరగనున్నాయి. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్స్ భాస్కర్ కల్లూరు, కిషోర్ రెడ్డి, ఆర్. శ్యామ్, రాకేష్ నాయక్, ఎన్. నిఖిలలు అభినందించారు. మెరుగైన ఆటతీరు కనబర్చిన టీమ్ ను ప్రశంసించారు.

# 'కల్తీ నెయ్యి పాపం'లో అసలు సూత్రధారులెక్కడ!?

## డ్రైవర్లే డైరెక్టర్లుగా పాత్రధారులు

## మొత్తం తప్పిదాలకు కీలక టార్గెట్‌ల అరెస్టులేవి?



**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతే పవిత్రంగా తయారుచేసే లడ్డూలకు కల్తీ నెయ్యి సరఫరా చేసినా టిటిడిలో పట్టించుకోని పాపంలో కీలక సూత్రధారులను తేల్చే పనిలో సిబిఐ సిట్ అధికారులు వ్యూహాత్మకంగా ముందుకు కదుఉతున్నారు. ఇప్పటికే ఈ కల్తీనెయ్యి బాగోతంలో తమిళనాడు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తర ప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పూనంబాక)సిఇఒ అపూర్వవినయ్‌కాంత్ చావ్డాలను సిబిఐ అధికారులు కటకటాల్లోనికి పంపారు. ఇంకా వైష్ణవీ డైరీకి సంబంధించి నెయ్యి సరఫరా కేసులో లారీ డ్రైవర్లే డైరెక్టర్లుగా కాగితాలపై చలామణి అయ్యి ఈ లోపాయికారి ఒప్పందం, తప్పిదాలు చేశారనేది సిబిఐ విస్తుపోయే నిజాలు సేకరించింది. గత ఐదేళ్లలో నాణ్యతలేని, కల్తీ నెయ్యి తక్కువ ధరకు సరఫరా చేస్తామని డైరీల యాజమాన్యం, కాంట్రాక్టర్లు ఆసక్తిచూపడం, కల్తీ నెయ్యేగాక ఏకంగా జంతువుల కొవ్వు, పామాయిల్, పందికొవ్వు , చేపనూనెతో బాటు ఇతరత్రా సోయాబీన్, పొద్దు తిరుగుడు, ఆలివ్, గోధుమబీన్, మొక్కజొన్న, పత్తిగింజలతో నూనె వినియోగించారనేది నిందితుల రిమాండ్ రిపోర్టులో చోటుచేసుకున్న అంశం. గత ఐదేళ్ళలో పనిచేసిన టిటిడి అధికారులు, గత ధర్మకర్తలమండలికి ఈ వాస్తవాలు తెలియవా?!తెలిసినా కమీషన్ల కోసం కక్కుర్తిపడి నోరుమూసుకుని పాలనసాగించారా అనేదిసిబిఐ సేకరించిన ఆధారాల్లో కీలకంగా మారాయి. 2019లో రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో తొలుత రెండుసంవత్సరాలు స్వయాన జగన్ బాబాయి ,మాజీ ఎంపి వైవి సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరించారు. టిటిడిలో ఏకంగా జెఇఒ పోస్టును అప్‌గ్రేడ్ చేసి అదనపు ఇఒ పోస్టును సృష్టించి కేంద్రంలోని రక్షణ విభాగంలో ఉన్న ఏవి ధర్మారెడ్డిని తిరుమలకు తీసుకువచ్చారు. ఆ స్థానంలో ఏకంగా అదనపు ఇఒగా నియమించి పాలన సాగించారు. అప్పట్లో టిటిడి ఇఒగా డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి నియమితులై రెండేళ్ళు పాలన సాగించారు. ఇదంతా యధావిధిగా జరుగుతూ సామాన్యభక్తులకు సౌకర్యాలు కల్పించడంలో రాజీలేని ధోరణితో పనిచేశామని బాకా ఊదుకున్నారు. అయినా గత మూడేళ్ళలో భక్తులు లడ్డూల నాణ్యత, రుచిపై తీవ్రస్థాయిలో అసహనం, అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో సుబ్బారెడ్డి హయాంలోనే టిటిడికి నెయ్యిసరఫరా చేసిన కర్నాటక కెఎంఎఫ్ నందిని డైరీ కూడా ఉంది. 2021 మార్చిలో జరిగిన టెండర్లలో నందిని ఎల్ 3గా నిలిచింది. అయినా ఎల్ 1, ఎల్ 2 కేటగిరిలో టిటిడికి అవసరమైన నెయ్యిలో కెఎంఎఫ్ 20శాతం సరఫరా చేసిందని టిటిడి వెల్లడి. ఆపై ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రీమియర్ ఎల్ 1,ఎల్ 2 ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేసే టెండర్ దక్కించుకున్నాయి. తిరుమలలో లడ్డూ తయారీకి ప్రతిరోజూ 500లీటర్ల వరకు నెయ్యిని వినియోగిస్తుంది. ఇ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా నెయ్యి సరఫరా చేసుకునే టిటిడి నెయ్యినాణ్యత పరీక్ష ల్యాబ్ తిరుమలలోనే ఉంది. అప్పట్లో కొంతవరకు లడ్డూల నాణ్యతపై దుమారం రేగుతూనే ఉన్నా చివరకు 2023లో ధర్మకర్తలమండలి మార్పు జరిగింది. ఈ మార్పుతో టిటిడిలో పూర్తిగా నెయ్యి సరఫరాలో నాణ్యతలేదని, దీనివెనుక టిటిడిలో ఓ ఉన్నతాధికారి హస్తం, తమిళనాడుకు చెందిన ఓ నేత ప్రమేయం కూడా ఉందని సిబిఐ దర్యాప్తు అధికారులకు విస్తుబోయే నిజాలు రాబట్టారు. అయినా కల్తీ నెయ్యి సరఫరా జరగడం,దానిని అలాగే తనిఖీలు చేయకుండా వినియోగించడంలో టిటిడిలో అసలు పాపం ఎవరిదనేది సిబిఐ సిట్ త్వరలోనే తేల్చి వారిని పట్టుకునే పనిలో నిమగ్నమైంది. బయటి మార్కెట్లో గత ఐదేళ్లలో కూడా నాణ్యమైన నెయ్యి కిలో వెయ్యిరూపాయల వరకు ధర పలికినా టిటిడికి కొన్ని డైరీలు కాంట్రాక్టర్లు కిలో 320రూపాయల నుండి 411రూపాయలకే ఎలా సరఫరా చేయగలిగారనేది ఇప్పుడు అరెస్టయిన నిందితుల నుండి కూడా వివరణ సమాధానం రాబట్టారు. ఇంకా ఇప్పుడు దేవుని లెక్కల్లో కల్తీనెయ్యి కేసులో కీలక సూత్రధారుల అరెస్టులు తప్పవనేది పెనుదుమారం రేపుతోంది.

# సీమ రైల్వేడివిజన్‌లో వందశాతం విద్యుద్దీకరణ పూర్తి

## డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న డిఆర్ఎం గుప్తా

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో విద్యుదీకరణ వందశాతం పూర్తయిందని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా వెల్లడించారు. భారతీయ రైల్వేలో విద్యుదీకరణ ప్రస్థానం ప్రారంభమై శతాధిక వసంతాలు అయిన సందర్భాన్ని పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ట్రాక్షన్ విభాగం మంగళవారం వందేళ్ల పండుగను స్థానిక రైల్వే ఉన్నత పాఠశాల ఆవరణలో ఆనందోత్సహాల మధ్య ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ట్రాక్షన్ విభాగం సీనియర్ డిఇఇ సుదర్శన్‌రెడ్డి నివేదికను సమర్పించారు.

ఈ నెల 9న స్థానిక రైల్వే ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం,వకృత్వము, అబ్జెక్టివ్, వ్యాసరచన పోటీలను నిర్వహించింది. వీటిలో మొత్తం 14పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా,ఏడు పాఠశాలలకు చెందిన 26మంది విద్యార్థులు ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారన్నారు. విజేతలకు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా,అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిఇఇలు సుదర్శన్‌రెడ్డి,సీనియర్ డిపిఓ క్యాప్రియల్ అరోరా,ప్రిన్సిపల్ మధుసూధన రావులు జ్ఞాపికలను ప్రధానం చేశారు. ఈ సమావేశంలో ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు వీరయ్య, యల్లయ్య, మనోజ్,శ్రావణ్ కుమార్,రామిరెడ్డి,అభిరామ్,ముఖేష్ కుమార్ నగార్,మణికంఠ,మంగాచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశంలో విద్యుదీకరణ వందేళ్ల ప్రస్థానం, రాబోయే కాలంలో విద్యుత్ రైళ్ల అవసరాల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, సీనియర్ సబార్డినేట్లు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా,అదనపు డిఆర్ఎం సుధాకర్‌లు మీడియాతో మాట్లాడుతూ గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో వంద నుంచి 250విద్యుత్ రైలు ఇంజన్‌లకు మరమత్తులు నిర్వహించేందుకు అనువుగా విద్యుత్ లోకో షెడ్డు నిర్మాణపు పనులు 85శాతం మేర పూర్తి అయ్యాయన్నారు. మిగిలిన పనులు సైతం వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.

# వాట్సప్‌ద్వారా దుర్గమ్మ భక్తులకు సేవా సౌకర్యం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** దుర్గమ్మ భక్తులు ఇకపై వాట్సప్‌ద్వారా తమకు కావాల్సిన సేవలు బుకింగ్, విరాళాలు అందించవచ్చని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. 9552300 009 వాట్సప్ నెంబర్‌కు హాయ్ అనే మెసేజ్ పంపితే భక్తులకు కావాల్సిన సేవలను బుక్ చేసుకోవచ్చన్నారు.


### నేడు గిరి ప్రదక్షణ

నేడు మాఘశుద్ధ పౌర్ణమి పర్వదినాన గిరి ప్రదక్షణను నిర్వహిస్తామని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. ఉదయం 5.55 గంటలకు ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసి యున్న శ్రీ కామధేను మాత ఆలయం వద్ద ఈ గిరి ప్రదక్షణ ప్రారంభమవుతుందని భక్తులు విశేషంగా పాల్గొని దుర్గమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఇఓ తెలిపారు.

# జెఇఇ మెయిన్-2025 (సెషన్ 1)లో నారాయణ ఆల్‌టైమ్ రికార్డ్!

## 300 మార్కులకుగాను 300 మార్కులతోపాటు.. 100 పర్సంటైల్ సాధించిన నారాయణ విద్యార్థి బణి బ్రత మాజి

## దేశవ్యాప్తంగా 14 మంది 100 పర్సంటైల్ సాధించగా వారిలో ఐదుగురు నారాయణ విద్యార్థులే




**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మంగళవారం విడుదలైన జెఈఈ మెయిన్-2025 తొలి విడత ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) వెల్లడించింది. యావత్ భారతదేశం నుండి మరి ఏ ఇతర విద్యాసంస్థ సాధించనటువంటి అరుదైన ఘనతను నారాయణ తన పేరున లిఖించుకుంది. 300 మార్కులకుగాను 300 మార్కులతో 100 పర్సంటైల్లో నారాయణ విద్యార్థి బణి బ్రత మాజి ఆల్‌టైమ్ రికార్డుతో చరిత్ర సృష్టించాడు. అంతే కాకుండా ఆయుష్ సింఘాల్, కుషాగ్ర గుప్తా,విషద్ జైన్, షివిన్ వికాష్.. 100 పర్సంటైల్ సాధించి పూర్తి అధిపత్యం ప్రదర్శించారు. అదేవిధంగా దేశ వ్యాప్తంగా 14 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించగా వారిలో ఐదు మంది నారాయణ విద్యార్థులు కావటం గమనార్హం అని తెలిపారు. అలాగే 8 రాష్ట్రాల్లో (తెలంగాణ, కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్ర, పంజాబ్, చత్తీస్‌ఘడ్, తమిళనాడు, గుజరాత్) స్టేట్ టాపర్స్‌గా నిలిచారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలియజేశారు. వీరిలో ఎక్కువ మంది నారాయణ స్కూల్స్‌లో చదివిన విద్యార్థులే కావటం గమనార్హం. ఇలా ఎందరో విద్యార్థులు నారాయణలో చదివి తమ కలలను సాకారం చేసుకుంటున్నారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు తెలియజేశారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా రూపుదిద్దిన ఎన్‌లెర్న్ యాప్ ద్వారానే ఈ విజయం సాధ్యపడిందని వివరించారు. జాతీయస్థాయిలో నిర్వహించబడే జెఈఈమెయిన్ పరీక్ష కొరకు నారాయణ అందిస్తున్న అనితర సాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్స్, పటిష్ట ప్రణాళిక, స్టడీమెటీరియల్ మరియు నిబద్ధతతో కూడిన వారాంతపు పరీక్షల వల్లనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా ఎన్‌లెర్న్ యాప్‌ను రూపొందించటం జరిగిందన్నారు. దీని ద్వారానే ప్రాక్టీస్ మరియు అనాలసిస్ జరుగుతోందన్నారు. వీటి కోసం ప్రతి క్యాంపస్‌లో ప్రత్యేకంగా కంప్యూటర్ ల్యాబ్‌ను తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు. ప్రతిష్టాత్మక ఐఐటిలలో ప్రవేశం కొరకు నిర్వహించే జెఈఈ అడ్వాన్స్‌డ్ కొరకు కేవలం నారాయణ విద్యాసంస్థలకు చెందిన అత్యధిక శాతం విద్యార్థులు జెఈఈ మెయిన్ నుండి క్వాలిఫై కావటం గర్వంగా ఉందని వారు పత్రికా ముఖంగా తెలిపారు. అందుకే ఐఐటీకి కేరాఫ్ అడ్రస్ నారాయణే అని మరోసారి నిరూపించామన్నారు.

12-2P□g7exHMNWJQE.qxd:12-2P□g7exHMNWJQE.qxd 01/01/01 10:08 AM Page 1



# ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాభివృద్ధికి ఐగోట్ కర్మయోగి పోర్టల్

## గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అమలు కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాభివృద్ధికి ఐగోట్ కర్మయోగి పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ సాధనలో భాగంగా నైపుణ్యాభివృద్ధికి, మానవ వనరుల అభివృద్ధికి ఇది ఒక వ్యూహాత్మక సాధనంగా ఉపయోగపడుతుంది. ఇటీవల, కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ (దితీది) మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. దీనిలో భాగంగా ఐగోట్ కార్యక్రమాన్ని రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేయనున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ అందించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్ సొసైటీ మరియు కెపాసిటీ బిల్డింగ్ పాలసీ 2025ను మంత్రివర్గం ఆమోదించింది. రాష్ట్రంలోని వివిధ శాఖల నుండి సుమారు 8.2 లక్షల మంది ఉద్యోగులు ఇప్పటికే ఐగోట్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఐగోట్ కర్మయోగి అనేక కీలక లక్షణాలను కలిగి ఉంది. ఇది ఆన్‌లైన్, ఫ్లెక్సిబుల్ మరియు స్వీయవేగ అభ్యాసానికి అవకాశం కల్పిస్తుంది. పనితీరు మెరుగుదల మరియు ఏఐతో నడిచే ప్రొఫైల్ ఆధారిత సిఫార్సులకు అనుసంధానించబడిన నైపుణ్యంఆధారిత అభ్యాస విధానాన్ని అనుసరిస్తుంది. ఈ కార్యక్రమాల సమర్థవంతమైన అమలు కోసం ఒక ప్రత్యేక కమిటీని కూడా నియమించారు. ఈ కమిటీలో మంత్రులు నారా లోకేష్,పయ్యావుల కేశవ్, పొంగూరు నారాయణ సభ్యులుగా ఉన్నారు. కర్మయోగి ఉద్యమంలో చేరి 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మంచి పరిపాలన ఆవిష్కరణ కేంద్రంగా మార్చే కార్యక్రమంలో భాగస్వాములు అవ్వండి అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు.




రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించే నకిలీ విత్తనాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని వ్యవసాయ శాఖ అధికారులను సిఎం ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రులు మరియు కార్యదర్శుల సదస్సులో భాగంగా వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఈ ఆర్థిక సంవత్సరం జనవరి మాసంతానికి సాధించిన ప్రగతి మరియు మిగిలిన రెండు మాసాల్లో అమలుపరచాల్సిన కార్యాచరణ ప్రణాళికలను ఆ శాఖ ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నకిలీ విత్తనాల సమస్య జఠిలంగా మారిందని వ్యవసాయ శాఖ , పౌర సరఫరాల శాఖ మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా ఆయన తీవ్రంగా స్పందించారు. మర్కెట్ లో నకిలీ విత్తనాలను విక్రయించే వారిని గుర్తించి వారి లైసెన్సు రద్దు చేయడంతో పాటు పెద్ద మొత్తంలోజరిమానాలు విధించాలని ఆదేశించారు.

**ప్రజా ఫిర్యాదుల విషయంలో అలసత్వం వద్దు**


ప్రజల నుంచి అందిన అర్జీలు, ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించరాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. **శ్రీకాకుళం, పార్వతీపురం, చిత్తూరు జిల్లాల నుంచే ఎక్కువ..**

శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, చిత్తూరు జిల్లాల నుంచే అత్యధికంగా అర్జీలు ఉన్నాయి. పల్నాడు, కృష్ణా జిల్లాల నుంచి అతి తక్కువ ఫిర్యాదులు వచ్చాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పీజీఆర్ ఎస్ గ్రీవెన్స్‌పైన ప్రజెంటేషన్ ఇచ్చారు. పీజీఆర్ ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల్లో టాప్ ఫైవ్‌లో ఉన్నవన్నీ కూడా రెవెన్యూ సంబంధిత అర్జీలే ఎక్కువ ఉన్నాయని ఆయన తెలిపారు.

ఇప్పటి వరకు మొత్తం 7,42,301 అర్జీలు వస్తే అందులో 60.7 శాతం పరిష్కారమయ్యాయని, 38.6 శాతం పరిష్కార క్రమంలో ఉన్నాయని, 0.87 శాతం ఫిర్యాదులు సమీక్షించాల్సి ఉందని చెప్పారు. రెవెన్యూలో మ్యుటేషన్లపైనే ఎక్కువగా 94,324 ఫిర్యాదులు వచ్చాయి. తర్వాత సర్వేసెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డులకు సంబంధించి 88,758, రెవెన్యూ రికార్డుల కరెక్షన్‌ల కోసం 71,059, పట్టాదారు పాసుపుస్తకాల కోసం 29,948 అర్జీలు వచ్చాయని చెప్పారు.

# పెళ్లితో ఒక్కటైన ఆంధ్ర అబ్బాయి, అమెరికా అమ్మాయి

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రేమ చిగురిస్తే చిరకాలం పరిమళిస్తోంది.ఎల్లల హద్దులు దాటిమరి రెక్కలు కట్టుకుని ఎగిరి వచ్చిన మరి రెండు హృదయాలకు తెగని మూడు ముళ్ళ బంధం వేస్తోంది.ఆంధ్రకు చెందిన అబ్బాయిని అమెరికాకు చెందిన అమ్మాయికి నడుమ వివాహబంధాన్ని వలపే వేసింది.ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన డాక్టర్ పగిడపల్లి మణి ఆనంద్ గత 15 సంవత్సరాలుగా అమెరికాలోని నశ్విలేలో ఉంటున్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ గా పని చేస్తూ పలు వ్యాపారాలను నిర్వహిస్తున్నారు. అక్కడ టీచర్‌గా పని చేస్తున్న అంబర్ తో ఆయనకు పరిచయం ఏర్పడింది. అలా ఏర్పడిన స్నేహం కాస్తా కొన్ని రోజులకు ప్రేమగా మారింది. ఒకరికొకరు తమ ఇష్టాయిష్టాలను తెలుసుకుని ఇద్దరు ప్రేమించుకున్నారు. ఇక పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. దీనికి ఇరు కుటుంబాలు కూడా అంగీకారం తెలిపాయి. దీంతో నందిగామ శివారులోని ఓ కళాశాల ప్రాంగణంలో గత రాత్రి వీరి వివాహం జరిగింది. దీనిని క్రైస్తవ సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు.పెళ్ళిలో వధువు బంధులంతా సంప్రదాయక ఆంధ్రా దుస్తులు ధరించారు.అమెరికా



అమ్మాయి ఆంధ్ర అబ్బాయి వివాహ వేడుకను చూసేందుకు పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. ఈ వేడుకకు అమెరికా నుంచి పెళ్లి కుమార్తె తల్లిదండ్రులు వారి బంధువులు కూడా హాజరయ్యారు. ప్రేమను గెలిపించుకొని బంధంతో ఒక్కటవ్వడంతో ఆ జంట ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. వరుడు నందిగామ ప్రాంతంలో విస్తారంగా విద్యా. వైద్యసేవలను అందిస్తున్న పగిడిపల్లి దేవసాయం కుమారుడు.

# మద్యం డిపోల తాకట్టు అప్పు రూ.13వేల కోట్లు

## ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

**విజయవాడ, ఫిబ్రవరి11, ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ ప్రభుత్వం మద్యం డిపోలను తాకట్టు పెట్టి తెచ్చిన అప్పుల్లో రూ.13 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ఏపీ ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. వైఎస్సార్సీపీ హయాంలో పెద్ద ఎత్తున మద్యం అక్రమాలు చేశారని మండిపడ్డారు. మద్యంలో జగన్ ప్రభుత్వం చేసిన తప్పుల్ని ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ వస్తున్నామని అన్నారు. గతంలో మద్యం నకిలీ బ్రాండ్లతోనూ రాష్ట్రంలో విక్రయాలు జరిపారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 150 కొత్త మద్యం బ్రాండ్లను విక్రయిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వానికి రూ.100- 150 కోట్ల ఆదాయం: మద్యం నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని మంత్రి కొల్లు తేల్చిచెప్పారు. అన్ని రకాల తనిఖీలు చేశాకే రాష్ట్రంలో మద్యం విక్రయాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఏఈఆర్టీ ద్వారా బాటిల్ కు రూ.10 రూపాయలు మాత్రమే పెంచామని మంత్రి వెల్లడించారు. ఈ పెంపు




ద్వారా ప్రభుత్వానికి 100 నుంచి 150 కోట్ల రూపాయల వరకు ఆదాయం వస్తుందని, అదే సమయంలో రీటైలర్లకు కూడా మార్జిన్ పెరుగుతుందని అన్నారు. త్వరలో నవోదయం కార్యక్రమం ద్వారా అక్రమ మద్యాన్ని అరికడతామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. వచ్చే ఏడాది నాటికి అక్రమ మద్య రహిత రాష్ట్రంగా ఏపీని మారుస్తామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

# బాధలున్నా... బకాయిలు చెల్లిస్తాం..

## ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలివ్వాల్సిందే, త్వరలోనే మెగా డీఎస్సీ: ఆర్థిక శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు

విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి: గత ప్రభుత్వం వల్ల ఏర్పడ్డ నష్టాలు వెంటాడుతున్నా, ఆర్థిక ఇబ్బందులు, బాధలున్నప్పటికీ కూడా కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ ఎనిమిది నెలల్లోనే రూ.22,507 కోట్ల పాత బకాయిలను చెల్లించగలిగిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇది ఈ ప్రభుత్వ నిబద్ధకు నిదర్శనమన్నారు. చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఏర్పడిందని, ఎన్నో సవాళ్లు ఇబ్బందులు ఎదురయ్యాయని, అయినప్పటికీ క్రమశిక్షణతో పాత బకాయిలను కూడా తీర్చగలిగేలా ఆర్థిక శాఖ పనిచేయడం సంతోషదాయకమని ఆ శాఖ అధికారులను ప్రశంసించారు. మంత్రులు, కార్యదర్శుల సదస్సులో ఆ శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఇచ్చిన ప్రజంటేషన్‌పైన సీఎం స్పందించారు. గత పాలకుల నిర్వాకం వల్ల ఇంకా చెల్లించాల్సి పాత బకాయిలు చాలా ఉన్నాయని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన పనికి ఆ ఇబ్బందులు ఇప్పటికీ మనల్ని వెంటాడుతన్నాయి, అయినప్పటికీ మనం ఇంకా మన పనితీరు పెంచుకుని వాటిని అధిగమించాలన్నారు. ఇన్ని ఇబ్బందుల్లోనూ మనం ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు చెల్లిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులోనూ ఎన్ని కష్టాలున్నా సరే, ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు, పింఛన్లు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. కేంద్ర సహకారంత అమరావతి, పోలవరం లాంటి పనులు కూడా చేపడుతున్నామని, క్యాపిటల్ ఎక్స్‌పిండిచర్ కింద, నీటిపారుదల, రహదారులు తదితర పనులకు సంబంధించిన బిల్లులు క్లియర్ చేశామన్నారు. త్వరలోనే డీఎస్సీ నిర్వహిస్తాం త్వరలోనే డీఎస్సీ నిర్వహించి ఉద్యోగ నియామకాలు చేపడతామని సీఎం చంద్రబాబు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రావాల్సిన నిధులు ఎంతమేర రాబట్టగలుగుతామో ఆ మేర రాబట్టేలా పని చేయాలన్నారు. ఆర్థిక వ్యవస్థ పూర్తిస్థాయిలో గాఢిలో పడాలంటే మరికొంత సమయం పడుతుందన్నారు. వేతనాలకు రూ.85 వేల కోట్లుప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాలు, పింఛన్లు చెల్లిస్తున్నామని, ఇప్పటి వరకు ఈ పద్దు కింద రూ.85,445 కోట్లు చెల్లించామని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ, ఎన్టీఆర్ భరోసా, దీపం 2.0 పథకాలకు ఇప్పటి వరకు రూ.31,613 కోట్లు ఖర్చు చేశామన్నారు.

స్థానిక సంస్థల బలోపేతం కొరకు పంచాయతీలకు రూ.2,488 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. మొత్తం 95 సెంట్రల్ స్పాన్సర్డ్ పథకాల్లో 74 పథకాలను రివైవ్ చేశామని వెల్లడించారు.

# త్వరలో మెట్రో రైలుకు భూసేకరణ

## కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో 91 ఎకరాలు అవసరమని ప్రతిపాదనలు

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రజలకు మెట్రో రైలు ప్రాజెక్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది.ఇందుకు అనుగుణంగా ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు సన్నద్ధమవుతున్నారు.కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో మొత్తం 91 ఎకరాల భూమి అవసరమనే ప్రతిపాదనలను ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌కు తాజాగా సమర్పించారు. తొలి దశలో భాగంగా గన్నవరం నుంచి పీఎన్‌బీఎస్, పెనమలూరు నుంచి పీఎన్ బీఎస్ కారిడార్ల నిర్మాణం చేపట్టనున్నారు.దీనికి సంబంధించి ఎక్కడెక్కడ ఎంత భూమి అవసరమనే ప్రతిపాదనలను మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు సిద్ధం చేశారు. తాజాగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశను కలిసి వీటిని అందజేశారు. ప్రస్తుతం భూసేకరణకు సంబంధించిన అంశాలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. త్వరలో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు, మెట్రో రైల్ అధికారులు కలిసి సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి భూకరణ ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లనున్నట్లు సమాచారం.

**26 కిలోమీటర్లలో 1వ కారిడార్**

పీఎన్‌బీఎస్ నుంచి ఆరంభమై విజయవాడ రైల్వేస్టేషన్‌ను కలుపుతూ ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు వద్ద జాతీయ రహదారిపైకి వచ్చి, అక్కడి నుంచి గన్నవరం వరకూ వెళుతుంది. ఈ ప్రాంతాలను కలుపుతూ వెళ్తుంది గన్నవరం, యోగాశ్రమం, విమానాశ్రయం, వేల్పూరు, గూడవల్లి, చైతన్య కళాశాల, నిడమానూరు, ఎంబీటీ సెంటర్, ప్రసాదంపాడు, రామవరప్పాడు చౌరస్తా వరకూ జాతీయ రహదారి మీదుగా వస్తుంది. ఆ తర్వాత ఏలూరు రోడ్డులోకి వంపు తిరిగి గుణదల, పడవలరేవు, మాచవరండౌన్, సీతారాంపురం సిగ్నల్, బీసెంట్‌రోడ్డు, రైల్వేస్టేషన్, పీఎన్‌బీఎస్‌కు చేరుతుంది.

**రెండు కారిడార్లకు భూసేకరణ**

తొలుత నాలుగు కారిడార్లుగా విజయవాడ మెట్రో రైల్ నిర్మాణం చేపట్టాలనుకున్నప్పటికీ, ప్రస్తుతానికి రెండింటిపైనే దృష్టి పెట్టారు. విజయవాడలోని పీఎన్‌బీఎస్ వద్ద ఈ రెండు కారిడార్లు కలిసేలా గతంలో రూపొందించిన ప్రతిపాదనల ప్రకారమే భూసేకరణ చేయనున్నారు.

**12.5 కిలోమీటర్లు 2వ కారిడార్ :** పీఎన్‌బీఎస్ నుంచి ఆరంభమై బందరు రోడ్డు మీదుగా బెంజిసర్కిల్, ఆటోనగర్, కానూరు, పోరంకి మీదుగా పెనమలూరు వరకూ వెళుతుంది.

# నేటి నుంచే మేడారం మినీజాతర

### 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం

### అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు

**హైదరాబాద్ ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** నేటి నుంచి మేడారంలో జరగనున్న మినీమేడారం జాతరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆసియా ఖండం లోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ములుగు జిల్లాలో జరిగే మేడారం మహాజాతరకు దేశ నలుమూలల నుంచే కాకుండా వివిధ దేశాల నుంచి కూడా భక్తులు తరలి వచ్చి కోర్కెలు తీర్చమని మొక్కులు చెల్లించుకుంటారు.అందుకే ఈ జాతరను తెలంగాణ కుంభమేళా అని కూడా పిలు స్తారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో నిర్వహించే జాతర సమయంలో వనదేవతలు అయిన సమ్మక్క, సారమ్మలను పూజించేందుకు కోట్లాది భక్తుల తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ మేడారం జాతర మధ్యలో యేడాది మినీమేడారం జాతరను నిర్వహిస్తుంటారు. 2024లో మేడారం జాతర పూర్తవ్వడంతో బుధవారం నుంచి శనివారం వరకు మినీ జాతర మేడారంలో జరనున్న నేపథ్యంలో నేటి నుంచి మినీజాతర ఘట్టం మొదలు కానుంది. మినీ జాతర నేపథ్యంలో ఈ నాలుగు రోజులు ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం సమ్మక్క పుట్టిన గ్రామమైన బయ్యక్కపేటలో జాతర నిర్వహించడంతోపాటు ఏటూరు నాగారం మండలం ఐలాపురం గ్రామంలోని గోవింద రావుపేట మండలంలోని ప్రూట్ పారంలోనూ సమ్మక్క సారలమ్మల జాతర నిర్వహిస్తారు. మినీజాతర పేరుతో జరిగే ఈ జాతర మహాజాతరకు భిన్నంగా జరుగుతుంది. సమ్మక్క సారలమ్మలను పూజారులు గద్దెలను శుద్ధిచేసి ప్రత్యేక పూజలు చేసి అమ్మవార్లను కొలిచే పండగలను మినీజాతరగా పేర్కొంటారు. బుధవారం సారలమ్మ పండుగ నేపథ్యంలో కొండాయి లోని గోవింద రాజులు గుడిలో, పూనగల్లలోని పగిడిద్దరాజులు గుడితోపాటు కన్నెపెల్లిలోని సారలమ్మ ఆలయాన్ని శుద్ధిచేసి పూజలు నిర్వహిస్తారు. అనంతరం పూజారులు మేడారం ఆలయానికి చేరుకుని సారలమ్మగద్దెను శుద్ధి చేసి ప్రత్యేక పూజలు చేస్తూ అక్కడే జాగారం చేస్తూ అమ్మవార్లను కొలుస్తారు. బుధవారం సారలమ్మ అమ్మవారి గద్దె, గురువారం సమ్మక్క గద్దెను శుద్ధిచేసి సమ్మక్క, సారలమ్మలకు భక్తులు మొక్కుల సమర్పించుకునేందుకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ పూజలు నిర్వహిస్తారు. మేడారం మినీ జాతర నిర్వహిస్తున్న నేపథ్యంలో 20 లక్షలకుపైగా భక్తులు వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. జాతర ప్రాగణంలో 24 గంటలు, విద్యుత్ సరఫరా, వైద్యసేవలు, ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక క్యూలైన్లు, మేడారం పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణతోపాటు శాంతిభద్రతల నిర్వహణ కోసం పోలీసు శాఖ దృష్టి సారించగా, హనుమకొండ బస్టాండ్ నుంచి నిరంతరం ఆర్‌టిసి అధికారులు బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు.

శుక్రవారం సమ్మక్క దేవతను అధికారికంగా ఇద్దరు మంత్రులు కొండా సురేఖ, సీతక్క దర్శించుకోనున్న దృష్ట్యా కలెక్టర్ దివాకర్, ఎస్పీ శబరీష్ డిఎస్పీ రవీందర్ ఎండోమెంట్ ఇఒ రాజేందర్ వారి వెంట ఉంటారు.

# ప్రతి మహిళకు రూ.34,000 బాకీపడిన సర్కార్

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 11:** కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పోరాటాలు చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.

మహిళా దినోత్సవంలోపు హామీల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించాలని చేయాలని అల్టిమేటం జారీ చేశారు. మంగళవారం నాడు తెలంగాణ జాగృతి మహిళా విభాగం కార్యకర్తలతో తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. మహిళలకు ఇచ్చిన హామీల పై ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం విషయంలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో మహిళలకు పెద్దపీట వేశామని, కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలను చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు. మాయ మాటలు చెప్పి, అబద్ధపు హామీలు ఇచ్చి మహిళలను రేవంత్ రెడ్డి మోసం చేశారని విరుచుకుపడ్డారు. ప్రతి మహిళకు నెలకు 2500 చొప్పున డబ్బులు అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు గెలిచినా కూడా అమలు చేయకపోవడం దారుణం. 14 నెలల డబ్బు రూ. 34,000 కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు బాకీ పడింది.

మహిళా దినోత్సవం లోపు ఈ హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కల్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీ, ఆడపిల్లలందరికీ ఉచితంగా స్కూటీలు అందిస్తామన్న హామీలు ఏమయ్యాయని నిలదీశారు.

మహిళలకు ఉచిత బస్సు పెట్టి మిగతా పథకాలను తుస్సుమనిపించారని ఎద్దేవా చేశారు. తాము మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణాన్ని స్వాగతిస్తున్నామని, కానీ ప్రభుత్వం మరిన్ని బస్సులు పెంచి ప్రజా రవాణాను సులభతరం చేయాలని సూచించారు.

కేవలం మహిళలనే కాకుండా అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్రోహం చేశారని ధ్వజమెత్తారు. మహిళల పేరిట ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఆ ప్రక్రియనే మొదలుపెట్టలేదని ఆరోపించారు.

# డిగ్రీ అధ్యాపకుల పదవీవిరమణ వయస్సు 65 యేళ్లకు పెంచాలి

## తెలంగాణ న్నత విద్యామండలి ఛైర్మన్‌కు టిజిసిటిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్ల పదవీ విరమణ వయస్సును 65 ఏళ్లకు పెంచాలని తెలంగాణ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్(టీజీసీటీఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం నేతలు మంగళశారం ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. యూజీసీ పే స్కేల్ తీసుకుంటున్న డిగ్రీ అధ్యాపకులకు కూడా యూనివర్సిటీ అధ్యాపకులతో సమానంగా పదవీ విరమణ వయస్సును 65 సంవత్సరాలకు పెంచాలని సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఈ బ్రిజేష్ కోరారు. రాష్ట్రంలో డిగ్రీ అడ్మిషన్ల కొరకు నిర్వహిస్తున్న ఆన్‌లైన్ అడ్మిషన్ సర్వీస్ దోస్త్‌ను కొనసాగించాలని కోరారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సంఘ అధ్యక్షులు సంఘీ రమేష్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్‌తోపాటు తమ సంఘం నాయకులు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ దృష్టికి ఈ సమస్యలను తీసుకొచ్చినట్టు వారు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న డిగ్రీ కళాశాలల బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ల సంఖ్య పెరగడానికి తాము కృషి చేస్తామన్నారు.

# మహాశివరాత్రికివిస్తృత ఏర్పాట్లు చేయండి: తెలంగాణ మంత్రి సురేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మహాశివరాత్రి ఉత్సవాలను పురస్క రించుకుని రాష్ట్రంలోని అన్ని శివాలయాల్లో విస్తృత ఏర్పాట్లు చేయాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంబంధిత అధికా రులను ఆదేశించారు. మంగళవారం సంబంధిత అధికారులతో సచివా లయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. భక్తుల తాకిడి అధికంగా ఉండే వేములవాడ, కాళేశ్వరం, భద్రకాళి దేవస్థానాల్లో తాము చేసిన ఏర్పాట్లను అధికారులు మంత్రికి వివరించారు. గత యేడాది నిర్వహించిన ఉత్సవాల అనుభవం ఆధారంగా ఈ సంవత్సరం కూడా తగుఏర్పాట్లు చేయాలని మంత్రి వారికి సూచించారు. ప్రధానంగా క్యూ మేనేజ్‌మెంట్, మంచి నీటి వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, ఆరుబయట విద్యుత్ దీపాల అలంకరణ, చలువ పం దిళ్ల ఏర్పాటు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు తదితర ఏర్పాట్లకు సంబం ధించిన పూర్తి వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఉత్సవాలకు పెద్దసంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఆయా జిల్లాల యంత్రాంగం సహాయంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగుచర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీసు శాఖ సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణకు తగుచర్యలు చేపట్టాలన్నారు.

# సింగరేణి, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా సివిల్స్ అభ్యర్థులకు మాక్ ఇంటర్వ్యూలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్ సర్వీసెస్ మౌఖిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో మంగళవారం ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే ప్రయత్నం చేస్తోంది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశంలో సీనియర్ అధికారుల నేతృత్వంలో నమూనా మౌఖిక పరీక్షలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు గత 15 రోజుల నుంచి ఆన్లైన్ పద్ధతిలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో మంగళవారం రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్యానెల్‌లో మాక్ ఇంటర్వ్యూలు జరిగాయి. ప్యానెల్ సభ్యులు ఒక్కొక్క అభ్యర్థిని వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం తుది ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలి అన్న అంశంపై పలు కీలకమైన సూచనలు చేశారు. ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని, సందేహాలను నివృత్తి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు రానున్న రోజుల్లో మరిన్ని మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

# డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా

## విద్యుత్ అంతరాయం ఉండొద్దు: తెలంగాణ డిప్యూటీ సిఎం విక్రమార్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఈ వేసవిలో ఎంత డిమాండ్ అయినా ఎక్కడా నిముషం పాటు కూడా అవాంతరం లేకుం డా విద్యుత్ సరఫరా చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన విద్యుత్‌ను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రానున్న వేసవిలో డిమాండ్ మేరకు విద్యుత్తును అందుబాటులోకి తెస్తామన్నారు. గత వేసవి డిమాండ్, వచ్చే వేసవిలో పెరిగే విద్యుత్ వినియోగాన్ని బేరీజు వేసుకుని అందుకు తగిన విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. విద్యుత్ సరఫరా అనేది సున్నితమైన అంశం, నిత్యవసరం కూడా ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి స్పష్టం చేశారు. వేసవి ప్రణాళికపై అన్ని స్థాయిల్లో అధికారులు వెనువెంటనే సమావేశం నిర్వహించుకుని క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలన్నారు. విద్యుత్ శాఖలో లైన్మెన్ నుండి ఉన్నతాధికారుల వరకు ఒక కుటుంబంలో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారికి ఫోన్ చేయాలని వారు స్పందించని పక్షంలో ఆపై అధికారికి, అలా నాకు కూడా ఫోన్ చేయవచ్చని తెలిపారు. క్షేత్రస్థాయిలో కావలసిన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. అలాగే హైదరాబాద్‌లో ఎమర్జెన్సీ వాహనాలతో అందిస్తున్న విద్యుత్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించాలని చెప్పారు. అన్ని అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో మార్చి నాటికి సబ్ స్టేషన్ల నిర్మాణం, ఇతర పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాలుగా సబ్ స్టేషన్ లపై పెరుగుతున్న లోడ్ భారం వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షి ంచారు. బాగా పని చేసే వారికి ప్రోత్సాహకంగా అవార్డులు సైతం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన దయల్ 1912 కు విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ప్రతి వినియోగదారునికి తెలిసేలా వారి మొబైల్ నెంబర్‌కు 1912 ఎస్ఎంఎస్ చేయాలని, కరెంటు బిల్లు పైన సైతం 1912 సేవల గురించి ప్రచురించాలని పేర్కొన్నారు. ఈ విభాగాన్ని పటిష్టం చేసేందుకు సిబ్బంది సంఖ్య పెంచడం, సాంకేతికంగా అదనపు హంగులు కల్పించేందుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్టోర్స్ లో అందుబాటులో ఉన్న సామాగ్రి, రాబోయే రోజుల్లో డిమాండ్‌కు తగిన విధంగా చేసుకుంటున్న ఏర్పాట్లతో పాటు, గత ఏడాది వచ్చిన ఫిర్యాదులు తగ్గడానికి చేపట్టిన చర్యలను గూర్చి చర్చించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సిఎండి కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు .

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 2,480

**హైదరాబాద్ (బేగంపేట), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాఫూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 2,480 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 139, విద్యుత్‌శాఖకు సంబంధించి 110, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 36, ఇందిరమ్మ ఇళ్ల కోసం 2,130 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 64 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణిలో 1 దరఖాస్తు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

12-2pg10.qxd:12-2pg10.qxd 01/01/01 6:50 AM Page 1



## జాతీయ క్రీడలు: తెలంగాణ ఖాతాలో
# మరో పతకం
### టేబుల్ టెన్నిస్‌లో కాంస్యం



**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో తెలంగాణ ఖాతాలో పదో పతకం వచ్చి చేరింది. ఉత్తరాఖండ్ వేదికగా జరిగిన ఈ జాతీయ క్రీడలకు సంబంధించి టేబుల్ టెన్నిస్ విభాగంలోని టీమ్ ఈవెంట్లో తెలంగాణపురుషుల జట్టుకు పోరాడి ఓడి మూడో స్థానంలో సరిపెట్టుకోవడంతో ఎట్టకేలకు కాంస్య పతకం లభించింది. సూరావజ్జుల స్నేహిత్, అలీ మొహమ్మద్, మొహమ్మద్ అలీ, స్వర్ణేందు చౌధురీ, సంతోష్ రమేశ్ కుమార్లతో కూడిన తెలంగాణ జట్టు సెమీఫైనల్లో ఓడిపోయింది. మహారాష్ట్రతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో తెలంగాణ 0-3తో పరాజయం పాలైంది. తొలి మ్యాచ్‌లో స్నేహిత్ 6-11, 7-11, 9-11తో జశ్ మోదీ చేతిలోను, రెండో మ్యాచ్‌లో మొహమ్మద్ అలీ 9-11, 9-11, 6-11తో రీగన్ చేతిలో, మూడో మ్యాచ్‌లో స్వర్ణేందు చౌధురీ 12-10, 1-11, 9-11, 3-11తో చిన్మయ సోమయ్య చేతిలో ఓడిపోయారు. కాగా మరో సెమీఫైనల్లో తమిళనాడు 2-3తో పశ్చిమ బెంగాల్ చేతిలో పరాజయం చూవిచూసి కాంస్యంతో సరిపెట్టుకుంది. ఫైనల్లో పశ్చిమ బెంగాల్ 3-0తో మహారాష్ట్రపై నెగ్గి పసిడి పతకం సొంతం చేసుకుంది. మహిళల విభాగంలోనూ పశిమ బెంగాల్ జట్టుకే స్వర్ణ పతకం లభించింది. సుతీర్థ ముఖర్జీ, ఐహిక ముఖర్జీ, పొయ్మంతీ బైస్యా, మోమా దాస్, మోహిత దత్తాలతో కూడిన పశ్చిమ బెంగాల్ ఫైనల్లో 3-0తో మహారాష్ట్రపై గెలిచింది. ఈ జాతీయ క్రీడల్లో ఇప్పటి వరకూ తెలంగాణ 10 పతకాలతో (1 స్వర్ణం, 2 రజతాలు, 7 కాంస్యాలు) 29వ స్థానంలో ఉంది.



## ప్రపంచకప్ ట్రయల్స్‌లో
# మెరిసిన తెలంగాణ షూటర్ ఇషా
### అగ్రస్థానాల్లో రుద్రాంక్ష్, సిఫ్ట్‌కౌర్

**న్యూఢిల్లీ:** కర్ణిసింగ్ షూటింగ్ రేంజ్ వేదికగా జరుగుతున్న షూటింగ్ ప్రపంచ కప్ ట్రయల్స్ 1లో తెలంగాణ యువ షూటర్ ఇషా సింగ్ మెరిసింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ ట్రయల్స్‌లో ఒలింపియన్ ఇషా సత్తాచాటింది. తన గురికి తిరుగులేదని నిరూపిస్తూ ఈ యువ షూటర్ 35 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. పంజాబ్‌కు చెందిన సిమ్రన్ ప్రీత్ కౌర్‌బ్రార్ (36), ఒలింపిక్ డబుల్ మెడలిస్ట్ మనుభాకర్ (31) వరుసగా ఒకటి, మూడు స్థానాలు దక్కిం చుకున్నారు. మరోవైపు పురుషుల 10 మీటర్ల ఎయిర్‌రైఫిల్‌లో మహారాష్ట్ర షూటర్‌రుద్రాంక్ష్ పాటిల్, మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్‌లో సిఫ్ట్‌కౌర్ సమ్రా అగ్రస్థానాల్లో నిలిచారు.

# 'రంజీ'లో.. సౌరాష్ట్ర విఫలం
### 98 పరుగుల తేడాతో గుజరాత్ గెలుపు

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ నాలుగో క్వార్టర్ ఫైనల్లో సౌరాష్ట్రపై గుజరాత్ ఇన్నింగ్స్ 98 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా సెమీస్‌కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్‌లో సౌరాష్ట్ర ప్లేయర్లు రెండు ఇన్నింగ్స్‌లో దారుణంగా విఫలమయ్యారు. తొలిఇన్నింగ్స్‌లో చిరాగ్‌జానీ(69), రెండో ఇన్నింగ్స్లో హార్విక్ దేశాయ్ (54) మాత్రమే అర్ధ సెంచరీలతో పర్వాలేదనిపించారు. ఈమ్యాచ్‌లో టీమిండియా నయావాల్ చతేశ్వర్ పుజారా రెండు ఇన్నింగ్స్‌ల్లో విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో 26 పరుగులు చేసిన పుజారా, రెండో ఇన్నింగ్స్‌లో 2 పరుగులకే ఔటయ్యాడు. ఇక మంగళవారం తొలుత బ్యాటింగ్ చేసిన సౌరాష్ట్ర 216 పరుగులకే ఆలౌటైంది. చింతన్‌గజా 4, జయ్‌మిత్ పటేల్, సిద్దార్థ్ దేశాయ్‌తలో 2, నగస్వల్లా, రవి బిష్ణోయ్ చెరోవికెట్ పడగొట్టారు. సౌరాష్ట్ర బ్యాటర్లలో చిరాగ్ జానీ హాఫ్ సెంచరీతో పర్వాలేదనిపించగా,




హార్విక్‌దేశాయ్(22), పుజారా, షెల్డన్‌జాక్సన్ (14), వసవద (39నాటౌట్), ధర్మేంద్రజడేజా (22), ఉనద్కత్ (14) రెండంకెల స్కోర్లు చేశారు. అనంతరం బరిలోకిదిగిన గుజరాత్ బ్యాటర్లు చెలరేగి ఆడారు. జయ్మీత్ పటేల్ (103), ఉర్విల్ పటేల్ (140) సెంచరీలతో కదంతొక్కగా, మనన్ హింగ్ రజియా (81) భారీఅర్ధ సెంచరీతో రాణించాడు. వీరికి తోడు రవి బిష్ణోయ్ (45), చింతన్ గజా (39), విశాల్ జేస్వాల్ (28), ప్రియాంక్ పంచల్ (25) ఓమోస్తరు స్కోర్లు చేయడంతో గుజరాత్ తొలి ఇన్నింగ్స్‌లో 511 పరుగుల భారీ స్కోర్ చేసింది. సౌరాష్ట్ర బౌలర్లలో ధర్మేంద్ర జడేజా ఐదు, చిరాగ్ జానీ 4, జయదేశ్ ఉనద్కత్ ఓ వికెట్ పడగొట్టారు. 295 పరుగులు వెనుకపడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌరాష్ట్ర ఈ ఇన్నింగ్స్‌లో ఇంకా దారుణమైన ప్రదర్శన చేసింది. గుజరాత్ బౌలర్లు పిజడేజా (4 వికెట్లు), నగస్వల్లా (3), బిష్ణోయ్ (2), చింతన్ గజా (1) ధాటికి రెండో ఇన్నింగ్స్‌లో 197 పరుగులకే చాప చుట్టేసింది. ఫలితంగా గుజరాత్ ఇన్నింగ్స్ తేడాతో ఘన విజయం సాధించింది. సౌరాష్ట్ర సెకెండ్ ఇన్నింగ్స్‌లో హార్విక్ దేశాయ్ (54) టాప్ స్కోరర్గా నిలిచాడు. చిరాగ్ జానీ (26), షెల్డన్ జాక్సన్ (27), వసవద (11), డిజడేజా (19), ఉనద్కత్ (29) రెండంకెల స్కోర్లు చేశారు. మిగతా మూడు క్వార్టర్ ఫైనల్స్‌లో ముంబై, హర్యానా, విదర్భ, తమిళనాడు.. జమ్మూ అండ్ కశ్మీర్, కేరళ జట్లు తలపడుతున్నాయి.





## అంతర్జాతీయ క్రికెట్‌లో..
# సెంచరీల హీరోలు
### 100 సెంచరీలతో వరల్డ్ హీరో సచిన్
### రెండు, మూడు స్థానాల్లో కోహ్లీ, రోహిత్

**న్యూఢిల్లీ:** భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత్‌ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగిన మూడో వన్డేలో ఎన్నో రికార్డులను సృష్టించాడు. తన తుఫాన్ వన్డే సెంచరీ ద్వారా అనేక రికార్డులు బద్దలు కొట్టాడు. ద్రవిడ్ రికార్డును అధిగమించిన రోహిత్, 30 ఏళ్ల లోపు అత్యధిక సెంచరీలు చేసిన భారతీయ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. అతని అద్భుత ప్రదర్శన భారతదేశానికి విజయాన్ని అందించింది. రోహిత్ తనవన్డే కెరీర్‌లో 32వసెంచరీ సాధించాడు. అతను అంతర్జాతీయ క్రికెట్‌లో అనేక గొప్ప సెంచరీలు సాధించాడు. భారతదేశం తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన ముగ్గురు భారతీయ బ్యాట్స్‌మెన్ల జాబితాలో రోహిత్ ఒకడిగా చేరాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన భారత్ ప్లేయర్లలో సచిన్ టెండూల్కర్ తన పేరు లిఖించుకున్నాడు. ప్రపంచంలో 100 సెంచరీలు చేసిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఈ రికార్డును ఇప్పటివరకు ఎవరూ బద్దలు కొట్టలేకపోయారు. సచిన్ టెండూల్కర్ టెస్ట్, వన్డేలలో చాలా గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడాడు. విరాట్ కోహ్లీ 81 సెంచరీలు: ఈ జాబితాలో టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ రెండవ స్థానంలో ఉన్నాడు. అతను ఇప్పటివరకు తన కెరీర్‌లో భారతదేశం తరపున మొత్తం 81 అంతర్జాతీయ సెంచరీలు సాధించాడు. సచిన్ టెండూల్కర్ అత్యధిక సెంచరీల రికార్డును బద్దలు కొట్టగల ఏకైక బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ. అయితే, గత కొంతకాలంగా కోహ్లీ మంచి ఫామ్‌లో లేడు. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు కొట్టిన టీమిండియా జాబితాలో కెప్టెన్ రోహిత్ శర్మ తదుపరి స్థానంలో ఉన్నాడు. ఇప్పటి వరకూ అతడు 49 సెంచరీలు చేశాడు. ఈ జాబితాలో టీమిండియా ప్రస్తుత టెస్ట్, వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ మూడో స్థానానికి చేరుకున్నాడు. అతను భారతదేశం తరపున మొత్తం 49 సెంచరీలు చేశాడు. రోహిత్ ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో టెస్టులు, వన్డేలు, టీ20లతో సహా మొత్తం 49 సెంచరీలు సాధించాడు. ప్రత్యేకత ఏమిటంటే రోహిత్ శర్మ కూడా తన కెరీర్‌లో మూడు డబుల్ సెంచరీలు సాధించాడు. భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్ అతను. అతని ఈ రికార్డును ఎవరూ బద్దలు కొట్టలేకపోయారు.

# గుకేశ్‌కు షాక్
### ఫాబియానో చేతిలో ఓటమి

**న్యూఢిల్లీ:** భారత యువ గ్రాండ్ మాస్టర్, ప్రపంచ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్‌కు ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ చెస్ టోర్నీలో షాక్ తగిలింది. వరుసగా రెండో క్వార్టర్స్ మ్యాచ్‌లోనూ అతడు అమెరికా ఆటగాడు ఫాబియానో కరువానా చేతిలో ఓడిపోయాడు. ఈ టోర్నీ బరిలో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో గుకేశ్ 18 ఎత్తుల్లో చిత్తయ్యాడు. టైటిల్ పోరు నుంచి నిష్క్రమించిన గుకేశ్. ఇక చివరి నాలుగు స్థానాల కోసం ఆడనున్నాడు. అంతకు ముందు ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ చెస్ టూర్‌లో క్వాలిఫయర్స్ చివరి మ్యాచ్‌లో స్టార్



ప్లేయర్ మాగ్నస్ కార్లసన్ చేతిలో ఓటమి పాలైనప్పటికీ గుకేశ్ ముందంజ వేశాడు. ఈ టోర్నీ మొత్తంలో 9 మ్యాచ్‌లు ఆడిన గుకేశ్ స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేకపోయాడు. ఒక్క మ్యాచ్‌లోనూ విజయం సాధించని భారత గ్రాండ్‌మాస్టర్ ఏడు మ్యాచ్‌లను డ్రా చేసుకొని మరో రెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలయ్యాడు. ఫలితంగా గుకేశ్ ఖాతాలో 3.5 పాయింట్లు చేరాయి. పది మంది ప్లేయర్లు పాల్గొంటున్న ఈ టోర్నీలో ఎనిమిదో స్థానంలో నిలవడం ద్వారా గుకేశ్ నాకౌట్లో అడుగుపెట్టాడు.

క్వాలిఫయింగ్ దశ ముగిసే సరికి ఫ్రాన్స్ గ్రాండ్‌మాస్టర్ అలిరెజా ఫిరౌజా, ఉజ్బేకిస్తాన్‌కు చెందిన జవోకిర్ సిందరోవ్ చెరో 6.5 పాయింట్లతో తొలి రెండు స్థానాల్లో నిలిచారు. అమెరికా గ్రాండ్‌మాస్టర్ ఫాబియానో కరున (6 పాయింట్లు) మూడో స్థానం దక్కించుకోగా మాగ్నస్ కార్లసన్ (నార్వే), హికారు నకమురా (అమెరికా) చెరో 5.5 పాయింట్లతో వరుసగా నాలుగో, ఐదో స్థానాల్లో నిలిచారు. జర్మనీకి చెందిన విన్సెంట్ కైమెర్ 4 పాయింట్లతో ఆరవ ప్లేస్ దక్కించుకున్నాడు. ఉజ్బేకిస్తాన్‌కు చెందిన నొదిర్బెక్ అబ్దుసత్తోరోవ్, గుకేశ్ చెరో 3.5 పాయింట్లతో వరుసగా ఏడు, ఎనిమిదోస్థానాల్లో నిలిచారు.

## వాణిజ్యం

# రూ.9లక్షల కోట్లు ఇన్వెస్టర్లకు లాస్!

**ముంబై, ఫిబ్రవరి 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో వరుసగా ఐదో రోజూ సూచీలు భారీ నష్టాలు ఎదుర్కొన్నాయి. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25శాతం టారిఫ్ విధిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడం, ఈ విషయంలో ఎలాంటి మినహాయింపులూ ఉండవన్న ప్రకటనలు వాణిజ్య యుద్ధ భయాలను తీవ్రతరం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్‌లో కూడా అమ్మకాలు వెల్లువెత్తాయి. ఓ దశలో సెన్సెక్స్ 1200 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ 23వేల దిగువకు చేరింది. చివరికి సెన్సెక్స్ 1080.20 పాయింట్ల నష్టంతో 76,293.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 309.80 పాయింట్లు నష్టపోయి 23,071.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 60పైసలు పెరిగి రూ.86.85 వద్ద ముగిసింది. ఒక్క భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లోనే ముగిసాయి. జొమాటో, టాటా స్టీల్, టాటామోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్‌ఇలో నమో దిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.9 లక్షల కోట్లు లావిరైరూ.408 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2932 డాలర్ల వద్ద కొన సాగింది. స్టీల్, అల్యూమినియంపై టారిఫ్ విధించడంతో పాటు రానున్న రెండ్రోజుల్లో తమపై సుంకాలువేస్తున్న వారిపై ప్రతీకార సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు వాణిజ్య భయాలను పెంచుతున్నాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 10న కూడా రూ.2,463 వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. దేశీయంగా రూపాయి మరింత బలహీన పడుతుండడం కూడా విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలకు ప్రధాన కారణంగా నిలుస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు.



## రాబడులపై భయాలు వద్దు: రాధికా గుప్తా

**ముంబై, ఫిబ్రవరి 11:** అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాల నడుమ స్టాక్ మార్కెట్లు గత కొన్ని రోజులుగా వరుసగా నష్టాల్లోకి జారుకుంటున్నాయి. దీంతో మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సిప్‌ల రాబడులపై ఇన్వెస్టర్లలో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ విషయంపై సోషల్ మీడియా వేదికగా చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎడెల్వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ, ఎండీ రాధికా గుప్తా ఇన్వెస్టర్లకు కొన్ని విలువైన సూచనలు చేశారు. సిస్టమాటిక్ వెస్ట్‌మెంట్‌ప్లాన్‌లపై భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు. మిడ్, స్మాల్ క్యాప్ సిప్‌లకు కేటాయింపుల్లో సమతౌల్యం పాటించాలని ఎక్స్ వేదికగా ఆమె సూచించారు. మిడ్, స్మాల్ క్యాప్ సిప్‌లలో పెట్టుబడి పెట్టేవారు ముఖ్యంగా ఈ కింద విషయాలను గుర్తుంచుకోవాలని రాధికా గుప్తా తెలిపారు. అందులో మొదటిది మిడ్, స్మాల్‌క్యాప్ సిప్‌లలో అనుగుణంగా ముఖ్యమన్నారు. మొత్తం పెట్టుబడుల్లో 30శాతం ఫ్లెక్సీక్యాప్ ఫండ్లలో పెట్టాలని సూచించింది. మార్కెట్లలో ఉంటే అస్థిరత గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గుప్త అన్నారు. దీనికోసం ఓ ఉదాహరణను తెలిపారు. 2006 నుంచి



2013 వరకు రాబడుల్ని ఒసారి గుర్తించేంత ఆసక్తికరమైన రిటర్నులు ఉండవు. స్వల్పకాలంలో వచ్చేమార్కెట్ భయాలను పట్టించుకోవద్దని రాధిక.. సిప్‌లలో లాభాలు రావాలంటే దీర్ఘకాలం మదుపు చేయాలని సూచించారు. ఈ విషయంతో ఎవరూ రావాలంటే దీర్ఘకాలం మదుపు లాభాలు రావాలంటే ఈ విషయంతో ఎవరూ విభేదించలేరు. సిప్‌లలో మంచి రాబడులు రావాలంటే కనీసం 10 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువసంవత్సరాలు సహనంతో వేచిఉండాలి. మానుగత పెట్టుబడుల ప్రణాళిక అనేది సామాన్యులకు ఓ సాధారణ పొదుపు పెట్టుబడి సాధనం అని గుప్త అన్నారు. క్రమశిక్షణతో కూడిన ఈ దీర్ఘకాలిక వ్యూహాలపై దృష్టిసారిం చాలన్నారు. స్వల్పకాలిక ఆందోళనలతో భయపడుతున్నారు.

# రూ.2,600 కోట్ల ఐపిఒకు సడెన్ బ్రేక్..

**ముంబై, ఫిబ్రవరి 11:** ఇటీవలి కాలంలో ఐపీవోల మార్కెట్లో వస్తున్న కంపెనీల సంఖ్య కొంత నెమ్మదించింది. థర్డ్ పార్టీ లాజిస్టిక్స్ ప్రొవైడింగ్ కంపెనీ ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ త్వరలోనే దేశీయ స్టాక్ మార్కెట్లోకి తన ఐపీవోను తీసుకురావాలని ప్లాన్ చేసిన కంపెనీ, అకస్మాత్తుగా యూటర్న్ తీసుకుంది. కంపెనీ తన ఐపీవో ప్రణాళికను వెనక్కి తీసుకోవటంతో పాటు దాదాపు కంపెనీ నుంచి 500 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. వాస్తవానికి కంపెనీ ఐపీవో కోసం దరఖాస్తుకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి డిసెంబర్ 2024లోనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కంపెనీ తన ఖర్చులను తగ్గించుకోవటానికి ముఖ్య ప్రాధాన్యతను ఇవ్వటంతోనే ఐపీవోకు బ్రేక్ వేసినట్లు తెలుస్తోంది. కానీ కంపెనీ ఇందులో భాగంగా దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగించాలని చూస్తోందని వెల్లడైంది. ఈ క్రమంలోనే కంపెనీహెచ్ఆర్ ఉద్యోగులకు ఫోన్ చేసి రాజీనామా చేయమని కోరినట్లు తేలింది. గురుగ్రామ్ కేంద్రంగా పని చేస్తున్న కంపెనీ తన ఐపీవో ప్రణాళికలో భాగంగా మూలధన అవసరాల కోసం దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.2,600 కోట్లను సమీకరించేందుకు ఐపీవోను ఫ్లోట్ చేసే ప్రణాళికతో ముందుకు వచ్చింది. కంపెనీ వ్యాపారం




ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ దేశంలో 3,000కి పైగా పిన్ కోడ్‌లను, 1,000 డెలివరీ సెంటర్లను మూసివేసిన సంగతి తెలిసిందే. కంపెనీ 20ప్రధానకేంద్రాల మూసివేత ప్రక్రియ కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా 27,000 కంటే ఎక్కువ పిన్‌కోడ్‌లకు డెలివరీలు చేయగలమని కంపెనీ చెబుతోంది. దీని ద్వారా జనాభాలోదాదాపు 97శాతం మందికిసేవలను అందిస్తున్నట్లు ఈలాజిస్టిక్స్ చెబుతోంది. దేశంలో ఇ-కామర్స్ వేగంగా అభివృద్ధి చెందుతున్న వేళ కంపెనీ సేవలకు డిమాండ్ పెరిగింది. వాస్తవానికి కంపెనీ 2022లో కూడా రూ.4860 కోట్ల ఐపీవోను ప్రారంభించటానికి సెబీ నుంచి అనుమతి పొందింది.

# పిఎఫ్ వడ్డీరేట్లపై కీలక సమీక్ష

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులకు గుడ్‌న్యూస్. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రావిడెంట్ ఫండ్ వడ్డీరేటు పెంపుపై ఫిబ్రవరి 28న జరగనున్న ఇపిఎఫ్ఒ బోర్డు సమావేశంలో చర్చించనున్నారు. మధ్యతరగతి పిఎఫ్ వడ్డీరేటును ప్రభుత్వం పెంచుతున్నట్లు అధికారిక వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రభుత్వం ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడంపై ఫోకస్ ప్రజలకు ఊరటనిచ్చే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. 2025 బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం అనేక ప్రకటనలు, హామీలు ఇచ్చింది. వీటిలో ముఖ్యమైంది రూ.12 లక్షల వరకు వార్షిక ఆదాయంపై పన్ను మినహాయింపు. ఇప్పుడు ప్రభుత్వం త్వరలోనే ఉద్యోగస్థులైన మధ్యతరగతి వారికి మరో గుడ్‌న్యూస్ చెప్పనుంది. పెట్టింది. డిమాండ్, వినియోగాన్ని పెంచడం అవసరం ఉంటుంది. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని పెంచిన తర్వాత ఇప్పుడు పిఎఫ్ వడ్డీరేటును పెంచడాన్ని ప్రభుత్వం పరిశీలించే అవకాశం ఉంది. దీని వల్ల మధ్య తరగతి ఉద్యోగుల పిఎఫ్ పొదుపుపై ఎక్కువ రాబడి వస్తుంది. దీంతో వారు ఇతర ఖర్చులను కూడా పెంచుకోవచ్చు.



# రూ.6వేల కోట్లతో 'అదానీ హెల్త్ సిటీస్'

**ముంబై, ఫిబ్రవరి 11:** అదానీ గ్రూప్ రూ.6,000 కోట్లతో మౌలిక సదుపాయాల ప్రాజెక్టు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ముంబయి, అహ్మదాబాద్‌లో రెండు అత్యాధునిక 1,000 పడకల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల ఏర్పాటుకు సిద్ధమవుతున్నట్లు అదానీ గ్రూప్ ప్రదర్శన. మాయో క్లినిక్ సహకారం తీసుకోబోతున్నట్లు చెప్పింది. అన్ని సామాజిక ఆర్థిక నేపథ్యాలు కలిగిన ప్రజలకు సరసమైన, ప్రపంచ స్థాయి వైద్యాన్ని అందించే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేసింది. నైపుణ్యాభివృద్ధిని అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ. మాయో క్లినిక్తో తమ భాగస్వామ్యం దేశంలో ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను పెంచడానికి సహాయపడుతుంది. అదానీ హెల్త్ సిటీస్ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు



అదానీ హెల్త్ సిటీస్‌గా పిలుస్తున్న ఈ రెండు ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపస్‌లో 150 మంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, 80 మందికి పైగా రెసిడెంట్ డాక్టర్లు, 40 మందికి పైగా ఫెలోషిప్ డాక్టర్లు పని చేస్తున్నారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్యాంపస్‌లో మెడికల్ కాలేజీలతో సహా అధునాతన వైద్య సదుపాయాలు అందిస్తారని తెలి పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బయో మెడికల్ ఇన్ఫర్మేటిక్స్, వైద్య రీసెర్చ్ వంటి అత్యాధునిక రంగాలపై దృష్టి సారించే ట్రాన్సి షనల్ కేర్ యూనిట్లు, రీసెర్చ్ సెంటర్లు కూడా ఈ క్యాంపస్‌లో ఉంటాయని చెప్పారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, సేవ చేయడానికి రూపొందించబడుతుందని చెప్పారు. అధిక నాణ్యత కలిగిన ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా పెట్టుకున్నట్లు చెప్పారు.

# 10వేల కాగ్నిజెంట్ ఉద్యోగులు రాజీనామా

**ముంబై, ఫిబ్రవరి 11:** కరోనా లాక్ డౌన్ సమయంలో ఎంతో మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఈ ఉద్యోగాల కొత ఐటి పరిశ్రమను కూడా తాకింది. పరిస్థితులు కోవిడ్‌నుండి సాధారణ స్థాయికి వచ్చాక కూడా ఉద్యోగాల కోతలు వెంటాడుతూనే ఉన్నాయని తెలుస్తుంది. అంతేకాదు మరోవైపు గతఏడాది కాలంలో కాగ్నిజెంట్ టెక్నాలజీస్‌లో 10,000మందికి పైగా ఉద్యోగులు వారి ఉద్యోగాలకు రాజీనామా చేసినట్లు వెల్లడైంది. నివేదిక ప్రకారం, అమెరికాకు చెందిన కాగ్నిజెంట్ టెక్నా లజీ డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీని విడిచి పెట్టిన ఉద్యోగుల సంఖ్య 10,700 అని తెలిపింది. మరోవైపు కాగ్నిజెంట్ ఉద్యోగుల సంఖ్యను పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి కాగ్నిజెంట్ ఈ సంవత్సరం అంతా కొత్త ఉద్యోగులను నియమించుకుంటుందని ఓ ముఖ్య ఆర్థిక అధికారి తెలిపారు. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీలో పనిచేస్తున్న మొత్తం ఉద్యోగుల సంఖ్య 3,36,800. గత 12 నెలల్లో పోల్చి చూస్తే కాగ్నిజెంట్ నుండి రాజీనామా చేసిన వారి సంఖ్య 15.9శాతం. అంతేకాదు కంపెనీ యుటిలైజేషన్ రేటు 2శాతం పాయింట్లు తగ్గి 82శాతానికి చేరుకుంది. అయితే, 2024 అంతటా యుటిలైజేషన్ మెరుగుదలలు బలంగా ఉన్నాయని యాజమాన్యం హైలైట్ చేసింది. కాగ్నిజెంట్ సీఈఓ రవి కుమార్ మాట్లాడుతూ, గతంలో కంపెనీని విడిచి పెట్టిన చాలా మంది ఉద్యోగులు తిరిగి కంపెనీకి వస్తున్నారని అన్నారు. గత ఏడాది 2024లోనే




కాగ్నిజెంట్‌ను విడిచి పెట్టిన దాదాపు 13,000 మంది ఉద్యోగులు తిరిగి కంపెనీలో చేరారని ఆయన పేర్కొన్నారు. మరో 10,000 మంది కాగ్నిజెంట్‌లో మళ్ళీ చేరడానికి ఆసక్తిగా ఉన్నారని ఆయన చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps